REGD: NO. H. 18

విడి ప్రతి 0-20 పై.

27-11-64 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 48

ఆంధ్ర మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం

పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లోను, మరీ ముఖ్యంగా ఆహారరంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ మంత్రివర్గం పై అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదించారు కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్షాలవారు. ఈ ప్రతిపాదనను 66 మంది సమర్థించారు. చర్చ నవంబరు 28, 30, డిసెంబరు 1, 2 తేదుల్లో జరుగుతుందని స్పీకరు ప్రకటించారు. నెగ్గుతుందని చెప్పలేముగాని వేడివేడిగా విమర్శలు, వినుర్లు మాత్రం వుంటాయని ఆశించవచ్చు.

పద్మశ్రీ ద్వారం నిర్యాణం

రికార్డులలో, టేపులలో ఆయన మిగిల్చి వెళ్ళిన సంగీతసంపదను భద్రపర్చాలి

హైదరాబాదులో హృద్రోగంతో అన్వస్థులై 25 తేది మధ్యాహ్నం శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు అస్తమించారు. ఆంధ్రదేశంలో, దక్షిణభారతంలో పండిత పామరులందరికీ అమితంగా పరిచయమైన గౌరవప్రదమైనపేరు శ్రీ ద్వారం. పూర్వం పిల్లలమర్రి పినవీరభద్రకవి 'వాణి నా రాణి' అని చెప్పుకున్నట్లుగా, 'నాదాన్ని నా దాన్ని చేసుకున్నా'నని చెప్పుకున్నారో లేదోగాని, అట్లా చెప్పుకోదగినఅర్హత శ్రీ ద్వారంవారికేవుంది.

డెబ్బయిఐదేళ్ళ సంవత్సరాల వందు వయస్సులో ఆ య న కన్నుమూశారు. ధన్యజీవి. ఆయన విద్యాధికుడేమీ కాక పోవచ్చు, ధ నా ధి కు డు కూ డా కాక పోవచ్చు, స్వంతయిల్లుకూడాలేదు, ఆయన కున్నదల్లా ఆ కరమొక్కే. అదే ఆయన 'విచిత్ర' సహధర్మచారిణి. దాని ఆధారం తోనే, ఆ వాయులీనవాద్యసాధనలోనే తన జీవితసర్వస్వాన్ని సమర్పణచేసుకున్నాడు, చరితార్థంచేసుకొన్నారు. అర్థశతాబ్దిగా ఆంధ్ర, దాక్షిణాత్య సంగీతరసికప్రపంచ హృదయవీణాతంత్రులను తన గాంధర్వ గుప్పిటిలోనే యిముడ్చుకున్నాడు. కీర్తి, గౌరవాలు, బిరుదాలు-వీటివేంటు ఆ య న పరుగిడలేదు, అవే ఆయన్ను వెతుక్కుంటూ వారి పాదాలమీదవ్రాలాయి.

ఇటీవల సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనను ఆస్థానగాయకుడుగా నియమించుకొని తననుతాను గౌరవించు కుంది. భారతప్రభుత్వం ఆయనను 'పద్మ శ్రీ' బిరుదంతో సత్కరించింది. ఇవికాక సంగీతపరమైన యెన్నో బిరుదులు, ప్రశంస లకులెక్క లేదు. ఎన్నివందల కచ్చేరీల్లోనో తమ సంగీతామృతాన్ని పంచిపెట్టి, లక్ష లాదిశ్రోతల రసపిపాసనుతీర్చారు, రసా వేశాన్ని రగిలించారు. ఆ య న సంగీత కళకుఎల్లలులేవు. శాస్త్రీయసాంప్రదాయక స్వచ్ఛతకు బద్ధమైవుంటూ, యే కొందరు పెద్దతలలనో పులకించడమేకాకుండా, కాస్త సంస్కారలేశమున్న ఆశేషజనాళి రస హృదయానుభూతిపరిధిని స్పర్శించే సార్వ జనీనమైన సుభిక్షత్వమూ, సరళమైన శ్రుతి మనోహరత్వమూ వా రి సొ మ్ము. చెట్లలో పూలవలె, ఆకాశంలో తారకలవలె వాడువాయించే రాగంలో ప్ర తి వ లు కూ స్వయంప్రకాశమానమై, సర్వస్వతంత్రమై భాసిస్తుంటుంది.

ఫి డే లు భారతీయవాద్యమేమీకాదు, పైగానిరాధారమైనవాద్యంకూడా. అయినా అసమానమైన ప్రతిభాపూర్వకంగా ఆయన సాధించిన యీ సిద్ధి యేదో గొప్ప తపః ఫలమైవుండాలి. ఆ మహానుభావుడికి ఆ సిద్ధికూడా నిరంతర సాధనగానే వుండింది. ద్వారంవారి స్వంతకీర్తనలు అని చెప్పతగి నవి ప్రత్యేకంగా 'రఘువంశసుధాంబోధి', 'నినువినా' మొదలైనవికొన్ని ప్ర సి ద్ధి కెక్కాయి. కాఫీ, కన్నడ, దర్బారీ, సావేరీ

—తరువాయి 7-వ పేజీలో

అధికార వర్తమానం

నెల్లూరుజిల్లా నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ

తిరుపతి విచారణలో సూచింపబడిన సవరణలు, సలహాలు

జిల్లాలో శా స న స భ, పార్లమెంటు నియోజకవర్గాలను పు న ర్ని ర్ణ యి స్తూ, వాటిపై సలహాలను, ఆక్షేపణలనుకోరుతూ ఎలక్షన్ కమిషన్ యీ సంవత్సరం ఫిబ్ర వరిలో గజిట్ లో ప్రకటించింది. ఆ ప్రతి పాదనలపైవచ్చిన సూచనలనుగూర్చి కమి షన్‌సభ్యులు మొన్న 23 తేది తిరుపతిలో విన్నారు.

జిల్లాలో ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన పునర్నిర్ణయ శాసనసభనియోజకవర్గాలివి-

దర్శి నియోజకవర్గం: దర్శి తాలూకా పూర్తి.

పొదిలి: పొదిలితాలూకా; కనిగిరి తాలూకాలోని తిమ్మారెడ్డిపల్లి ఫిర్కా.

కనిగిరి: తిమ్మారెడ్డిపల్లె, పెదఅల వలపాడు ఫిర్కాలు మినహా కనిగిరి తాలూకా.

ఉదయగిరి: ఉదయగిరి తాలూకా పూర్తి.

కందుకూరు: సింగరాయకొండ, కందుకూరు, ఉలవపాడుఫిర్కాలు; గుడ్లూరుఫిర్కాలోని బద్దపూడి, కొత్తపేట, గుడ్లూరు, పొట్లూరు, స్వర్గాతిపురంగ్రామాలు.

కొండపి: సింగరాయకొండ, ఉలవ పాడు, కందుకూరు ఫిర్కాలు; గుడ్లూరు ఫిర్కాలోని పై ఐదు గ్రామాలు మినహా మిగిలిన కందుకూరు తాలూకా.

కావలి: బోగోలు ఫిర్కా మినహా కావలితాలూకా.

అల్లూరు: అల్లూరు,బుచ్చిరెడ్డిపాళెం, బోగోలు ఫిర్కాలు.

కోవూరు: (గిరిజన) కోవూరు, కొడవలూరు, ఇందుకూరుపేటఫిర్కాలు.

ఆత్మకూరు: కలువాయి, విరుపూరు ఫిర్కాలుమినహా ఆత్మకూరు తాలూకా; దువ్వూరుఫిర్కా.

రాపూరు: సైదాపురంఫిర్కా మినహా రాపూరుతాలూకా; కలువాయి, విరుపూరు ఫిర్కాలు.

నెల్లూరు: నెల్లూరు ఫిర్కా; అక్క చెరువుపాడు, ఓగూరుపాడు, అంబాపురం గ్రామాలు.

సర్వేపల్లి (హరిజన): ఇందు కూరు పేట, నెల్లూరుఫిర్కాలు; అక్కచెరువు

—తరువాయి 7-వ పేజీలో

రాజధాని వార్తలు ★★★

రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ రచ్చ

ఆంధ్రకు 12 ధాన్యంగిడ్డంగులు–శాసన సభలో సుందరయ్య ప్రమేయం

కాంగ్రెస్‌లో విధిగా ముఠాలు, కక్షలు వుండడమనేది సర్వసాధారణమైపోయిన యీరోజుల్లో దాని వుపాంగంగా వుంటున్న రాష్ట్ర 'యూత్ కాంగ్రెస్'(యువజన కాం గ్రెస్)లోనూ ఆవేదుష్టసంప్రదాయాలుకొర బడడంలో ఆశ్చర్యమేమీవుండదు. అసలు యీ యూత్ కాంగ్రెస్‌వారు చేసేపనేమిటో దాని వునికికి అర్థమేమిటో యెవరికీ తెలి యదు. అప్పుడప్పుడూ యువజనకాంగ్రెస్ ప్రతినిధులుగా విదేశాల పర్యటనల తతంగా నికి వెళ్ళిగెట్టు యున్నారనే తతంగంమినహా మరో కార్యకలాపంలేదు. ప్రాముఖ్యంలో వున్న నాయకమణులకు, మంత్రివర్యులకు జేజేలుకొడ్తూ, హైవారాలుచేస్తూ యున్నారన్నా యీ యూత్ కాంగ్రెస్ వ ట్ట ం గడుపు కొంటున్నది.

మొన్న గుం టూ రు ఏ. ఐ. సి. సి. సభల సందర్భంగా రాష్ట్ర యూత్ కాం గ్రెస్‌వారువిడుదలచేసిన సావనీర్ నుచూస్తే యెంత ప్రతిభాదారిద్ర్యంతో ఇది ప్రముగ్గ తున్నదో సులభంగా అర్థమవుతుంది. శ్రీ తిమ్మారెడ్డి పి. సి. సి అధ్యక్షులైనప్పటి నుండీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్‌లోని ఒక ముఠావారికి కవచంలా వుంటూవచ్చారు. మొన్న గుంటూరు ఎ. ఐ. సి. సి. సభల సందర్భంగా ఈవర్గం పదివేల యువజన కార్యకర్తలను ప్రోగు చేయగలిగామని ప్రగల్భాలు పలికారుకాని అసలు నిజా నికి పదివదులమందినైనా సమీకరించుకో లేకపోయారనేది స్పష్టమైంది.

ఏమైనా యిప్పుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ బజారునపడి, జగడాలకుదిగి రెండు ముఠాలుగా చీలిపోవడం, దీన్ని వృద్ధకాంగ్రెసు త ల కా య లే వి సర్దు బాటు చేయలేకపోగా, పైగా వారే పరోక్ష ప్రోత్సాహాన్ని ప్రసాదం చేయడం ఆశ్చ ర్యంగావుంది. ఈ రెండు యువ కాంగ్రెస్ ముఠాలకు అటుకొంతమంది మంత్రులు,

—తరువాయి 7-వ పేజీలో

నిర్మల కాఫీ పొడి
వక్క పొడి

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

కోర్టుప్రకటన-సవరణ:

6-11-64 తేది జమీన్‌రైతు పత్రికలో ప్రచురించిన ప్రకటనకు యీ క్రిందికనిన రీతి కలుపుకొని చదువవలెను.

పెనుగొండ డి॥ ము॥ కోర్టులో

O. S 145 of 58 E. P. 405 of 63

కె. పి. వెంకటసుబ్బయ్య —వాది.
కె. టి. జయరామరెడ్డి —ప్రతివాది.

ప్రతివాదియొక్క 6-11-1964 తేదిన ప్రచురణలో కనిన ఆస్తులను ప్రతివాది 6-6-61 తేదిన కొటిపి విశాల సహకార పరపతి సంఘమునకు ఆయక ము రూ. 1000/- లు బాకీ అసలు వడ్డీకిన్ని 7-4-1960 తేదిన సదరు సంఘమునకు వుందిన రూ. 2000/- లు ఆయకముబాకీ అసలువడ్డీకిన్ని లోబడి 22-12-64 తేదిన వేలము వేయబడునని తెలుపడమైనది.

—జి. జానకిరామశర్మ, వాదివకీలు.

బందరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 26 of 1959.

E. P. No. 130 of 1964.

జల్లా సైదయ్య —డిక్రీహోల్డరు.
బత్తిన పెద్దిరాజులు వగైరాలు —జెడ్జిమెంటు డెట్టర్లు.

యీ నెంబరు డిక్రీ బాకీకిగాను యీ నెంబరు డిక్రీబాకీకి తనఖావున్న యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలము యిస్తెహారు షరతుల ప్రకారము పై కోర్టు వారి యెదుట 21-12-64 తేదిన పగలు 11 గం॥ లగాయతు వేలము వేయబడును. కావలసినవారు ఆ రోజున పై కోర్టువారి యెదుట హాజరై పాట పాడుకొనవచ్చును.

— ఆస్తివివరం —

కృష్ణా డి. బందరు సబు రిజిష్ట్రారువారి ఇలాకా, మల్లవోలు గ్రామంలో వున్నటు వంటిన్ని జె. డెట్టర్లు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగినటువంటి యీ నెంబరు బాకీక్రింద వేలమగు ఆస్తి వైనం:- ఆర్. సర్వే డి. నెం. 324/4 కు, య 4-31 సెంట్లలో య 2-00 ఎ॥ మాగాణి భూమికి హద్దులు:- [తూ] బత్తిన గంగయ్య [ద] దావు వెంకటరెడ్డి [ప - ఉ] జోగి. రంగ నాయకులు వగైరాలు. యీ హద్దులమధ్య య 2-00 సెంట్లు మాగాణిభూమి.

ఇ. సి. ప్రకారం అన్యాక్రాంతములులేవు.

—కోర్టువారిపాట రూ. 3500/- లు.

—గుండా రంగనాయకులు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

మాచర్లాపురం
డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. No. 251 of 1964.

దండగ పాపిరెడ్డి —వాది.
దుగ్గిపోగు బాలయ్య —ప్రతివాది.

దుగ్గిపోగు బాలయ్యకు:-

నీవు నాగులవరం గ్రామంకాపురస్తుడు పాపా చిన్నారెడ్డి పేరట 7-7-1961 తేదిన వ్రాయించియిచ్చిన ప్రాంసరినోటును వాది 10-2-1964 తేదిన అర్హతపొంది రూ. 200/- లకు దావా దాఖలు చేయగా 16-12-64 తేదికి వాయిదా వేయబడినది. ఆ రోజున పగలు 10 గంటకు పై కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెల్పుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలుసుకోవలెను.

—బట్టిప్రోలు సౌమిత్రి, వాది అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ క్రోధి కార్తీక బహుళ నవమి
శుక్రవారం 27-11-1964

సుఖాంతం

రెండుమాసాలపాటు ఒరిస్సా ప్రభుత్వం పరిష్కరించలేని విద్యార్థుల సమస్యను, భారత హోం శాఖామాత్యులు శ్రీ గుల్జారి లాల్ నందా రెండురోజులలో సామరస్యంగా తేల్చివేయడం సంతోషించ తగిన విషయం. దాదాపు 80 రోజుల పాటు సాగిన ఒరిస్సా విద్యార్థుల ఆందోళన మంగళవారంతో సుఖాంతమైంది. ఒరిస్సా విద్యార్థుల ఆందోళన, అరాజక దర్యలవెనుక రాజకీయశక్తులు బలంగా నిలచి పనిచేసినవనేది నిజమనికూడా తేలింది. ఎట్లయితేనేమి, శ్రీ నందా సలహాను విద్యార్థినాయకులు శిరసావహించుటకు సిద్ధంకావడం, సమ్మెను విరమించడం అభినందనీయము. శ్రీ నందాకూడా విద్యార్థుల కోర్కెలను పరిశీలించి న్యాయం కల్గించుటకు ఒక నిష్పాక్షిక అనధికారుల సంఘాన్ని నియమించు నట్లు శ్రీ నందా ప్రకటించడం సముచితంగావున్నది.

రాష్ట్రప్రభుత్వం యింతకాలం పరిష్కరించలేక, రాష్ట్రాన్ని గందరగోళం పట్టించుకున్న సమస్యను, కేంద్ర హోంమంత్రి అంతసులభంగా పరిష్కరించగలిగారంటే, దానివల్ల రెండు విషయాలు స్పష్టమవుతున్నది. ఒకటి: విద్యార్థులు సముచిత పరిష్కారానికి ఏనాడూ విముఖులుకారు; కేవలం అదృశ్య రాజకీయశక్తుల ఆటబొమ్మలుగా వ్యవహరించడంకూడా వారి అభిమతంకాదు. రెండు: రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల సున్నిత స్వభావాన్ని గ్రహించలేకపోయింది; తగినంత మెలకువతో వ్యవహరించలేకపోయింది; అనవసరంగా సమస్యను క్లిష్టం చేసుకున్నది; రాష్ట్రాన్ని అరాజకానికి నెలవుచేసింది; తాను అప్రతిష్టపాలైంది.

ఇంకొక ముఖ్యవిషయాన్నికూడా శ్రీ నందా పరిష్కారం చాటుతున్నది. కేంద్రం పరిస్థితి విషమించి, చేయిదాటిపోయేవరకు జోక్యంకల్గించుకోకుండా, మొదటనే ప్రవేశించి పరిష్కారమార్గాలను అన్వేషిస్తే, ఏ సమస్యా ఈవిధంగా క్లిష్టంగా పరిణమించదనేది ఒరిస్సా సాదృశ్యం తెలియజెప్తున్నది. కాంగ్రెస్ అగ్రనాయకులు ప్రభుత్వం యెదుర్కొంటున్న యిలాంటి సమస్యలకు సంబంధించేకాక, సంస్థాగతమైన సమస్యల పరిష్కారానికి అసాధ్యంగా రూపొందేవరకుకూడా అప్రమత్తంగావుండడం, తర్వాత ఆందోళనచెందడం, అరాటపడడం, అనవసర అనర్థాలకు ఆస్కారంకల్గించడం జరుగుతున్నది. కేంద్రప్రభుత్వఅధినేతలు, కాంగ్రెస్ అగ్రనాయకులుకూడా ఈ బలహీన వైఖరిని యెంతత్వరగా వదలిపెట్టి, అవసరమైనపుడు ఆలస్యంలేకుండా కార్యరంగంలోకిదూకి పరిష్కారానికి ప్రయత్నించకుంటే చాల చెడుఫలితాలు కలుగుతవి. ఇప్పుడిప్పుడు ఈ అవసరాన్ని అగ్రనాయకులు గుర్తించినట్లు కనబడుతుంది. అది శుభసూచకం.

విద్యార్థులసమస్య అతి సున్నితమైనది. వారి సమస్యల పరిష్కారానికి అధికార బలము, పోలీసుశక్తి, నిర్బంధచర్యలు, ప్రతిష్టాపేక్షి వుపయోగపడవు. అవి యెంతగా ప్రయోగించబడితే, వారు అంతగా విసుగుకపోతారు, వారిసమస్యలు అంత గడ్డుగా తయారవుతుంది. విద్యార్థులు యెంతసులభంగా రెచ్చిపోతారో, ఎంత సులభంగా తప్పుమార్గానబడుతారో; సముచితమైనవిధంగా వ్యవహరిస్తే అంతసులభంగా శాంతిస్తారు, అంత సుళువుగానే సక్రమమార్గానికొస్తారు. ఒకవిధంగా చెప్పవలసివస్తే, విద్యార్థులతోమెలగడం, గాజుతో మెలగడం గానేవుంటుంది. ప్రభుత్వాధినేతలు, విద్యాలయాధికార్లు విద్యార్థుల యీ సున్నిత తత్వాన్ని గమనించి మెళకువగా వ్యవహరిస్తే, ప్రతిచోటా విద్యార్థులసమస్యలు యింత విషమంగా పరిణమించవు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ అనుబంధకళాశాలల విద్యార్థుల సమ్మె విషయంలోకూడా ఆంధ్రప్రభుత్వం అలక్ష్యం చేయకుండా వెంటనే జోక్యంకల్గించుకొని పరిష్కరించకుంటే, రేపు అదొక పెద్దసమస్య కావచ్చు. పరిస్థితి ఒరిస్సావలె రూపొందకముందే జాగ్రత్త వహించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, విశ్వవిద్యాలయాధికార్లనుకూడా కోరుతున్నాము.

ఈ వారం విశేషాలు

ఫుల్పూర్ నియోజకవర్గంనుండి శ్రీమతి విజయలక్ష్మిపండిట్ 58 వేల 20 వోట్ల మేజారిటీతో పార్లమెంటుకు ఎన్నికైనదంటే కాంగ్రెస్‌విధానాలవిశిష్టతవల్లనే కాదుగాని, విజయలక్ష్మి వ్యక్తిత్వం, నెహ్రూ కుటుంబంపై యింకా ప్రజలకున్న భక్తి భావాలు కూడాకారణమనకతప్పదు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కక్షలతో, ముఠాలతో క్రుంగిపోతుండినా ఈ ఎన్నికసందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు కొంత సంయుక్తంగానే కృషి చేయడమూ జరిగింది. గతంలో నెహ్రూకు వచ్చినవోట్లకన్నా విజయలక్ష్మిపండిట్‌కు సుమారు 8 వేల వోట్లు తక్కువవచ్చాయి. సంయుక్త సోషలిస్టుపార్టీకి గతంలోకంటే 2 వేల వోట్లు తక్కువ వచ్చాయి.

శ్రీమతి విజయలక్ష్మిపండిట్ పార్లమెంటుకు ప్రవేశిస్తున్నదంటే విడిగా కొన్ని వూహాగానాలువుండకతప్పదుగదా. మంత్రి అవుతారా అనేదానికన్నా, ఏ శాఖకు మంత్రి అవుతారు అన్నదే చాలామందిని ఆలోచింపజేస్తుంది.

ఇండియా సింహళంలమధ్య ఒడంబడిక కుదిరినతర్వాత సింహళంలో జరుగుతున్న పరిణామాలువిస్మయావహంగావున్నాయి. అసలు ఈ ఒడంబడికే ఇండియాకు సంతృప్తినివ్వలేదు. 3 లక్షలమంది భారతీయులకు సింహళం పౌరసత్వం ప్రసాదిస్తే 5 లక్షలమందిని మనం స్వదేశానికి రప్పించుకోవాలంటే అది మనకెంతో మోయలేని భారం.

అయితే యిప్పుడీ ఒడంబడిక సైతం సింహళం సంతృప్తికరంగా అమలు జరిపేటట్లుగాలేదు. అక్కడి భారతీయులకు తీరని అన్యాయాలే జరిగేటట్లున్నాయి. సింహళం పౌరసత్వం ప్రసాదిస్తున్న భారతీయులను మామూలు పౌరుల జాబితాలో చేర్చడానికి బదులు వారికొక ప్రత్యేక వోటర్లలిస్టు సిద్ధంచేసి రెండవతరగతి పౌరులుగా గుర్తించడానికి పూనుకొన్నదంటే ఒడంబడికను తొంకతిరుగుడుగా భగ్నం చెయ్యడంగాక మరేమవుతుంది? అంతేకాదు, వచ్చేజనవరినుండి అక్కడ అమలులోకి వస్తున్న శాసనం ప్రకారం సింహళీయులుకాని వ్యక్తులు పనిచేస్తున్న వ్యాపార సంస్థలకు దిగుమతి లైసెన్సు లివ్వబడవట. ఇందువల్ల ఎన్నో సింహళ వ్యాపారసంస్థల్లో పనిచేస్తున్న భారతీయులకు వుద్వాసన చెప్పడం జరుగుతుంది. సింహళం అనుసరిస్తున్న ఈధోరణి పరమ బాధాకరంగానూ, ఆందోళనకరంగానూవుంది. సింహళంలోని భారతీయ సంతతివారిని పౌరసత్వ రహితులుగా శ్రీ స్వరణ్‌సింగ్ పార్లమెంటులో పేర్కొన్నందుకు ఆచార్య కృపలానీ, శ్రీ రంగా ప్రభృతులు తీవ్రంగా ప్రతిఘటించారు. గుండెమీద కుంపటిలా తయారైన విదేశాల్లోని భారతీయుల సమస్య విషయంలో శాస్త్రి ప్రభుత్వం ఎంతో విజ్ఞతతో వ్యవహరించగలదనే ఆశిద్దాం. మళ్లీ డిసెంబరు 14 న కొలంబోలో ఇండో-సిలోన్ సంప్రతింపులు ప్రారంభం కానున్నాయి.

ముందు జరిగివున్న యేర్పాట్ల లెక్కాచారప్రకారం 28 తేదిన కోహిమాలో తిరిగి నాగాసంభాషలు ప్రారంభం కావల్సివుంది. సెప్టెంబరు 6 తేదినుండి అమలులో వున్న నిర్యుద్ధ ఒడంబడిక జనవరి 6 తో అంతంకానున్నది. అయితే ఈలోగా యీ నాగా విషయమై యెన్నో గొడవలు, రచ్చలు, రాద్ధాంతాలు జరిగాయి. పార్లమెంటులో వేడివేడి చర్చలు జరిగాయి. నాగాప్రజలకోసం రాజ్యాంగాన్ని మార్పు చేయాలని శ్రీ జయప్రకాశ్ అన్నారనీ, ఇంకా ఏమేమో అన్నారనీ ఆయన్ను వెంటనే అరెస్టుచేయాలని కొందరు పార్లమెంటులో గొడవచేశారు. నాగాశాంతి సంఘం సభ్యులైన మైకేల్‌స్కాట్ ఏమేమో అన్నారనీ ఆయన్ను దేశంనుండి బహిష్కరించాలని మరికొందరు కోరారు. మరి కొందన్నారుకదా — ఈ నాగా సమస్య పూర్తిగా అంతరంగికమైనదిగనుక విదేశాంగశాఖనుండి దేశీయాంగశాఖకు ఈ వ్యవహారాలను బదలీ చేయాలని ప్రకటించారు. నాగభూమిలో సంభవించిన సంఘటనలన్నిటిపైన సమగ్రమైన దర్యాప్తుచేసేందుకు "ఇండో-నాగా కమిషన్" ఒకదానిని నియమించాలన్నారు. నాగజాతివారు గుంపులు గుంపులుగా అడవిమార్గాలద్వారా బర్మామీదుగా పాకిస్తాన్‌కు వెళ్తున్నారనీ, అక్కడవారు గొరిల్లా యుద్ధనైపుణ్యాల్లో తర్ఫీదు పొందుతున్నారనీ వార్తలువస్తున్నాయి.

ఇవన్నీ చూస్తుంటే మామూలు ప్రజానీకానికేగాదు, పార్లమెంటుసభ్యులలోచాలమందికీ ఈ నాగా సమస్య విషయమై అయోమయమైన దృష్టితప్ప స్పష్టమైన అవగాహన వున్నట్లుగా కనపడ్డంలేదు. స్వరణ్‌సింగ్ లోకసభలోచెప్పినట్లు నాగా విప్లవకారులతో సంభాషణలను రద్దుచేసుకొన్నందువల్ల ప్రయోజనమేమీ వుండదు, వాటిని సమర్థవంతంగా కొనసాగించడమే విజ్ఞతనిపించుకొంటుంది. ఏమైనా ఇటీవల ఈవిషయమై చెలరేగిన ఆపోహాలు అపార్థాలు అసలు సమస్యను మరింత అయోమయం, జటిలం చేస్తుందితప్ప మరేమీ అయ్యేదిలేదు.

ఒరిస్సాలోని పరిస్థితిని స్వయంగా పరిశీలించి ఢిల్లీ చేరుకున్నారు శ్రీ నందా. ఇక ఒరిస్సా నాయకులపై ఆరోపణల సంగతేమవుతుందనేది ప్రధానాంశమై కూర్చుంది. ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రభృతులపై ఆరోపణలనుగురించి కేంద్ర దర్యాప్తుసంస్థ నివేదిక, దానిపై వారిచ్చిన జవాబులు పరిశీలించి యేచర్యతీసుకోవలసివుంటుందో నిర్ణయించేందుకు మంత్రిమండలి వుపసంఘం సమావేశమై కొంత చర్చజరిపింది. చర్చ మళ్లీ వచ్చేసోమవారానికి వాయిదాపడింది. బిరేన్‌మిత్రా, బిజూపట్నాయక్‌గారల భవితవ్యం యింకొవారంరోజుల్లోనే తేలిపోతుంది. కేరళలో లాగ ఒరిస్సాకుకూడా కొన్నాళ్ళపాటు రాష్ట్రపతిపాలనే యిక గత్యంతరంకావచ్చునని కొందరు వూహిస్తున్నారు.



ఫుల్పూర్ నియోజకవర్గంనుండి పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికైన శ్రీమతి విజయలక్ష్మిపండిట్



మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులై ప్రస్తుతం మద్రాసు తాత్కాలిక గవర్నరుగా వ్యవహరిస్తున్న శ్రీ పి. చంద్రారెడ్డి

విద్యారంగంలో వ్యాపించివున్న అలందర పరిస్థితులను రూపుమాపి, కొన్ని సమాన ప్రమాణాలను సాధిస్తూ క్రమబద్ధం చేయాలనే దృఢసంకల్పంతో వున్నట్లున్నారు శ్రీ ఛాగ్లా. కారు తోలడానికి లైసెన్సు అవసరమైవుందిగాని, విద్యాసంస్థలు నడిపేందుకు యే అనుమతీ అవసరంలేని పరిస్థితిగా వుందిప్పుడు మన దేశంలో. అనేకచోట్ల విద్య వ్యాపారంగా వర్ధిల్లుతున్నది. అధికారంలేకుండా కొనసాగుతున్న విద్యాసంస్థలు, తగిన వసతి లనలేకుండా పనిచేస్తున్న విద్యాసంస్థలు దేశంలో అనేకచోట్ల పుట్టగొడుగుల్లా వ్యాపిస్తున్నాయి. ఇలాంటి అనధికార విద్యాసంస్థల నిషేధానికి రాష్ట్రప్రభుత్వాలు తగిన చట్టాలు చేసేందుకు కేంద్రం ఒక నమూనాను తయారుచేస్తుందని విద్యామంత్రి శ్రీ ఛాగ్లా రాజ్యసభలో స్పష్టం చేశారు. ట్యుటోరియల్ కాలేజీలనుకూడా ఈ చట్టాన్ని వర్తింపచేయాలని ఆయన అన్నారు. శుభస్య శీఘ్రం! అయితే వట్టి చట్టాలు చేయడమేకాకుండా వాటిని గట్టిగా అమలుపర్చినప్పుడే సార్థక్యం.

త్రిపుర సరిహద్దుల్లో పాకిస్తానీల అమానుష్యం మితి మీరి పోతున్నది. యుద్ధ విరమణరేఖను దాటివస్తూ, కాల్పులు కొనసాగిస్తూ అత్యాచారాలు జరుపుతున్నారు. కాశ్మీరుకు సంబంధించిన 9 మంది సైనికాధికారులు జాడతెలియడంలేదు. పాకిస్తానీలచేత నిర్బంధితులుగా వారు చెరసాలల్లో వున్నట్లుగావూహించబడుతున్నది. ఈవిషయమై పార్లమెంటులో పలువురు సభ్యులు ఆందోళనను వ్యక్తంచేశారు. రక్షణశాఖ వుపమంత్రి తెలియజేసినదాన్నిబట్టి నమితి

—కొరవ 7 వ పేజీలో

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

★ ఐరాస శాంతిచర్చల వ్యయం రగడ
★ మాజీ నాజీరాజ్యానికి అమెరికాసాయం
★ అణ్వస్త్రరాజ్యాల తలలు వంచడమెట్లా?
★ ప్రశంసనీయమైన విల్సన్ ధైర్యం
★ భారత్‌కు బ్రిటన్ 6కోట్లఆయుధసాయం

మమువృటగా(!) మారణంశాలు ప్రపంచాన్ని వేధిస్తున్నవి. వీటిని ఐరాసద్వారా మనం పరిష్కరించుకోలేకపోతే, మన ఈ భూవలయం ముక్కచెక్కలైపోతుంది.

మేమనేకపర్యాయాలు ఈ శీర్షికద్వారా హెచ్చరించివుంటిమి—సహజీవనం సాంప్రదాయికంగా జరిగితే చాలదు; అది నూతన పరిస్థితిలో సజీవన సహకార మార్గాన సాగవలెను. పాతపగలను సాధించుకుందామనే దీక్షతోవుంటూ, అణ్వస్త్రాలను మాత్రం ఒకరిపై నొకరు విసురుకోమని అగ్రరాజ్యాలు ఆగ్రిమెంటుకున్నా, అది సహజీవనమా? దీనివలన వివాదాలు పరిష్కారమెట్లా కాగలవు? పాతసమస్యలు పాతుకపోయివుంటే, ఘర్షణలు రాకుండా ఎట్లుండగలవు? అవి ముదిరి వ్యాప్తిచెందితే అటంబాంబులు రంగంలోకి రానేరావని ఎవరుహామీ యివ్వగలరు?

పాతసమస్యలను, అటం, హైడ్రోజన్, కోబాల్ట్, క్లీన్‌బాంబులతోపాటు 'పాతర' వేయవలెను. అప్పుడు నిజమైన సహజీవనం కొంతవరకు సాధ్యమవుతుంది. కొత్త సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునే మార్గాన్ని, అలవాటుచొప్పున, రాజ్యాలవలంబించగలవు గనక శాంతికి సోపానాలేర్పడగలవు.

అందువలన, ఆఫ్రికాలోని తెగలకంటే అన్యాయంగా పగలు సాధించుకోవడం రాజ్యాలుమాని, పృథివి సర్వం తమ కుటుంబమనే ధ్యానతో వర్తించి శాంతిభిక్షను పొందడం మంచిది. ఆత్మరక్షణకు, లోకరక్షణకు యింతకంటే మంచిమార్గం లేదు. మానవకోటికి మాతృసమానురాలైన ఐరాసను అర్చిస్తే శాంతి లభ్యమవుతుంది. అడగనిది అమ్మయినా పెట్టదుగదా!

ఇంతకూ ఈ రాజ్యాలిపుడు ఏమిచేయవలెనంటారా? ఒకటి: ఐరాస శాంతిచర్యల వ్యయం. ఇందులో వకీళ్ళు వాదించినట్లు తమతమ పక్షాలను రష్యా, అమెరికాలు బలపరుచుకుని ప్రతిష్టంభనను కొనసాగించవచ్చును. అది శీఘ్రతవ్వని యితరరాజ్యాలు, ముఖ్యంగా అలీనరాజ్యాలు, ఐరాసలో గట్టిగా ఈ పెద్దలకు బుద్ధిచెప్పవలెను. అంతవరకు పరిస్థితిరాకుండా పెద్దలు సర్దుకుంటే మేలుమంచిది.

సర్దుబాటుకు ఒక వుపాయం కన్పించింది. దానిని అమెరికా సూచించింది. ఇక మీద జరిగే ఐరాస శాంతిరక్షణ చర్యలు అన్ని రాజ్యాల అక్షేపణలను దృష్టిలో వుంచుకుని జరగవచ్చును. పాతబాకీని శాంతిచర్యల ఖాతాలోగాకుండా, ఐరాస సాధారణవ్యయం ఖాతాలో జమచేయించవచ్చును. ఈవిధంగా ప్రపంచసంస్థ ఆర్థికంగా విరగబడిపోకుండా వుంటుంది. ముందుకు జాగ్రత్త వహించవచ్చును. ఈ ఉపాయంగాక మరేమార్గం దొరికినా వరవాలేదు. ప్రస్తుతం ప్రపంచసంస్థ గట్టెక్కవలెను.

రష్యా దారికి రాకుంటే, కానియ్యవలసిన యితర విరాళాలను, చందాలను ప్రపంచసంస్థకు దాని శాఖలకు యిచ్చేది లేదని అమెరికా అన్నది. ఈవిధంగానా అగ్రరాజ్యాలు తమ పెద్దరికాన్ని ప్రపంచంలో కాపాడుకునేది?

రెండు: జర్మనీకి అమెరికా యిచ్చే బహుళ ప్రయోజక అణ్వస్త్ర సాధనశక్తి ఆ మాజీనాజీ రాజ్యానికి మళ్ళీ ఒళ్ళు తెలియని శక్తినిస్తుందిగనక వద్దంటుంది రష్యా. ఆ శక్తినిచ్చి, తన స్వంతశక్తిని తయారుచేసుకోకుండా అడ్డపడి, దానిచ్చిన శక్తిని తాను కంట్రోల్‌చేయడం మంచిది కాదా అనే మర్మాన్ని అమెరికా రష్యా చెవిలో వూదినది. ఈ మంత్రం లోలోపల పనిచేస్తే, పైకి ఆర్భాటంగా అరిచినా, రష్యా రాజీపడుతుంది, తాత్కాలికంగా.

బ్రిటిష్ సీమకు, ముఖ్యంగా విల్సన్ నడిపే లేబర్ ప్రభుత్వానికి, పశ్చిమజర్మనీకి అమెరికా గావించే అణుశక్తి ప్రసాదం యిష్టంలేదు. గత్యంతరాన్ని సూచించడానికది సిద్ధపడింది. కాని, ఏదో విధాన, బ్రిటిష్ ప్రభుత్వాన్ని మెడలువంచి అమెరికా ఒప్పిస్తుందని అంటున్నారు.

—తరువాయి 8.వ పేజీలో




14 తేది నెల్లూరులో ఏర్పాటుచేయబడిన సెక్రాలా చిత్రప్రదర్శనంలో ఒకభాగం. ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపిన జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారికి ప్రదర్శనాన్ని ఏర్పాటుచేసిన శ్రీ డి. సి. శ్రీరాములుగారు ప్రేలితో చిత్రాలను చూపుతూ వివరిస్తున్నారు.

సర్వోదయనాయకుని పలుకులు

మనకు ములుకులు, మనవిరోధులకు హితవులు!

కేరళ పరిస్థితి దారుణమయ్యేవరకి, సుబ్రహ్మణ్యం భరతంపట్టడానికి తరుణం లభించింది. తక్షణమే దానిని గైకొని కేరళలో పాత్రికేయులు కొందరు, పార్లమెంటులో మరొక—పనిలేని—ప్రతిపక్షాలవారు రాజీనామానుకోరినారు. "నా రాజీనామావలన పరిస్థితి మెరుగయ్యేట్లుంటే, దానిని స్వీకరించవచ్చును"ని కేరళలో కేంద్ర ఆహారమంత్రి సమాధానం చెప్పినారు. అందరి బొదిల్యాన్ని గ్రహించక, ప్రతిపక్షాలవారు పార్లమెంటులో రాజీనామా యివ్వకతప్పదని పట్టుబట్టేవరికి "కేరళ ఆహారపరిస్థితికి బాధ్యతను పూర్తిగా నేను వహిస్తున్నాను. దానిని చక్కబరచలేకపోతే, రాజీనామా యిచ్చి అందుకై చెల్లించవలసిన మూల్యాన్ని తప్పక చెల్లిస్తాను" అని కేంద్ర ఆహార మంత్రి స్పష్టీకరించారు.

> **వారం...వారం...**
>
> దేశద్రిమ్మరి



కేంద్ర ఆహారమంత్రి శ్రీ జయప్రకాశ్‌నారాయణ్

ప్రతిపక్షాలపై ఇందిరాగాంధి మోపిన నిందలు నిరాధారమైనవ్వటికీ, ఆ ప్రకటనలోని ధోరణి ప్రజాస్వామికదృష్ట్యా విపరీతమైనవ్వటికీ, సుబ్రహ్మణ్యంచేసిన ఆరోపణలకు కేరళలోని లెఫ్టుకమ్యూనిస్టులు—వారితో కలిసియో కలియకుండానో కేరళ ఐటక్ (AITUC) కార్మికసంస్థలోగివారు—జవాబు చెప్పతాలరు. ఆహారదాన్యాలను ఓడలలోనుంచి, ఏవో కోర్కెలపేరిట అపుజేసి, సైనికదళాలు దించడానికి పూనుకునేవరికి కార్మికులు పనిలోకి రావడాన్ని యేమంటారు? ఐదేనా సమయం కమ్యూనిస్టులకు (లెఫ్టిస్టులకేమి, రైటిస్టులకేమి), సంయుక్తసోషలిస్టుపార్టీకి, తదితర ప్రతిపక్షాలకూ ఐదేనా సమయం పరిస్థితిని ప్రతిష్టంభింప చేయడానికి? ప్రజలు సంకటసమయంలో వున్నపుడు, మరింత సంకటంలోకి వారిని దించడమేనా వీరి పని?

సామ్యశ్రీలైన మన ప్రధానమంత్రి కంటె ఈ ప్రతిపక్షాలకు హితైషి లభ్యంకాబోరు. కావున, విమర్శక ప్రవృత్తిని వీడక, సంకట సమయంలో అవద్ధర్మంగా సాయపడటం ఈ పక్షాల కర్తవ్యం.

కాంగ్రెస్ సంస్థను ప్రక్షుపట్టించినవారు కాంగ్రెస్ ప్రభుత్వాలలో వుండకూడదని ఈ ప్రతిపక్షాలలోక పనిగా పెట్టుకుని పూనికతో వారిని పదవులనుండి తొలగింపచేయడానికి కృషిచేస్తున్నారు. అందుకై కాంగ్రెస్ నాయకులు వీరికి కృతజ్ఞులై వుంటారు. కాని, సంకటసమయంలో మరింత సంకటాన్ని వీరు కలిగిస్తే ప్రజలు వీరిని క్షమించరు. వీరి చర్యలీధోరణిలో కొనసాగితే కాంగ్రెస్ సంస్థ పాలనచేయలేక చతికలబడినపుడు, ప్రజలు వీరిని పట్టాభిషిక్తులను చేయబోరు. అప్పుడు గందరగోళం వ్యాపించి, ఆ అరాజకస్థితిలో ఎట్టి రాజకీయ పరిణామం కలుగునో ఎవ్వరికీ తెలియదు. కావున, ప్రజాస్వామిక రక్షణదృష్ట్యా సోషలిజం—ప్లానింగ్—డెమాక్రసీ అనే అంశత్రయంపై విశ్వాసం గలవారైనా కనీసం జాగ్రత్తగా మెలగడం మంచిది. ప్రథమాంశద్వయాన్ని కాదంటూ, తృతీయమైన అంశాన్ని వాంఛించే పక్షమైనా మెళకువతో వుండవలెను. (ఈ పక్షంలో కొంచెం మెళకువ వున్నట్లే వున్నది. శాస్త్రి ప్రభుత్వంపై ఇతరులు తెచ్చిన విశ్వాసరాహిత్యానికి అది సమ్మతించలేదు.) కాగా, ప్రజాస్వామికమందు విశ్వసించక, దానిని తమ కొరకై, హాయిగా వినియోగించుకునే పక్షాలు రెండు మన కున్నవి. ప్రజాస్వామికం స్థానేవచ్చే రాజ్య

—తరువాయి 8.వ పేజీలో

అన్నిరకముల మాసీ హ్యారిస్ ట్రాక్టర్ల
విడిభాగములు మావద్ద సరసమైన
ధరలలో లభించును.
మహాలక్ష్మి ఏజెన్సీస్,
60, ట్రంకురోడ్డు—నెల్లూరు.
టెలిఫోన్ : 390.

పలువురి కోరికపై శ్రీ వాణీ ట్యుటోరియల్
కాలేజి ఆధ్వర్యమున
బాలవిద్యానికేతన్
(ఇంగ్లీషు మీడియం స్కూలు)
7-12-64 నుండి ప్రారంభింపబడుచున్నది
9 నుండి 12 సం॥ల బాల-బాలికలకు ఇంగ్లీషు మీడియం 1-వ ఫారం ప్రవేశమునకును, లేక E. S. L. C. పరీక్షకు పిమ్మట ఇంగ్లీషు మీడియం 4-వ ఫారం ప్రవేశమునకును తగినట్లు ఉత్తమ శిక్షణ ఇంగ్లీషు మీడియంలో యివ్వబడును. మరియు చక్కని తెలుగు - జాతీయ ప్రార్థనాగీతములు, అవసరమగునంతవరకు హిందీ, సులభపద్ధతులతో నేర్పబడును. మన భారత జాతి ఉత్తమ బాలపౌరులుగా తీర్చిదిద్దగల విద్యాబోధనా పద్ధతులలోను, మద్రాసు ఇంగ్లీషు కాన్వెంటుస్కూలు పద్ధతులలోను బాల-బాలికలకు మిక్కిలి శ్రద్ధతో విద్యనేర్పబడును. అనుభవముగల ఉపాధ్యాయబృందము గలదు. తమ పిల్లలను పంపి మా ప్రయత్నమును విజయవంతంగా చేయుమని (నెల్లూరు పురజనులను) ప్రార్థించుచున్నాము. అడ్మిషన్లు 20-11-1964 తేదినుండి.
మాడరేటుఫీజు:- నెలకు రూ. 10/- లు మాత్రమే.
క్లాసులు:- ఉ॥ 10 నుండి 12.30, మ॥ 2 నుండి 4 వరకు.
—: వివరములకు :—
శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) ఆచారివీధి - నెల్లూరు.

జపాన్‌లో పంట మనకంటే ఎక్కువేమీకాదట!

ఎద్దుబండ్లస్థానంలో చిన్నట్రాక్టర్లు: మనవలెనే పల్లెలు, డొంకలు: శ్రీ ఏ. సి. వివరణ

ఇటీవల శ్రీ జయంతి ధర్మతేజగారి ఆహ్వానంపై జపాన్‌కుపోయి పక్షంరోజుల పాటు ఆ దేశమంతా పర్యటించి, అక్కడి వరిసాగు, పైర్లు, పంటలు, పల్లెలు, పరిశ్రమలు చూచివచ్చిన మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు, 23 తేదీ రాజాపాళెంలో మా విలేఖరితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఈ విశేషాలను వివరించారు.

జపాన్‌లో వరిపంట ఇచట ప్రచారమవుతున్నంత యెక్కువేమీకాదట; అక్కడ రెండుకార్లకు (పంటలకు) కలసి పండే ధాన్యం ఒకపంట కేవచ్చినట్లు ఇచట భావింపబడుతున్నదని శ్రీ ఏ.సి. చెప్పారు. మనదేశంలో కొన్నిభూములు ఎకరాకు రెండు పుట్లు (అంటే షుమారు 4000 పౌన్లు) పండుతున్నవి. అంటే జపాన్‌లో రెండుకార్లకుకలసి పండేది, మనదేశంలో ఒకకారుకే పండుతున్నవన్నమాట. ఐతే జపాన్‌కు మనకువున్న ముఖ్యమైనతేడా, ఆ దేశం సరాసరిపంట ఎకరాకు 4000 పౌన్లుకాగా, మనదేశంలో చాలతక్కువని శ్రీ ఏ. సి. అన్నారు. మనదేశంలోవలె పైర్లు హెచ్చుతగ్గులుగా, మేలుకీడులుగా కాక, అన్నటి అంతా ఒకరంగా ఒకే రకంగా వుంటుందని, అదే వారి ప్రత్యేకతని శ్రీ ఏ. సి. చెలియజ్జారు.

శ్రీ ఏ. సి. నేరుగా పంటపొలాలకు పోయి కోతలువగైరాలనుకూడా స్వయంగా



చూచారట. మనభూములకంటే, జపాన్ భూములు అంత సారవంతమైనవి కాదని శ్రీ ఏ. సి. అభిప్రాయం. వారు బాగ పత్తువ చేయడంఅటుంది, రసాయనిక ఎరువుల మనవలె ఒకసారి గ్రుమ్మిగావేయడం కాకుండా, అప్పుడప్పుడువేస్తారని, అది పైరును బాగ పోషిస్తుందని వారన్నారు. అంతే జపాన్‌వ్యవసాయంలోని విశేషము, విశిష్టత వారు శాస్త్రీయంగా సేద్యంచేయడమేనన్నమాట. పైరు యెక్కువయిదిగితే పడిపోకుండా గంటలను తాళ్ళతో కడతారని, దానివల్ల పైరు పడిపోదని వారన్నారు. జపాన్‌రైతులు వీధులలో పాయిఖానాలుకట్టి, అద్దాలు పబ్బులుపెట్టి, బాటసారులను ఆకర్షించి, ఆ పెంటనంతా నిల్వచేసి భూములకువాడతారనే ప్రచారం వున్నదని, కాని తాను జపాన్‌లో అలాంటి పాయిఖానాలను చూడలేదని, జపానీయులూ తక్కిన అన్నిదేశాలవారివలె ఆధునికపద్ధతులకు అలవాటుపడినారని, ఫ్లెష్ కొట్లు, సెప్టిక్‌ట్యాంకు లెట్రిన్లు వాడుతున్నారని చెప్పారు.

జపాన్‌లో రూ 2500 లకు వచ్చే ట్రాక్టర్లున్నవని, ప్రతి చిన్నరైతు ఒకటి కొనుక్కొని వుపయోగించుకోగలిగివున్నాడని, దానివల్ల వ్యవసాయం సకాలంలో సమర్థవంతంగా జరగడమేకాక, సలీసుకూడానని శ్రీ ఏ. సి. అన్నారు. జపానులో ఎద్దులబాగళ్ళు, రెండెద్దులబండ్లు కలికానికికూడా కనపడవని వారు చెప్పారు. తాను పల్లెపొంతాలుచూడటకు ప్రత్యేకంగా పోయానని, జపాన్‌పల్లెలు ఇంకా మనపల్లెలస్థితిలోనే వున్నవని, దారి డొంకలు మనవలెనేవున్నవని, పూరిళ్లు కూడావున్నవని వారు చెలియజ్జారు. జపాన్ పరిశుభ్రం మన అక్కళ్ళవలె కొంత తక్కువరకంగావుంటాయని చెప్పారు.

మనదేశంలో జపాన్‌లోవలె చిన్న ట్రాక్టర్లు చాలఅవసరమని, వాటిని వుత్పత్తి చేసేఫ్యాక్టరీలు జపాన్‌సాయంతో మనం

—కొరవ 11-వ పేజీలో

చిత్తూరు సబ్ కోర్టులో

E. P. No. 90 of 1963. O. S. No. 38 of 1962.

వి. సిద్దమనాయుడు .... — వాది.

పి. యన్. మునిరత్నంనాయుడు వగైరా — ప్రతివాదులు.

పై మనుపులో ప్రతివాదులకు బాధ్యపడిన షెడ్యూలు సొత్తులను పై కోర్టువారియెదుట 11-1-65 తేదిన బహిరంగముగా యేలము వేయబడును.

—: షెడ్యూలు :—

చిత్తూరుజిల్లా, పుత్తూరు తాలూకా నెం. 94 రు కాకవేడుగ్రామము శెట్టి చాల్లా ప్రతివాదుల స్వాధీన అనుభవము నెం. 76 రు పట్టా పొదర్తి మునిరత్నంనాయుడు.

లాటు నెం. 1 రు పుంజ బావిపొలల్:-

సర్వే నె. 124/3 రు యె 0-08 ట్లు శిస్తు రు. 0-13 లు
సర్వే నె. 124/7 రు యె 0-18 ట్లు శిస్తు రు. 0-29 లు
సర్వే నె. 126/3 రు యె 3-16 ట్లు శిస్తు రు. 5-02 లు యీ నెంబర్లలోనిబావి.

లాటు నెం. 2 రు పుంజ బావిపొలల్:-

సర్వే నె. 127/4 రు యె 7-78 ట్లు శిస్తు రు. 12-63 లు
సర్వే నె. 80/3 రు యె 1-61 ట్లు శిస్తు రు. 2-36 లు
సర్వే నె. 127/2 రు యె 0-07 ట్లు శిస్తు రు. 0-11 లు ఇందులోనిబావిక్షేభాగం
సర్వే నె. 127/3 రు యె 0-08 ట్లు శిస్తు రు. 0-13 లు డిటో

లాటు నెం. 3 రు నంజ పెద్దచెర్వు పొలల్:-

సర్వే నె. 109/5 రు యె 0-52 ట్లు శిస్తు రు. 3-30 లు
సర్వే నె. 169/5 రు యె 0-52 ట్లు శిస్తు రు. 3-30 లు
సర్వే నె. 179/4 రు యె 1-00 ట్లు శిస్తు రు. 6-34 లు
సర్వే నె. 180/4 రు యె 2-08 ట్లు శిస్తు రు. 13-20 లు ఇందులోనిబావిపూరా.

లాటు నెం. 4 రు నంజ కొత్తచెర్వు పొలల్:-

సర్వే నె. 184/7 రు యె 1-32 ట్లు శిస్తు రు. 7-53 లు
సర్వే నె. 182/9 రు యె 2-94 ట్లు శిస్తు రు. 16-77 లు

లాటు నెం. 5 రు నంజ తళంకాలవ పొలల్:-

సర్వే నె. 178/4 రు యె 0-88 ట్లు శిస్తు రు. 5-59 లు
సర్వే నె. 174/9 రు యె 0-44 ట్లు శిస్తు రు. 2-79 లు
సర్వే నె. 187/16 రు యె 0-36 ట్లు శిస్తు రు. 2-29 లు
సర్వే నె. 188/6 రు యె 0-37 ట్లు శిస్తు రు. 2-35 లు
సర్వే నె. 189/3 రు యె 0-64 ట్లు శిస్తు రు. 4-06 లు
సర్వే నె. 190/10 రు యె 0-49 ట్లు శిస్తు రు. 3-11 లు
సర్వే నె. 191/7 రు యె 0-39 ట్లు శిస్తు రు. 2-48 లు
సర్వే నె. 192/11 రు యె 0-27 ట్లు శిస్తు రు. 1-72 లు

—వి. కె. వరదాచారి — డి. హో. అడ్వకేటు.



ఈ నెల 10 తేది నెల్లూరులో టవున్‌హాలుకు ఎదురుగావున్న మల్లప్ప కాల్వలో కొట్టుకపోతుండిన ఒక అభాగ్య ఆడశిశువు. (ఫోటో: ఎతిరాజ్)

జనవాణి

రంగనాథ ఆలయం

16-10-64 తేది 'జమీన్‌రైతు'లో రంగనాథస్వామి ఆలయం విషయంలో మీరుచేసిన సూచనలు ఎంతైనా శ్లాఘనీయం. ఈ మీ నిర్మాణాత్మక సంహోలకు దేవాలయ పాలకవర్గంవారు తగు ప్రాశస్త్యతనిస్తారని ఆశిస్తాను.

"మీ నెల్లూరులో చూడదగిన విశేషాలేమిటి?" అని ఎవరైనా ప్రశ్నిస్తే, స్వామివారి ఆలయంతప్ప మరేమి సూచించగలం? అటువంటప్పుడు సంవత్సరానికొక్కసారి జరిపే బ్రహ్మోత్సవాలకుతోడు, నిత్యం స్వామి దర్శనార్థం వచ్చే యాత్రికులకు తగిన సౌకర్యాలుకల్గించి, ఇంకా ఎక్కువమందిని ఆకర్షించుటకు ఆలయ నిర్వాహకులు కృషి చేస్తారని ఆశిస్తాను.

—ఎస్. రామచంద్రారెడ్డి, మద్రాసు.

వ్యవసాయోద్యోగి-అపవాదు

20-11-64 తేది జమీన్‌రైతులో వ్యవసాయోద్యోగి అనుశీర్షికక్రింద కొత్తపల్లి పంచాయతీ అధ్యక్షులవారిచ్చిన ప్రకటన చూసి మాగ్రామ ప్రజలము యెంతో విస్తుపోయాము.

ఆత్మకూరు వ్యవసాయ డెమాన్‌స్ట్రేటరుగారుమాత్రం ఎంతోశ్రద్ధతో సకాలంలో వుచిత రసాయనిక ఎరువులు, మందులు అందించి మాకెంతో తోడ్పడ్డారు. ఇటువంటి ఆఫీసర్లుంటే రైతాంగమెంతో బాగుపడుతుందని ఆనందించాం. నిజమిట్టావుంటే మాచేత డిమాన్‌స్ట్రేటరు బస్తాకు రెండురూపాయలు లంచం తీసుకున్నారని, రశీదులు తీసుకొని ఎరువులివ్వలేదని కొత్తపల్లిపంచాయతీఅధ్యక్షులు తన ప్రకటనలో ఆరోపణలు చేసివున్నారు. గ్రామలో ఎరువులమ్మే పెద్దమనుషులను, లంచగొండివుద్యోగులను బయటపెట్టడం దేశభక్తులలక్షణం. అంతేకాని శ్రమించి, శ్రద్ధగా, కార్యశీలయుతంగా పనిచేసే వుద్యోగులపై లేనినిందలు మోపడంవల్ల వారిలో నిరుత్సాహం పేర్పడగలదు. జరిగే కాస్త మంచికూడా జరగడానికి వీలువడదు.

—గంగా కొండయ్య వాలి.

—కొరవ 11 వ పేజీలో

ఒక అంతర్జాతీయ గ్రామ సేవగా నెహ్రూ విశ్వవిద్యాలయం

అనంత యాత్రాస్థలమైపోయిన తీన్‌మూర్తిభవనం

ఈ సంవత్సరం 'తీన్‌మూర్తి' భవనం వొక అనంత యాత్రాస్థలమై పోయింది. మొన్న 14 తేదిన అక్కడ ప్రారంభమైన నెహ్రూ మ్యూజియంను చూడడానికి ఇంకా వేలాదిమందివస్తూనే వున్నారు. గత ఆదివారం ఆ యింటిముందు అరమైలుపొడుగు 'క్యూ' చేరింది. అసలు మ్యూజియం యేర్పాట్లు ఇంకాపూర్తికాలేదు, ఇంకకొన్నినాళ్లకుగాని సర్వసంపూర్ణంకాదు. నెహ్రూ జాబులు భద్రపర్చివున్నగదిలో 60 సంవత్సరాల్కితం లండన్‌నుంచి నెహ్రూ తన నాన్నగారికి వ్రాసినజాబులో ఈ క్రింది వాక్యాలు చూడండి: "నా ఆరోగ్యం 'యమ'గావుంది. నాతో కూడా వున్నవారందరికన్నాకూడా నేనెంతో బాగున్నాను." అచ్చం నెహ్రూ మాట్లాడినట్లుగానేవుంది. ఇంకా ఇలాంటి అనేకజాబులు, నానాగు మీసాల సూత్నయువ్వన ప్రాయంలో నెహ్రూనాన్నకు వ్రాసిన జాబులు చాల ఆసక్తిజనకంగా వున్నాయి. మ్యూజియముల విషయంలో బాగా నిపుణుడైన వొకరష్యన్ దీనిని యిటీవల సందర్శించినప్పుడు యిం



దులో అనుభవజ్ఞులైన 'గైడ్ల'ను నియమించాలనీ; నెహ్రూ జీవితవిశేషాలను గురించి, విదేశపర్యటనలు, పరిచయాలను గురించి చిన్న ఫిల్ములనుకూడ వుండాలని ఆయన సూచించారు.

దక్షిణ ఢిల్లీలో ప్రభుత్వం నెలకొల్పే నెహ్రూ విశ్వవిద్యాలయంలో 15 ఎకరాల స్థలంలో వొక అంతర్జాతీయ గ్రామాన్ని నిర్మించేందుకు యోచిస్తున్నారు. ఈగ్రామ నిర్మాణానికి షుమారు 30 లక్షలవుతుందట. ఇందులో 600 మంది భారతీయులు, వివిధ విదేశ విద్యార్థులువుండేందుకు అనువుగా యేర్పాటుచేస్తారట. 20 కుటీరాలు నిర్మిస్తారు. వాటికి ప్రపంచప్రఖ్యాత పురుషుల పేర్లుపెడ్తారు. మొదటి ముఖ్యకుటీరాలకు గాంధీ, నెహ్రూ, కెన్నడీ పేర్లుపెడ్తారు. మరికొన్నిటికి కాళిదాసు, షేక్స్పియరు, గోతే పేర్లుపెడ్తారట. నిజానికి నెహ్రూ విశ్వవిద్యాలయంలోని ఇలాంటి అంతర్జాతీయ గ్రామసీమ నెహ్రూగారి అంతర్జాతీయ దృక్పథానికి దీప్తివంతమైన స్మృతిచిహ్నంగా వుండగలదు.

* పాతదేవరాయపల్లె కలరాకు కారణం
* ఉప్పలపాడు: బడా? బందెలదొడ్డా?
* ముందు లేగుంటపాట్లో డిపో పెట్టండి
* సూళ్లూరుపేట బియ్యం దొంగరవాణా
* కనిగిరి: పోలీస్ పట్టుకున్న బియ్యం?

పాతదేవరాయపల్లె కలరా

కలరా రెండవసారి వ్యాపించింది. సెప్టెంబరులో ఒకసారి 40 మందికిసోకి ఆర్గురు మరణించారు. ఈనెల 16 తేది మరలా అడుగుపెట్టింది. ఒకేయింటిలో ముగ్గురికి తగిలి ఇద్దరు మరణించారు. ఈ తూరి మొత్తం 8 మంది కలరాకుగురికాగా, అందులో ముగ్గురుమాత్రం చనిపోయారు. అనంతసాగరం హెల్త్ ఇన్‌స్పెక్టరు వెంటనే వచ్చి తగు జాగ్రత్తలు తీసుకున్నందున వ్యాధి తగ్గుముఖం పట్టింది.

ఈ గ్రామంలో ఈవ్యాధి రెండుసార్లు పొడచూపుటకు కారణం మంచినీటిబావులు లేక, కాల్వనీరు త్రాగడమే. వెంటనే ఒక మంచినీటిబావి సౌకర్యాన్ని కల్గించకుంటే తరచు ఇలాంటి అంటువ్యాధులకు గ్రామం గురియవుతుంది. —మహబూబ్

ఉప్పలపాడు పాఠశాల

1961 లో పాఠశాల పెడితే ఈనాటి వరకు బోర్డుకాని, కుర్చీలుకాని, మేజాలు కాని, బోధనోపకరణములేమీలేవు. పాఠశాలకు పదివేలరూపాయలుపెట్టి భవనం కట్టారుకాని, అదియింతవరకు పాఠశాల వుపయోగానికి రాలేదు. పిడు అంకణాల బాడుగ పూరిపాకవుంటే రాత్రి పూట గొర్రెలు, బర్రెలు కాపురంచేస్తే, పగటిపూట పిల్లలు కూర్చోవలసివస్తున్నది. ఇప్పటికైనా ఆ క్రొత్తభవనంలోకి స్కూలుపోయేమార్గం చూడండి; పాఠశాలకు అవసరమైన వుపకరణాలు సరఫరాచేయండి. —గ్రామస్థుడు

కోవూరుతాలూకాలో డిపోలు

11 తేది జరిగిన సమితి సమావేశంలో కోవూరుతాలూకాలోని ప్రతి గ్రామంలో

—కొరవ 11-వ పేజీలో

ఒంగోలు

* బాలికా బలత్కార నేరం త్రోసివేత
* స్పెషల్ ఆఫీసరు కల్గించిన సంచలనం
* 10 డిపో లైనా కావాలె


మా విలేఖరి

వంకాయలపాటి అంజమ్మ అను బాలికను చెరచినాడని, వమిడిపాడు మజరా మాలెంపాటివారిపాలెం వాసి మాలెంపాటి వెంకటేశ్వర్లుపై మోపబడిననేరాన్ని ప్రిన్సిపల్ సబార్డినేటుజడ్జి శ్రీ ఎం. ఎ. హాకీం గారు విచారించి, ప్రాసిక్యూషను కేసును రుజువుచేయలేకపోయిందని అభిప్రాయపడుతూ, కేసును త్రోసివేస్తూ, 23 తేది తీర్పుచెప్పారు. ఈకేసులో స్థానిక గవర్నమెంటుహాస్పిటల్ డాక్టరు ఊర్మిళాదేవి, అంజమ్మను చెరచినట్లు ఏ గుర్తులూలేవని సాక్ష్యంచెప్పినట్లు; కెమికల్ పరీక్ష రిపోర్టు దీనికి పూర్తిభిన్నమని తెలుస్తున్నది.

ఈ కేసులో ప్రాసిక్యూషనుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ గాదంశెట్టి సత్యనారాయణ, ముద్దాయి పక్షంగా శ్రీ నుంకర దశరథరామరెడ్డి వాదించారు.

మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడి 14 తేది చార్జితీసుకున్న

—కొరవ 11-వ పేజీలో



జవహర్ జయంతి సందర్భంలో నెల్లూరు వి. ఆర్. కాలేజీ మైదానంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల వ్యాయామ ప్రదర్శనలు (ఫోటో: ఎతిరాజ్.)

నెహ్రూజీ స్మృత్యంజలి

భారతభాగ్యవిధాత పండిత జవహర్లాల్ నెహ్రూ 75 వ జన్మదినోత్సవ వార్తలు మరికొన్ని దిగువ యిస్తున్నాము—

నెల్లూరు: నెల్లూరు ట్రయినింగు కాలేజి ఆవరణంలో పండిట్ నెహ్రూ జన్మదినం జయప్రదంగా జరుపబడింది. డాక్టరు పి. సావిత్రి ఎం. డి. గారు మాడల్ హయ్యర్ సెకండరీ స్కూలులో పతాకప్రతిష్ఠాపన గావించారు. విద్యార్థులు వివిధ వ్యాయామ ప్రదర్శనములు చేశారు. ఆటల పోటీలు కూడా నిర్వహింపబడినవి. బేసిక్ విద్యాబోధకులు శ్రీ ఎ. లక్ష్మినారాయణమూర్తి అధ్వర్యాన కాలేజి సోషల్ సర్వీస్ లీగ్‌వారు మిఠాయి పంచిపెట్టారు. ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. కౌసల్యగారి అధ్యక్షతన సాయంకాలం సభజరిగింది. సోషల్ విద్యాబోధకుడు శ్రీ కె. పెంచలయ్య ప్రసంగిస్తూ నెహ్రూ గొప్ప మానవతావాది అని జోహార్లర్పించారు. శాసనసభ్యుడు శ్రీ బి. సి. కొండయ్య మాట్లాడుతూ, రాజకీయవేత్తగా, మానవతావాదిగా, ఆదర్శవాదిగా, వేదాంతిగా, రచయితగా ప్రపంచశాంతికి, అంతర్జాతీయ భావములకు అనుగుణంగా తన జీవితాన్ని త్యాగంచేసిన మహనీయుడుగా నెహ్రూను పేర్కొన్నారు. పండిట్జీ రూపపటాన్ని ఆవిష్కరించారు. బి. ఇడి. విద్యార్థి శ్రీ సి. జయరామరెడ్డి ధన్యవాదములు చెప్పారు.

నెల్లూరు స్త్రీ సంక్షేమ కేంద్రంలో పండిట్జీ జన్మదినం జరిగింది. శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు పతాకాన్ని ఎగురవేశారు. సబుకలెక్టరు శ్రీ శ్రావణకుమార్ అధ్యక్షత వహించారు. శ్రావణకుమార్ సతీమణి బాలమందిరానికి చెందిన 30 మంది పిల్లలకు క్రొత్తగుడ్డలు బహూకరించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి జ్యోతి వెలిగించి, జాతిజ్యోతులైన గాంధీ-నెహ్రూ పటాలకు పూలమాలలు వేశారు. బీసెంట్ పిల్లల ఉచిత మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని ప్రారంభించి, వారికి భోజనం వడ్డించారు. స్త్రీ సంక్షేమ కార్యాధికారిణి కుమారి టి. సి. గోవిందమ్మ అందరికీ వందనములు పంచిపెట్టారు.

వి. ఆర్. కాలేజి ఆంధ్ర సారస్వత సమితి అధ్వర్యంలో, ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జవహర్ జయంతి జరిగింది. జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి ప్రసంగించగా; శ్రీయుతులు మోచర్ల రామకృష్ణయ్య, బడి గురవారెడ్డి, ఆర్. వి. పద్మనాభరావుగారల పద్యరూప శ్రద్ధాంజలులు పఠింపబడినాయి. —ఐ. వి.

చిలకలమర్రి: ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ వుపాధ్యక్షుడు శ్రీ మునగపాటి వెంకటరాజా అధ్యక్షతన జరిగింది. ఎస్. ఇ. ఓ. శ్రీ నందిమండలం వెంకటరాజా, గ్రామసేవకుడు శ్రీ కొల్లి వరకోటి నాగయ్య, శ్రీ దొమ్మరాజా సుబ్బరాయుడు ప్రభృతులు నెహ్రూజీనిగూర్చి చక్కగా వుపన్యసించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. రమణయ్య వందన సమర్పణం గావించారు. —ఐ. వి.

తెల్లపాడు: అప్పర్ ప్రయిమరీపాఠశాల అధ్వర్యాన పండిట్జీ పుట్టినరోజు పండుగ వేడుకగా జరిగింది. హెడ్మాస్టరు శ్రీ కె. ఎల్. నారాయణ జండా యెగురవేశారు. పంచాయతీ అధ్యక్షుని అధ్యక్షతన జరిగినసభలో ఉపాధ్యాయులు ఎం. దశ

—కొరవ 12 వ పేజీలో

కూనిరాగాలు *

*** 'లోకలిస్టు'


నెల్లూరులో రాతియుగంనాటి సంస్కృతి—బరోడా విశ్వవిద్యాలయ విద్యార్థి పరిశోధన

నెల్లూరుకు ఎవరైనా కొత్తగా వస్తే వాడు వెంటనే ఆశ్చర్యపడిపోకతప్పదు—ఈరోడ్లు, ఈగుంటలు, ఈగతుకులు, ఈ బురద, ఈదుమ్ము, ఈమురికి యివన్నీ చూస్తే ఎవరైనాసరే ఆశ్చర్యపడిపోకతప్పదు—ఇది నిజంగా నెల్లూరేనా, సరళా బలసీమ అని పేరుగాంచిన నెల్లూరేనా, లేక యే మధ్యయుగాలనాటి పురాతన పట్టణమో అని అనుకోవాలి. రోడ్డుమీద ఛాంబెన్లు సృష్టించే అర్ధానికి విరిగిపోయిన కుళాయిపైపులు, ఎప్పుడూవెలగని వీధిలైట్లు, ఏ పౌర సౌకర్యాలూలేని అబందర పరిస్థితులూ – ఇవన్నీచూస్తే యేహరప్పా, మొహెంజాదారో నాగరికత దినాల్లోకూడా మనపట్టణాలు యెంతో సర్వాంగ సుందరంగావుండినాయే; ఇన్నివేల సంవత్సరాల తర్వాతయినా మన నగరాలిట్లా దౌర్భాగ్యంగా తయారైనాయే; మన కార్పొరేషన్, మన మున్సిపాల్టి పుణ్యంకొద్దీ మననెల్లూరు పట్టణం యిలా తయారైందే అని వాపోవక తప్పడంలేదు నాబోటివాడికి.

ఇప్పుడీప్రసక్తి ఎందుకొచ్చిందయ్యాలంటారేమో-ఏమీలేదు-నాకే ఆశ్చర్యమేసింది-ఎవరో బరోడా విశ్వవిద్యాలయం విద్యార్థి "నెల్లూరు రాతియుగంనాటి సంస్కృతి" అనే విషయంపై డాక్టరేట్ పట్టాకోసమై రిసెర్చిచేస్తున్నారనితెల్సినతర్వాత.ఇందులో ఆబద్ధమేమీలేదు. ఆరిసెర్చిచేస్తున్నఆబ్బాయి పేరు ఒంగుటూరి సీతారామమూర్తి. మన నెల్లూరులోనే బి. ఏ. దాక చదువుకొని, సాగర్ విశ్వవిద్యాలయంలో పురావస్తుశాస్త్రంలో ఎమ్. ఏ. చదివి; ఇప్పుడు బరోడా విశ్వవిద్యాలయంలో యీ "నెల్లూరు రాతియుగంనాటి సంస్కృతి" అనే విషయంపై రిసెర్చిచేస్తున్నారు. ప్రస్తుతం నెల్లూరు గ్రామప్రాంతాల్లో సైకిల్‌మీద

—కొరవ 9 వ పేజీలో

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్



మాతనోత్సాహానికి, మరులు గొలుపు పరిమళానికి, వేలాది సినీ తారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్‌టాల్క్ పౌడరుడీలక్స్‌ను ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు, 35, క్లైమెన్సురోడ్డు - వరశివాకం - మద్రాసు-7.

స్టాకిస్టు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు.

వివిధ భారతి

ప్రజాదరణీయమైన

ఈ లలిత వినోద కార్యక్రమములో కొన్ని ముఖ్యాంశములు

మనోరంజన్ మన్ చాహే గీత్	మీరు కోరిన అంశముతో కూర్చిన కార్యక్రమము. ఇది ప్రతి దినమూ ప్రసారమౌతుంది. మీ అభిమాన సినీ తారలచేత ప్రతివారం ఆదివారమునాడు ఇది ప్రసారం చేయబడుతుంది.
చిత్రశాల	ప్రతిదినమూ ప్రసారమయే మాటలతో కూర్చిన కార్యక్రమము. ప్రతిఆదివారము చిత్రరంగము లోని ప్రముఖవ్యక్తులతో పరిచయంచేస్తుంది.
పత్రావళి	శ్రోతల ఉత్తరాలకు జవాబులు. ఈ కార్యక్రమం ప్రతిరోజూ ప్రసారమౌతుంది.
పుష్పావళి	ఇటీవలి సినిమా పాటలు ఈ కార్యక్రమంలో ప్రసారమౌతాయి.

ఇతర వివరములకు ఆలిండియా రేడియో వారి ప్రచురింపబడే కార్యక్రమ పత్రికను చూడండి.

DA 64/367

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

గుంటూరు, చిత్తూరులకు నెల్లూరు విద్యుత్తు

30 మెగావాట్ల నెల్లూరు పవర్‌స్టేషను నిర్మాణం 1965 ఫిబ్రవరి ఆఖరుకు పూర్తి అవుతుందని; మార్చినుంచి దీని నుండి విద్యుత్ సరఫరా జరుగుతుందని శ్రీ పి. సి. చెప్పారు. చిత్తూరు, గుంటూరుజిల్లాలకుకూడా ఈ విద్యుత్తును సరఫరాచేసే వుద్దేశ్యం కలదనికూడా శ్రీ పి. సి. వెల్లడించారు. నాగార్జునసాగరానికి మాత్రం మరింత విద్యుత్తే సరఫరాఅవుతుందట.

శ్రీ పి. సి. నెల్లూరులో వున్న పవర్ థర్మల్‌స్టేషనుకుపోయి 30 మెగా వాట్ స్టేషను నిర్మాణ అభివృద్ధిని పరిశీలించి వచ్చారు.

కనుపూరు కాల్వ

శ్రీ పి. సి. కనుపూరుకాల్వ నిర్మాణ కార్యకలాపాలనుకూడా విచారించారు. దీనికి మొదట కేటాయించబడిన 15 లక్షలు కాక, యిప్పుడు మరొక 10 లక్షలు యివ్వబడిందని, కాని భూమి అక్విజిషన్‌లో జరుగుతున్న ఆలస్యంవల్ల కాల్వనిర్మాణం కూడా ఆలస్యమైపోతున్నదని శ్రీ పి. సి. వెలిబుచ్చారు. అక్విజిషన్ ఆలస్యంకాకుండా తగిన చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ పి. సి. కలెక్టరును ఆదేశించినట్లు తెలుస్తున్నది. కనుపూరుకాల్వకు వచ్చే రెండేళ్లలోకూడా తగిన నిధులు చేకూర్చి, త్వరగా పూర్తిచేయగలమనే ఆశాభావాన్ని శ్రీ పి. సి. వెలిబుచ్చారు. ఈ కాల్వస్కీముకు మొత్తం 90 లక్షల రూపాయలు ఖర్చుకాగలదట.

బియ్యం నిర్బంధాలు: పోలీస్ జోక్యం

బియ్యానికికాని, ధాన్యానికిగాని జిల్లాలో ఎలాంటి రవాణా నిర్బంధాలులేవు. కాని పోలీస్ మాత్రం ఎక్కడ బియ్యంమూటకనబడితే అక్కడపట్టుకొని, వారిని బెదిరించి ఆ బియ్యంలో తాముభాగంపంచుకోవటమో, లేక ఏదోకొంత ముట్టచెప్పుకొని వదలటమో జరుగుతున్నదని చాలారోజులనుండి వినబడుతున్నది. ఈ విషయాన్ని పత్రికలవారు చాలారోజులక్రితం ఎస్. పి. గారి దృష్టికి తెచ్చారుకూడా. కాని పోలీసువారి ఈ అనవసర అక్రమప్రమేయం అప్పటినుండి అట్లనే కొనసాగుతూవేవున్నదేమో, మొన్న మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారే ఇలాంటి సంఘటనను స్వయంగా చూచారు, మందలించారు.

శ్రీ పి. సి., మొన్న 23 తేది కావలి ట్రంకురోడ్డుతో పుయ్యాలకాల్వ సమీపానికి పోయేసరికి ట్రాఫిక్‌ను కంట్రోలు చేయవలసిన పోలీస్ కానిస్టేబిల్ ఆ పనిని త్రోంగలుదోలి, అదారిన ఎవరో సంచెడు బండిలో స్వంత వుపయోగానికి బియ్యం తీసుకపోతుండగా నిలేసి వారిని దబాయిస్తున్నదృశ్యం వారికంటబడగా, వెంటనే కారు ఆపి, అనవసరప్రమేయాన్ని కల్పించుకొని, వేధిస్తుండిన ఆ కానిస్టేబిల్‌ను మందలించిపోయారట. తర్వాత ఈ విషయాన్ని శ్రీ పి. సి. తనను కలుసుకున్న ఎస్. పి. గారి దృష్టికితెస్తూ, ఈ విధంగా పోలీస్ అనవసరజోక్యం కల్పించుకొని ప్రజలను బాధించడాన్ని మాన్పించవలసిందిగా కోరారు.

ఈవిధమైన పోలీస్ జోక్యం ఒక్క నెల్లూరు టవునులోనేకాదు; జిల్లావ్యాప్తంగా వున్నట్లున్నది. కనిగిరి తాలూకా నేరేడువల్లినుండి మరొకగ్రామానికి తీసుకపోతుండిన బియ్యాన్ని పోలీస్ పట్టుకున్నదని, ఆబియ్యం ఏమైనదీ తెలియలేదని మా కనిగిరి విలేఖరి వ్రాశారు (ఈ సంచికలోనే 'వర్తలు' చూడండి) ఎస్. పి. గారు ఇలాంటి ఫిర్యాదులకు ఆస్కారంలేకుండా చర్యలు తీసుకుంటారని ఆశిస్తాము.

సజ్జల బస్తాలలో బియ్యం మూటలు!

23 తేది మధ్యాహ్నం దాదాపు 200 సజ్జలబస్తాలమధ్య గుప్తపరచబడి మద్రాసు ప్రయాణానికిసిద్ధంగావుండిన మొలగొలుకు బియ్యంమూటలనునెల్లూరు గూడ్సుషెడ్‌లో డి. ఎస్. ఓ. గారు పట్టుకున్నారట. ఆ మొలగొలుకులు బియ్యం క్వాలిటీ చాలబాగున్నది. అది ఎవరిదైనదీ బయటపడలేదు. అంతా దొంగపేరుతో రవాణా ప్రయత్నం జరిగిందంటున్నారు.

గుర్రంవారి ఆంగ్లకావ్యం

గుర్రం సుబ్బరామయ్యగారి "Love's fulfilment" (ప్రేమసిద్ధి) అనే ఆంగ్ల ఖండకావ్య సంపుటాన్ని మొన్న వర్ధమాన సమాజం రీడింగురూములో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఆవిష్కరించారు.

66 ఏళ్ల వృద్ధాప్యంలో సుబ్బరామయ్యగారికి ఈ "ప్రేమసిద్ధి" యేమిటని ఆశ్చర్యం ప్రకటించే సాధారణంమాట ఏమిటిగాని, ఆ కావ్యసంపుటిలో చక్కటి, చిక్కటి కవిత్వధోరణులున్నాయి. డాక్టరు గోపాలరెడ్డిగారు తమ ప్రసంగంలో చెప్పినట్లు సింహపురి ప్రఖ్యాత పండిత ప్రకాండులు స్వర్గీయ వేదం వెంకటరాయశాస్త్రిగారి శిష్యప్రాయులు, అభిమానపాత్రులైన నేలటూరి రామదాసయ్యంగారు, గుర్రం సుబ్బరామయ్యగారలే నేడు సజీవ ప్రతినిధులైవున్నారు. రామదాసయ్యంగారు సంస్కృతాభిమానులైతే, గుర్రంవారు సంస్కృతాంగ్రాంధ్రాల్లలో సాధికారం కలిగినవారు. ఆ సాహిత్యవాతావరణమే కాకుండా రమణమహర్షిగారికిఅంతేవాసులై ఆ ఆధ్యాత్మిక చింతన ప్రభావముగా వారిలోవున్నందువల్ల వారి అపూర్వ భావసమ్మేళనంవారి గీతాల్లో వ్యక్తమవుతుందన్నారు శ్రీ గోపాలరెడ్డిగారు. ఆధ్యాత్మికపరమైన జీవునివేదన, సంవేదన, నివేదనే వారి 'ప్రేమసిద్ధి' గీతాల్లో సంకీర్ణంగా వినిపిస్తున్నది.

శ్రీ సుబ్బరామయ్యగారు ఈ గ్రంథాన్ని స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డిగారికి స్మృత్యంజలిగా అంకితమిచ్చారు. అంతేగాకుండా మొదటి ఎడిషన్ ప్రతుల సర్వహక్కులు వర్ధమానసమాజంవారికిచ్చారు. అంతేగాదు నిరుత్రోలు ప్రాంతాల్లో యీ పుస్తకం ప్రతులు అమ్ముడుపోగా వచ్చిన సొమ్ము షుమారు 50, 60 రూపాయలు వర్ధమానసమాజానికే సమర్పించారు. వర్ధమాన సమాజంవారుకూడా యీ పుస్తకానికి తగినరీతిన బహుళ ప్రచారం కల్గించి తద్వారా తమ సంస్థకు ఆర్థిక పటిష్టత చేకూర్చుకోవటం బాగుంటుంది. నెల్లూరు వి. ఆర్. కాలేజివారు, లోకల్‌లైబ్రరీ అథారిటీవారు యీ పుస్తకంప్రతులను విరివిగా కొనిపించి ప్రోత్సాహమివ్వడం ఎంతో బాగుంటుంది.

సాటిసభకు శ్రీ రేబాల లక్ష్మీనర్సారెడ్డి అధ్యక్షత వహించారు. వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డి వందన సమర్పణ చేస్తూ శ్రీ సుబ్బరామయ్యగారికి యీసంస్థ శాశ్వతంగా కృతజ్ఞమై వుంటుందన్నారు.

ఇన్సూరెన్సు ప్రదర్శనము

బహుశ ఇన్సూరెన్సు జాతీయం చేయబడినతర్వాత నెల్లూరులో యిలాంటి ప్రదర్శన యేర్పాటుకావడం యిదే ప్రప్రథమం అనుకొంటాను. 25 తేదినుంచి 5 రోజుల పాటు యేర్పాటైన యీ ప్రదర్శనను మొన్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభించారు.

పూర్వమెప్పుడో 1930 ప్రాంతాల్లో కావలి వి. ఆర్. కాలేజి మైదానంలో పట్టాభి సీతారామయ్యగారు, చెరుకువాడ నరసింహం పంతులుగారు సభజరిపి బీమా ఎందుకుచేయాలో అనే విషయంగురించి గంభీరంగా వుపన్యసించిన వుట్టాన్ని శ్రీ గోపాలరెడ్డి పేర్కొంటూ ఆ రోజుల్లో అట్టి అవసరంవుంటే, మరి యీ రోజుల్లో ఇన్సూరెన్సుఎందుకుచేయాలనేవిషయంలో యిప్పుడేమీ చెప్పలేదుగానీ, అయితే యేరకమైన ఇన్సూరెన్సుచేయాలి, ఎట్లాచేయాలి అనే విషయాలపై ప్రచారం జరగాల్సి వుందంటూ యీ ప్రదర్శన పాకరకంగా ఆ లోటు తీరుస్తుందన్నారు.

మొదటిరోజు సభకు రేబాల లక్ష్మీనర్సారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ వెన్నెలగంటి రాఘవయ్య మాట్లాడుతూ ఆ తొలిరోజుల్లో బీమా అంటే "మరణ పందు" అని ప్రజలు భయపడుతుండేవారని యిప్పుడు పరిస్థితులు చాలా మారాయని చెప్పారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. గుప్త కూడా వుపన్యసించారు. మద్రాసు డివిజనల్ మేనేజరు కె. ఎస్. రామమూర్తిగారు వందన సమర్పణం చెప్పారు. ప్రారంభంలో అడిషనల్‌జోనల్ మేనేజరు శ్రీ భాస్కరు స్వాగతంచెప్పారు.

ఇన్సూరెన్సు జాతీయమైన తరువాత వ్యాపారం బాగా అభివృద్ధి చెందినా, గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఇంకా ఇన్సూరెన్సు అనేపేరుసైతం వినని వారు ఎంతో మంది వున్నారు. వారిదాకా యీ బీమా సందేశం వినబడాలంటే ఇట్లాంటి ప్రదర్శనలు ఇంకా విరివిగాఏర్పాటుచేయాల్సిందే.

తర్వాత రోజుజరిగిన సభకు కలెక్టరు శ్రీ శ్యామలకుమార్ అధ్యక్షత వహించారు. ట్రెయినింగు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. కౌసల్య, నారసింహ ట్యుటోరియల్ కాలేజి నిర్వాహకులు శ్రీ సి. వి. యల్. నరసింహారావు వుపన్యసించారు. రెండురోజులూ వుపన్యాసాలతర్వాత ఇన్సూరెన్సును గూర్చి డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శన, వివిధ వినోద కార్యక్రమాలు యేర్పాటుచేయబడ్డవి.




5 తేది కస్తూరిదేవి విద్యాలయంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆవిష్కరణచేసిన స్వర్గీయ శ్రీమతి పొణకా కనకమ్మ, శ్రీ రేబాల పట్టాభిరామరెడ్డిగార్ల నిలువెత్తు చిత్రపటాలు

ఇంకా రేపు, యెల్లుండి 29 తేదిదాకా ప్రదర్శనలు జరుగుతాయి. కనుక అవి అయినదాకా మా వ్యాఖ్యానాన్ని రిజర్వు చేసుకొంటున్నాము.

చిన్నబజారులో దొంగల దాడి

గతవారంలో నెల్లూరు చిన్నబజారులో రాత్రిళ్లు వరుసగా యిందుమించు దినమ్మూ అంగళ్లలో దొంగలు జొరబడ్డారు.

మొదట జయలక్ష్మీ ఫ్యాన్సీస్టోరు దొడ్డికిటికీఅడ్డం పగలకొట్టి లోపలప్రవేశించి గల్లాపెట్టెలోవున్ననోట్లలో పనికిరానివి పారేసి షుమారు రూ 25 లు మాత్రం పనికివచ్చేనోట్లు తీసుకపోయారు.

తర్వాత బ్యాటీహోల్‌లో (గుర్మలంగడి) పైన పెంకులుదీసి, పెంటెలుకోసి లోపలకు దిగి, ఏమీదొక్కక వెళ్ళిపోయారు.

శ్రీరామా జనరల్‌స్టోర్సు వెంటిలేటరు ద్వారా లోపలదిగి షుమారు రూ 400 లు యెత్తుకపోయారు.

కాంతిస్టోర్సు వెంటిలేటరుద్వారా ప్రవేశించి పెంకులుదీసి లోపలదూరారు, ఏమీ దొరకలేదు.

శిఖరంవారివీధిలో సత్యం అనేవారి బంగారుఅంగడి తలుపుగొళ్ళెం పగులకొట్టి, లోపలప్రవేశించబోయేసమయానికి మూర్ఛ తరుముకున్నాడు, దొంగ పారిపోయాడు.

అశైడ్‌బైండర్సు పెంకులుపెరికి లోపల దిగారు. ఏమీపోలేదు.

మొత్తంమీద వారంరోజులు యీ దొంగతనాలవల్ల చిన్నబజారంతా గగ్గోలుపుట్టిపోయింది.

క్రికెట్ టోర్నమెంట్సు

ఆంధ్రరాష్ట్ర క్రికెట్ అసోసియేషను జరుపుతున్న అంతర్మండల క్రికెట్ పోటీలలో నెల్లూరు, అనంతపూర్ జిల్లాలకు మధ్య అనంతపూర్ సంజీవరెడ్డి స్టేడియంలో 22తేది మ్యాచ్‌జరిగింది. అందులో నెల్లూరుజిల్లా జట్టు ఆరు వికెట్లతో విజయాన్ని సాధించింది. దీని తర్వాత మ్యాచ్ నెల్లూరు జట్టుకు, గుంటూరు – కృష్ణ జట్ల మధ్య గెలుపొందిన జట్టుకు డిసెంబరులో నెల్లూరులోనే జరుగుతుందట. నెల్లూరుజిల్లా జట్టుకు శ్రీ టి. వి. రమణ కెప్టెన్, శ్రీ ప్రభాకరరెడ్డి వైస్ కెప్టెన్.

ఇందిరాదేవి – రాజన్

నెల్లూరు పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ సిహెచ్. జగన్మోహనరావుగారి కుమార్తె, విద్యావతి సౌభాగ్యవతి ఇందిరాదేవి బి. ఎ. కి; దడంవాస్తవ్యులు శ్రీ ఎం. ఎర్రయ్యశెట్టిగారి కుమారుడు డాక్టరు ఎం. ఎస్. రాజన్ ఎం. బి., బి. ఎస్.కు 23 తేది వుదయం దర్గామిట్టలోని రమ్యమైన సూపరింటెండింగు ఇంజనీరు బంగళాలో వివాహం వైశ్యసాంప్రదాయానుబద్ధంగా, చక్కగా జరిగింది.

మంత్రి శ్రీ పి. సి. తదితర అధికార, అనధికార, పి. డబ్ల్యు. డి. ఆశ్రిత అహూత జనంతో విశాలమైన కళ్యాణ పందిరి కోలాహలంగా కళకళలాడింది. నెల్లూరు పెద్దరెడ్ల పెళ్ళిళ్ళకంటే మాట, మర్యాద, విచారణ చక్కగావుండినవి.

వధూవరు లిరువురూ విద్యావంతులైన కారణంగా, వివాహంలో సహజంగా కనపడే సిగ్గు, బిడియంలాంటి బూజుపట్టిన నడకు కనుపించలేదు. జగన్మోహనరావుగారికి మంచి అల్లుడుదొరికితే; ఎర్రయ్యశెట్టి బంగారంలాంటి కోడల్ని పొందారు.

సానుభూతి

ముదివర్తిపాలెంవాసి శ్రీ చలంచర్ల

—కొరకు 7 వ పేజీలో

మరో గొప్ప అవకాశము! ★ గొప్ప బహుమతులు!!

మన్సాస్ రాఫిల్ డ్రా తేది : 20-12-64

ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ సంఘం ఆధ్వర్యముక్రింద – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే అధికార మియ్యబడినది.

టిక్కెట్టు చందా రూ. 1/- :: 18 టిక్కెట్లు రూ. 12/- లు.

రూ. 1,15,000/- లు మొదట కనీసము రూ. 20/- లు వరకు వివిధ తరగతుల బహుమతుల అవకాశములు గలవు.

టిక్కెట్లు పొందుటకు 8-12-64 వరకు పొడిగించబడినది.

ఆథరైజ్డు - డిస్ట్రిబ్యూటరు - Code No. 80.

N. V. ఆచారి – "శ్రీనివాస్‌టూన్స్"

టౌనుహాలుఎదుట - ట్రంకురోడ్డు - నెల్లూరు [A. P.]

మా కార్యాలయం టౌనుహాలు దక్షిణద్వారము ఎదుటగలదని గుర్తించగలరు

నెల్లూరు మునిసిపాలిటీ టెండరు నోటీసు

1964-65-వ సంవత్సరమునకు మునిసిపల్ సిబ్బందికి దుస్తులు సప్లయి చేయుటకు గాను, యీ క్రింద కనబరచిన చేనేతగుడ్డలు సప్లయిచేయుటకుగాను 7-12-64 తేదిన సాయంత్రం 4 గంటలలోగా నెల్లూరు మున్సిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచేత స్వీకరించబడును. టెండరు దరావత్తు రూ. 100/- లు మున్సిపల్ ఖజానాలో చెల్లించినవారే టెండరు పెట్టుకొనుటకు అర్హులు.

కావలసిన బట్టల వివరములు (షుమారు)

(1)	40X45 కౌంట్లుగల 7 గజముల రంగుచీరలు (గ్యారంటీ కలరు)	140 చీరెలు.
(2)	40X45 కౌంట్లుగల 7 గజముల తెల్లచీరలు	16 చీరలు.
(3)	రవిక గుడ్డలు: ఒక్కొక్కముక్క 3/4 మీటరు వంతున గ్యారంటీ రంగు గలిగిన డిజైన్లలో గాని లేక సాదారంగులోగాని	156 ముక్కలు (లేక) 117 మీటర్లు.
(4)	చేనేత ఖాకీమ్యాడ్ని (గ్యారంటీ రంగు)	1500 మీటర్లు.
(5)	చేనేత ఖాకీడ్రిల్లు (గ్యారంటీ రంగు)	2000 మీటర్లు.
(6)	చేనేత తెలుపు మ్యాడీ	165 మీటర్లు.
(7)	చేనేత తెలుపు డ్రిల్లు	235 మీటర్లు.

—జి. నరసింహస్వామి,

స్పెషల్ ఆఫీసరు మరియు మున్సిపల్ కమీషనరు, నెల్లూరు.

పాఠ్యపుస్తకాల కార్పొరేషన్

[రాజధాని వార్తలు—కొరవ]

ఇటు కొంతమంది మంత్రులయొక్క అండ దండలు సమృద్ధిగా వున్నాయి. ఒక వర్గానికి కొన్నులగడ్డ రాధాకృష్ణారెడ్డి, ఇంకో వర్గానికి గోవర్ధనరెడ్డిగారలు ముఖానాయకులుగా మొన్న హైదరాబాద్‌లో సాక్షాత్తు గాంధీ భవనం ఆవరణలో తమ బలప్రదర్శనలు చేసుకొని అల్లరిపాలయ్యారు.

గోవర్ధనరెడ్డిగారి వర్గం అసలు యూత్ కాంగ్రెస్ సమావేశం యిప్పుడు జరగడం లేదని ఆఫీసు రూము తాళం వేసుకొని వెళ్లిపోయారు. రాధాకృష్ణరెడ్డి వర్గం (అధిక సంఖ్యాకులు వీరి వర్గానిదే నని కొందరి అంచనా) వారు గాంధీ భవనం వరండాలో సమావేశమై గోవర్ధనరెడ్డిని మేము డిస్మిస్ చేశామంటూ ఒక తీర్మానం చేసుకున్నారు. ఇట్లా రాష్ట్రయూత్ కాంగ్రెస్‌ను రెండు కార్యవర్గాలు పరిపాలించడానికి సన్నాహాలు చేసుకొంటున్నారు. రేపు అసలు ఎన్నికల్లో మరింత రగడరేగవచ్చు. అయితే యింతకూ యింత బాహాబాహీగా వెల్లడైన యూత్ కాంగ్రెస్ ముఠాలవెనుక సంకీర్ణంగా మంత్రివర్గ ముఠా రాజకీయాలు రంగంలోకి కాస్త తొంగిచూడడం వొక గమనార్హమైన పరిణామం.

* * *

శాసనసభ సమావేశమవుతున్నదంటే సహజంగా అన్నిరకాలవారిలోను కాస్త హంగామా, సందడీ ద్యోతకమవుతుంటాయి. ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశం మొన్న 25 తేది మధ్యాహ్నం ప్రారంభమైంది. ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాల కార్పొరేషన్ నిర్మాణం మొదలైన కొన్ని బిల్లులపై ప్రతిపక్షాలు వేడి వేడి చర్చలే లేవనెత్తాయి.

ఈ శాసనసభ సమావేశంలో ముందుగా చెప్పుకోదగిన అంశం—రాష్ట్ర విద్యాశాఖమంత్రి హాజరుకావడం. శ్రీ రాజు కూర్చోడానికి ముఖ్యమంత్రి స్థానంప్రక్కనే ప్రత్యేకాసనం వేయించారు. శ్రీ రాజు త్వరలోనే పూర్తిగా కోలుకొని ఆరోగ్యవంతులు అవుతారనే ఆశాభావాన్ని స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించినపుడు సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు. తమ కృతజ్ఞతను సభ్యులకు తెలియజేస్తున్నట్లుగా శ్రీ రాజు రెండుచేతులెత్తి నమస్కరించారు. ఉన్నంతలో కాస్త యువజనసభలిగి, సంస్కారవంతమైన పరిపాలన ప్రసాదించగలుగుతున్నారని పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటుండిన శ్రీ రాజు ఆకస్మికంగా గత మేనెలలో ప్రమాదానికిగురై యింత దీర్ఘకాలంపాటు అస్వస్థులై యిప్పుడు బాగా కోలుకొని శాసనసభకు తిరిగి హాజరు కాగలిగారంటే హర్షదాయకమైనది.

* * *

ఆ తర్వాత చెప్పుకోదగిన అంశం ప్రతిపక్ష స్థానాల్లో కనబడుతున్న మరోముఖ్యమైనమార్పు. శాసనసభ కమ్యూనిస్టు వర్గం నాయకుడుగా శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య రాజీనామాచేయడం, వారిస్థానే శ్రీ టి. నాగిరెడ్డి యెన్నికకావడం జరిగింది. శ్రీ సుందరయ్య యీ నెలాఖరుదాక రాజధానిలోవుండి ఆ తర్వాత ఢిల్లీకి మకాం మారుస్తారు. ఆయనిప్పుడు అఖిలభారత లెఫ్టిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గదా! అంటే క్రమంగా ఆంధ్రశాసనసభ కార్యకలాపాల్లో ఇక సుందరయ్యగారి ప్రమేయం తగ్గుముఖం పట్టుంది. ఢిల్లీకార్యకలాపాల్లో ఆయనపాత్ర యేరూపం తీసుకుంటుందో చెప్పలేముగాని ఈలోపు శాసనసభ వర్గంలో మాత్రం తప్పక కనబడి తీరుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 6 సంవత్సరాల్క్రితం పాఠ్యపుస్తకాల ప్రెస్ వొకదానిని విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థాపించారు. జాతీయంచేసిన పాఠ్యపుస్తకాల ముద్రణ, ప్రచురణ యిక్కడినుంచే జరిగేది. ఇప్పుడు యీ పాఠ్యపుస్తకాలకు సంబంధించిన సర్వ వ్యవహారాలు చూసేందుకు స్వతంత్ర ప్రతిపత్తికలిగిన పాఠ్యపుస్తకాల కార్పొరేషన్ వొకదానిని యేర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ కార్పొరేషన్ పాలక వర్గకమిటీ సభ్యులుగా 11 మంది వుంటారు. ప్రభుత్వంచేత నామినేట్ చేయబడిన ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టరుకాక ముగ్గురు ప్రభుత్వవున్నతాధికారులు, మూడు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు; ప్రభుత్వంచే నామినేట్ చేయబడే యిద్దరువిద్యావేత్తలు, వొక పారిశ్రామికవేత్త వుంటారని ముఖ్యమంత్రి తరఫున న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నర్సింహారావు యీ బిల్లును శాసనసభలో ప్రవేశపెడ్తూ చెప్పారు.

ప్రతిపక్షసభ్యులు దీనిపై విమర్శల వర్షం కురిపించక తప్పలేదు. దీని పాలకవర్గ నిర్మాణం, ఆడిటర్ల నియామకం, అసెంబ్లీకికాకుండా ప్రభుత్వానికి యీ కార్పొరేషన్ సాంవత్సరిక నివేదిక సమర్పించేటట్లు వీలుకల్పించడం, ప్రభుత్వ అధికారులు, నామినేటడ్ సభ్యుల ప్రాబల్యం మొదలైన విషయాలపై ప్రతిపక్షనాయకులు తీవ్రమైన విమర్శవర్షం కురిపించారు. ఓడిపోయిన, వయస్సుమళ్లిన కాంగ్రెస్ వాదులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే యిలాంటి కార్పొరేషన్లు కేంద్రాలుగా మారాయని, ఈ ధోరణివల్ల జాతీయం ఎందుకు చేయబడ్డదో ఆ ప్రధాన వుద్దేశ్యాలు వమ్మైఅయిపోతున్నాయని వాపోయారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు. తీవ్రంగా జరిగిన చర్చఅనంతరం యీ బిల్లును ప్రాంతీయ సంఘానికి నివేదిస్తూ తీర్మానించబడింది.

* * *

ప్రస్తుతం మనరాష్ట్రంలో 2½ లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వకు వీలైన గిడ్డంగులున్నాయి. ఇవిగాక యింకా 3 లక్షల 25 వేల టన్నుల ఆహారధాన్యాలను నిల్వచేయడానికి వీలుగా మరో 12 పెద్ద గిడ్డంగులు నిర్మించాలని ఆంధ్రమంత్రివర్గ మండలి సమావేశంలో నిర్ణయించబడింది. ఈ గిడ్డంగుల నిర్మాణానికి అయ్యే 3 కోట్ల ఖర్చును కేంద్రప్రభుత్వం భరిస్తుందట. వీటిలో వొకగిడ్డంగిని నెల్లూరుజిల్లా కొడవలూరు దగ్గర నిర్మించడానికి యెన్నిక చేశారు. 1965 జూన్ నాటికల్లా వీటి నిర్మాణం పూర్తికావాలట. ఆయా జిల్లాకలెక్టర్లు అనుకూలమైన స్థలాలను ఎన్నికచేయగలరని తెలుస్తున్నది.

—— మా. రా. వ.

నియోజకవర్గాలు

(మొదటి పేజీ కొరవ)

పొదు, ఓ. గూడు పాడు, అంబాపురం మినహా మిగిలిన నెల్లూరు తాలూకా.

గూడూరు: వెల్లనిరిఫిర్కా మినహా గూడూరుతాలూకా.

సూళ్లూరు పేట (హరిజన): సూళ్ళూరుపేటతాలూకా, వెల్లనిరిఫిర్కా.

వెంకటగిరి (హరిజన): వెంకటగిరితాలూకా, సైదాపురంఫిర్కా.

* * *

ఇందులో పొదిలి, కొండపి, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాలకు సంబంధించి కొన్నిసవరణలు ప్రతిపాదించబడినట్లు తెలుస్తున్నది.

పొదిలినుండి తిమ్మారెడ్డిపల్లె ఫిర్కాను తీసివేసి పెదఅలవలపాడును కలపమని; కొండపిలో పెదఅలవలపాడునుకాకుండా పొట్లగూడూరును కలపమని; కోవూరును గిరిజనస్థానంకాకుండా సాధారణస్థానాన్ని చేయమని; సర్వేపల్లిని హరిజనసీటుగా కాకుండా జనరల్‌సీటుగా చేయమని; వెంకటగిరిని హరిజనస్థానంగాకాకుండా సాధారణస్థానంచేయమని వరుసగా కాటూరు నారాయణస్వామి, చెంచురామానాయుడు, స్వర్ణ వేమయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి, వెంకటగిరి యువరాజాలు సూచనలుచేసి, 23 తేది తిరుపతికిపోయి తమ సూచనలు సమర్థించుకుంటూ వాదించినట్లు తెలుస్తున్నది.

సర్వేపల్లిని జనరల్‌స్థానం చేయవలసిందిగా వెంకటాచలం సమితికూడా తీర్మానించిందట. అట్లనే వెంకటగిరిని జనరల్ సీటు గావించవలసిందిగా వెంకటగిరి సమితి తీర్మానించిందట. వెంకటగిరినుండి అరవై డెబ్బయి మంది పంచాయతీ అధ్యక్షులు తదితర ముఖ్యులుపోయి నియోజకవర్గ నిర్ణాయకసంఘాన్ని కలుసుకొని విజ్ఞప్తి చేశారట. జనాభారీత్యాచూస్తే వెంకటగిరి సాధారణస్థానానికి అర్హమని తెలుస్తున్నది.



ఈ చిత్రంలో ఎడమవైపున వున్నవారు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ క్రొత్త జనరల్ మేనేజరు శ్రీ కె. రామదాస్ నాయక్ ఎం.ఏ., కుడివైపు వున్నవారు జనరల్ మేనేజరుగా వుద్యోగవిరమణచేసిన శ్రీ కె. యస్. షినాయ్. 7 సంవత్సరాలక్రితం నెల్లూరులో యీ బ్యాంకి ప్రారంభమైనపుడు యీ ఇరువురూ నెల్లూరు వచ్చారు.

పార్లమెంటు స్థానాలు

పార్లమెంటుకు సంబంధించి నియోజకవర్గనిర్ణాయకసంఘం ఈ ప్రతిపాదనలు చేసింది.

కావలి(జనరల్): దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరు, కొండపి, కావలి శాసనసభ నియోజకవర్గాలు.

నెల్లూరు (హరిజన): అల్లూరు, కోవూరు, ఆత్మకూరు, రాపూరు, నెల్లూరు, సర్వేపల్లి, గూడూరు శాసనసభ నియోజకవర్గాలు.

పూర్వం మార్కాపురంలోవుండిన దర్శి, పొదిలి, కనిగిరి ఇప్పుడు కావలికి చేర్చబడగా; ప్రస్తుతం నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలోవున్న సూళ్లూరుపేట, వెంకటగిరి తిరుపతి (హరిజన) పార్లమెంటు నియోజకవర్గంలో కలపబడినవి.

పార్లమెంటు నియోజకవర్గ ప్రతిపాదనలపై ఆక్షేపణలేమైనా చేయబడినవో లేదో తెలియదు.

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

పరిశీలక బృందంవారికి దీనిని నివేదించడం తప్ప మరేమీ జరిగినట్లులేదు.

* * *

బొంబాయిలో జరుగబోయే క్రైస్తవ మహాసభల్లో పాల్గొనేందుకువచ్చే పోప్‌పాల్‌ను డిసెంబరు 2 తేదిన ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకొంటారు. ప్రధాని అరోజు రాత్రే లండన్‌కు బయలుదేరివెళ్తారు. పోప్ రావడదనీ, వచ్చినా మనవాళ్లు కలుసుకోకూడదనీ హిందూమహాసభవారు మతమౌఢ్యంగా వ్యతిరేకించడం శోచనీయం గానేవుంది. మతంపేరుతో వాళ్ళు యెన్నో మానవకారుణ్య కార్యాలు చేస్తున్నారు. హాస్పిటళ్ళు, విద్యాలయాలు యింకా యెన్నో నిర్వహిస్తున్నారు. మన మతసంబంధమైన దేవాలయాలు, మఠాలకు సంబంధించిన ఆస్తులు, నిధులవరంగా జరుగుతున్న దుర్వ్యయం మాన్పించి యిట్లాంటిపనులు చేయించే కార్యక్రమాన్ని చేపడితే యెంతో బాగుంటుంది, యీ గొడవలు లేవనెత్తే దానికన్న.

* * *

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైనారు. ప్రధానన్యాయమూర్తి పదవి స్వీకారమైనమరుసటిదినమే మద్రాసురాష్ట్ర తాత్కాలిక గవర్నరు శ్రీ జయచామరాజవడయార్ విదేశపర్యటనకై వెడుతున్నాడు గనుక చంద్రారెడ్డిగారు తాత్కాలిక గవర్నరుగా నియామకం కావల్సివచ్చింది. శ్రీ జయచామరాజవడయార్ మళ్లీ స్వదేశం తిరిగివచ్చేంతవరకు, అంటే రెండుమూడు మాసాలవరకు మద్రాసు గవర్నరుగా శ్రీ చంద్రారెడ్డి వ్యవహరిస్తారు. అంతదాక శ్రీ యం. అనంతనారాయణన్ మద్రాసు హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు. శ్రీ చంద్రారెడ్డి స్థానే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతాత్కాలిక ప్రధానన్యాయమూర్తిగా శ్రీ సత్యనారాయణరాజు నియమితులయ్యారు.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ కొరవ)

రాఘవరెడ్డిగారి ధర్మపత్ని శ్రీమతి పుష్పవేణమ్మ 9 తేది అకాలమరణానికి గురియయ్యారట.

జీవితభాగస్వామిని కోల్పోవడం, జీవితం ఎడారికావడమే. పత్ని వియోగాన్ని పొందిన శ్రీ రాఘవరెడ్డికి మా సానుభూతి.

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్టపైన	1-0 అ.
సంగం ఆనకట్టపైన	2-0 అ.
నెల్లూరు చెరువు	16.2 అ.
కలిగిరి రిజర్వాయరు	20.7 అ.
సర్వేపల్లి చెరువు	10.6 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8½ క్వి (పుట్టి)	405-00
టి. కె. ఎం.	340-00
తెల్లకేసర్లు	340-00
ఎర్రకేసర్లు	320-00
ఈశ్వర్లు	300-00
రాగులు	560-00
జొన్నలు, సజ్జలు	800-00
ఉలవలు 42 కి. (తూ. 1-8)	32-00
పిల్లిపెసలు ,,	30-00
పచ్చపెసలు ,,	40-00
నల్లపెసలు	50-00

ద్వారం నాయుడు

(మొదటి పేజీ కొరవ)

రాగాలకు ఆయన పెట్టినపేరు. సముఖంలో కూర్చొని, వారి సోలో కచ్చేరీలు వినే భాగ్యానికి మనమిక నోచుకోలేదు. కాని, టేపులలో, రికార్డులలో ఆయన మిగిల్చి వెళ్లిన అమూల్యమైన సంగీతసంపద దేశంలో యెంతోవుంది. చెల్లాచెదరుగా వున్న నాయుడుగారికృతులను సేకరించి ఈకకాలంపదసుతరతరాల తెలుగుప్రజలు తనివితీర ఆస్వాదించగలిగేటట్లు జాతీయ నిక్షేపంగా భద్రపర్చడం మనప్రభుత్వం లేదా సంగీతఅకాడమీ నిర్వహించాల్సిన కర్తవ్యం. నాయుడుగారికి భార్య, ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలున్నారు.

—— (సంగీతప్రియ)

చలికాలానికి

ఉలన్

* స్వెట్టర్లు -
* మప్లర్లు -
* బేబీసూట్లు -
* టోపీలు -

*

సిటీడ్రెస్‌హోం

ట్రంకురోడ్డు

నెల్లూరు

ఫోన్ : 444

దోసు డి॥ ము॥ కోర్టులో

S.C. 178 of 63 E.P. 202 of 64

బి. మద్దులేటి రాజా —వాది.

పెద్ద చిన్నక్క వగైరా —ప్రతివాద్లు.

ప్రతివాద్లు తాలూకు రామకృష్ణాపురం గ్రామంలోని (1)స. నెం. 744, 764 పై 9-68; (2)స. నెం. 128 పై 3-50 భూములను కోర్టులో 28-1-65 తేది వేలంవేయుదురు. కావలసినవారు సవాలు చేయవచ్చును.

—యస్. కృష్ణమాచార్యులు, వాది అడ్వకేటు.

In the court of the Estates Abolition Tribunal (District Judge) NELLORE.

T. O. P. No. 6 of 1964

యినవాక శేషారెడ్డి —పిటీషనరు.

State of Andhra Pradesh represented by the District Collector, Nellore,

—రెస్పాండెంటు.

ఈ నోటీసు మూలకముగా తెలియచేయడమేమనగా యీ నెంబరు పిటీషనరు వెంకటగిరి తా॥ మానిగదారివారి కంద్రిగ ఎస్టేటులో హక్కు recognise చేసి కోర్టులో డిపాజిట్టులోయుండే Final Compensation, Dificit Interim Payments యిప్పించవలసినదిగా కోరి పిటీషను దాఖలు చేసుకొన్నందులకు నోటీసు నిమిత్తం 7-12-64 తేది వాయిదా వేయబడియున్నది. కావున ఆక్షేపణలున్న వారు ఆనాడు పగలు 10 గంటకు కోర్టులో ఖుద్దునగాని, వకీలుద్వారాగాని హాజరయి యేదైన ఆక్షేపణలున్నయెడల తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

—బి. సుందరరామిరెడ్డి, పిటీషనరు అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10–00
6 నెలలకు „ 6–00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

గుత్తి డి॥ ము॥ కోర్టులో

Dhone D.M.C. O.S. 151 of 63.

E. P. No. 279 of 1964

కాసా లింగమూర్తి —వాది.

హెతారు శేషనగౌడు — ప్రతివాది.

వేలంనోటీసు:- ప్రతివాదియొక్క గుత్తి తాలూకా, కొనకొండ్ల గ్రామములో వుండే భూములు వాది వేలమునకు కోరియున్నాడు. ప్రతివాది యొక్క గుత్తి తాలూకా, కొనకొండ్ల గ్రామములోయుండే భూములు పై కోర్టువారు 2–12–64 తేదిన బహిరంగ వేలము వేయుదురు. కావలసినవారు పై తేదిన పై కోర్టుకు హాజరై వేలములో కొనవచ్చునని అందరికి ఇందుమూలకముగా తెలుపడమైనది.

—ఎ. శేషగిరిరావు - వాదివకీలు.

అనంతపురం సబార్డినేట్ జడ్జిగారికోర్టులో

ఇన్సాల్వెన్సి పిటిషన్ నెం. 41/1964 రు. కట్టా రామన్నగారి కిష్టయ్య - హిందూపురం —వాది-(కెడిటారు.)

(1) బాకల గిరియప్ప (2) కొటిపి నరసప్ప (3) గోళ్ళాపురం నరసప్ప, 1 to 3 సాకిన్ - కోడిపల్లిగ్రామం - హిందూపురం తాలూకా ... —ప్రతివాదులు.

పై నెంబరులో 1-వప్రతివాదిని ఇన్సాల్వెంటుగా తీర్మానించి 2, 3 ప్రతివాదుల పేరట అతడు నామకార్థముగా విక్రయము చేసిన ఆస్తులను అఫిషియల్ రిసీవరు స్వాధీనపరచుకొను వాది కోరియున్నాడు. ప్రతివాదులున్ను - ఇతరులున్ను 21-12-64 తేదిన పగలు 10 గంటలకు పైకోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు దాఖలుచేయ నంతట ఆర్జీ ఎక్సుపార్టీగాతీర్మానింపబడును.

—ఎం. వి. కె. గుప్తా-వాదిఅడ్వకేటు

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

Sc. 99 of 62. E. P. 118 of 64.

కల్లమడి కేశన్న —పిటిషనరు-డి. హో.

మలగవల్లి చిన్ననుంకిరెడ్డి వగైరాలు —రెస్పాండెంట్లు-జె. డెట్టరు.

ఇందుమూలకముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా:- పై కోర్టువారు దిగువ షెడ్యూలులో కన్పరచిన స్థావరాస్తిని 11-12-64 తేదిన పగలు 11 గంటలకు బహిరంగముగా వేలము వేయుదున్నారు. సర్కారు వారి రూ. 200/- లు. కొనదలచినవారు పై కోర్టు నిబంధనలకు లోబడి సవాలు చేయవచ్చును.

— షెడ్యూలు —

అనంతపురం రి. డి. అనంతపురం సబ్ రి. డి. కు చేరిన కల్లమడి మజరా, పికుల నాగాయపల్లె గ్రామంలోని యింటికి చెక్కుబంది వగైరా వివరములు:- పంచాయితీ వార్డు నెం. 2 డు డోర్ నెం. 81 దు॥ [తూ] మలగవల్లి బాలెన్న యిల్లు [ప] పొట్టరెడ్డిగారి సంజీవరెడ్డి యిల్లు [ఉ] రస్తా [ద] మలగవల్లి నల్లమ్మ యిల్లు. [తూ-ప] 15 అడుగులు [ఉ-ద] 18 అడుగులు.

—టి. వెంకటేశ్వర్-డి హో. వకీలు.

జమ్మివారి లివర్‌క్యూర్

బిడ్డలయొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

వారం.. వారం..

(3 వ పేజీ తరువాయి)

పద్ధతిలో తమ స్వేచ్ఛ ఏమవుతుందో గమనించుకుంటే వారికైనా మంచిదే.

' ' '

ఇంతకూ, మన జాతీయార్థికపరిస్థితిని గురించి ప్రతిపక్షాల అభిప్రాయమేమిటో తెలుసుకుందామా? ఈ పక్షాలలో, కాంగ్రెస్‌మహాసంస్థయొక్క మూడు ముఖ్యాంశాలతో (సోషలిజం — ప్లానింగ్ – డెమోక్రసీ) అంగీకరించని పక్షం యేమంటున్నదో తెలుసుకుంటే, మిగిలినవారి అంతర్యము తెలిసిపోతుంది. ఇక వినండి.

ఆర్గనైజర్ (ప్రత్యేక పారిశ్రామిక, వాణిజ్యసంచిక, తే 13-4-64 ది) ఉవాచ: "పురోగమనం. మన దేశంలో మనం పూర్చుని, మన దారిద్ర్యం, మన నిరక్షరాస్యత, మనయిదీ, మనఅదీ అని వాపోతున్నాము. కాని, దుర్బారా మనం చూసుకుంటే, ఇతర వృద్ధికిరావలసినదేశాల పరిస్థితితో మనపరిస్థితిని పోల్చిచూస్తే, అంత అధ్వాన్నంగా మనవ్యవహారంలేదని మనం భావించి, అందుకై మనం కృతజ్ఞులమై వుంటాము. ఈ అభివృద్ధి మనకు తృప్తికరమనికాదు; కాని, నిరాశావాదానికి తావులేదని మనవి. దేశం పైకిపోతున్నది (క్రిందిగీత దే. ద్రి. పెట్టినది). జాతీయ జీవనంలో పొంగువచ్చింది. క్రాక్రమేపీ స్థితిగతులు మరింత మెరుగవుతవి."

ఇంకా వినండి: "భారతదేశం స్వతంత్రమైనపుడు, అనేకమంది మన భవిష్యత్తునుగూర్చి భయపడ్డారు. దేశం చీలింది. కోటిమంది తమ అవాసాలనుండి తరిమివేయబడినారు. ఆర్థికవిధానం భంగపడింది. మిగులు గోధుమ, మిగులు ప్రత్తి, మిగులు జనుము ఉత్పత్తిజేసే ప్రాంతాలు మనకు లేకుండాపోయినవి. ఇది గొప్ప విషమసమస్యగా పరిణమించినది. దానిని యెదుర్కొన్నాం, ధైర్యంతోపోరి, కొంతవరకు విజయం సాధించినాము. అనేక సంవత్సరాలుగా మనం అదనంగా వస్తువులను వుత్పత్తిజేసినాము, సేవలను పొందినాము. తేయాకు, జనుము, సూనెవిత్తనాలు, వస్త్రం వగైరాలను యెగుమతిజేసినాము. సైకిళ్లను, పంకాలను, కుట్టుమిషన్లనుకూడా పైకి పంపించాము. పశ్చిమయూరప్‌లోసైతం ఇందులో కొన్ని సరుకులు మార్కెట్లను పొందినవి".

ఇంకా వింటారా?; "ప్రత్యక్షముగా ప్రస్తుతం మనం మన రైలింజన్లను, మోటారుకార్లను, కొన్నిఓడలను, విమానాలను తయారుచేసుకుంటున్నాము. ఇది ప్రారంభదశ అయినా, ఈ రంగాలలో మన భవిష్యత్తు ఉజ్జ్వలమైనది. కొరత ఉన్నది, అధికధరలున్నవి, నిరుద్యోగమున్నది, దుశ్చేష్టలున్నవి. ఇవి గలవనే జాగృతి వున్నందున, వీటిని అధిగమించే శక్తిని పొందెదము. ఇంతలోగా మనము సమ్యక్‌దృష్టితో ఈ సమస్యలను పరిశీలించవలెను. ధరలధికమే కాని ఆదాయాలూ యెక్కువగానేవున్నవి. నిరుద్యోగమెక్కువ. కాని మునుపటి కంటె ఇంతకంటె యెక్కువ. మనకు తెలిసినంతలో ఈనాడు ప్రజలు అన్న వస్త్రాలకు గృహవసతులకు అనుభవించే సౌకర్యాలు మునుపెన్నడూ కలిగివుండలేదు. ఇది పెద్ద గంతు కాకపోవచ్చును (ఎంత పెద్ద గంతులో అంత పెద్ద పతనంకూడా వుంటుందని మరువరాదు). కాని. ఇది ముందుకొక అడుగు, నిస్సంశయంగా. అంతేగాక, అధికధరలు, అధికలాభాలు, అధికమైన పొదుపు, అధికమైన పెట్టుబళ్ళరూపంలో సమాజానికి తిరిగి రాగలవు. (పెద్ద అక్షరాలు దే. ద్రి. పెట్టినవి.)

ఇంకా ఆసంపాదకీయంలో ఈ ధోరణిలోనే వాల్రాశారు. ప్రగతికి యెంతో అవకాశమున్నదనీ, వర్తమాన పరిస్థితి అందుకు దోహదకారియనీ అందులో చాటి చెప్పినారు.

కాంగ్రెస్ ప్రభుత్వపు అంశతయంపై విశ్వాసంలోనివారి అభిప్రాయమదైతే, విశ్వాసం వున్నవారి అభిప్రాయమెట్లుండవలెను? అందువలన ఈ సంకటసమయంలో శాస్త్రిప్రభుత్వానికి సాయపడడమే వారి కర్తవ్యం.

' ' '

శాస్త్రిప్రభుత్వం తలపెట్టిన పెద్దకార్యక్రమాలలో ఫుడ్ కార్పొరేషన్ ఒకటని చదువరులు తెలుసుకునివున్నారు. దీనికి స్వతు, లోగడ విరోధించిన సర్వోదయ నాయకుని ఆశీర్వాదం లభ్యంకాగలదా? ఆయనగావించిన కొహిమా ప్రకటనలోని (తే 12-11-64 ది) యీ వాక్యావళిని గమనించండి: "వ్యాపారులు ప్రభుత్వం తమ్ము విశ్వసించదనీ, తమ సహకారాన్ని అర్థించదనీ గొణుగుతున్నారు. ఇది నిజం కాదు. తనయింటినిలాను వ్యాపారమండలి చక్కబెట్టుకోలేక ప్రభుత్వ శిక్షలు వనికి రావనిఅంటేచెల్లదు. కలకత్తాలో పిండి మరలవారు మణుగు 14 రూపాయల చొప్పున గోధుమలుకొని, పిండిని మణుగు 40 రూపాయలకమ్మినారు. 20 మంది మిల్లర్లకు కొలదివారాలలో నాలుగుకోట్ల రూపాయలసొమ్మయినది. ప్రజలకు తిండి నిరాకరించి, ఇవని జరిగినది. ఇట్టిదోషులను తీవ్రమైనశిక్షలకు లోనుజేయవలెనని గగ్గోలుపడితే తప్పా? దీనిని సవరించడానికి వ్యాపారమండలి ప్రముఖులెవరూ పూనుకోకపోవడం శోచనీయం, విషాదకరం."

వ్యాపారుల దోషానికి ఈ నాయకుని విరుగుడు యేమిటిది? రాజాజీవంటివారు సకారాత్మకంగా ప్రభుత్వచర్యలను విమర్శించేబదులు వ్యాపారులకు నీతి నేర్పవలెనట. వ్యాపారులే స్వయంగా బుద్ధిమంతులు కావలెనట; అందుకై గట్టిప్రయత్నం చేయవలెనట్లు చేయకుంటే చెడిపోయెదరట.

రాజకీయ, సామాజిక కార్యకర్తలంతా వ్యాపారమండలిని సంస్కరించబూనవలెనట. ఐతే, ఇందులో ప్రధానంగా ముందుకురావలసినవారు వ్యాపారులేనట.

చెరుకా, బెల్లము పెట్టుమన్న పెట్టునేమో తెలియదు.

' ' '

వక్రభాష్యకారియైన యీ సర్వోదయ నాయకుడు ఏ కొహిమానగరంనుంచి పై ప్రకటన గావించెనో, ఆ కొహిమా గతి యేమి? తిరుగుబాటుదారులైనవారు, యీ నాయకునివంటి శాంతిదూతల అలుసు చూసుకుని, మరింత తిక్క తిక్కగా ప్రవర్తించకపోయేసరికి, 'స్వతంత్ర నాగా రాజ్యప్రస్తావన లేనేలేదు. భారతావనిలో భాగంగా నాగాలాండ్ ఒకరాష్ట్రంగా వుండవలసిందే'నని ఈయన ప్రకటించవలసివచ్చింది. తిక్క తిరిగింది.

మళ్ళీ అంతలో తిక్క లేచింది. భారతసేనలు తరలిపోవలెనట. జరాన పరిశీలన క్రింద సంగ్రామ విరమణ కలాపం జరగవలెనట. ఇది గొంతెమ్మ కోర్కె అని చెప్పక మన సర్వోదయ నాయకుడు ఆ 'విద్రోహుల' శాంతి ప్రియత్వాన్ని పొగడుతున్నాడు. కాగా మన రాజకీయ చాతుర్యమునకిదొక పరీక్షయట. మధురైనగరంలో ఈనెల 18 వ తేదిన సర్వోదయ సమావేశాల సందర్భంలో జరిగిన ఒక బహిరంగ సభలో యిటువంటి వక్రభాష్యాలనేకం చేశాడీ సర్వోదయ నాయకుడు.

' ' '

ఈయన పలుకులు మనకు ములుకులు. మన విరోధులకు హితవులు. అదే సభలో కాశ్మీర్, చైనా సమస్యలను గురించి భాషిస్తూ, ఈ నాయకుడేమన్నాడో విన్నారా? కాశ్మీర్ సమస్యకు రాజాజీ సూచించిన పరిష్కారాన్ని అనుసరించి తానొక 'విమోచన' మార్గాన్ని మనకు ప్రసాదించాడు. కాశ్మీర్ ఇండియాకు వస్తే అంగీకరించే పాక్ ప్రభుత్వం నిల్వదు. అది పాకిస్తాన్‌లో కలిస్తే అంగీకరించే భారతప్రభుత్వం క్షణం నిల్వదు. అందువలన ఉభయసీమలు గ్యారంటీచేసే శాంతిమండలం కాశ్మీర్‌లో ఏర్పడవలెను. ఆ రాజ్యపు భద్రతకు జరానకూడా పూచీ పడవలెను. ఇదీవరస. ఈ పైత్యానికి జవాబు దాగ్గా యిదివరకే చెప్పివున్నాడు. షేక్ అబ్దుల్లా, రాజాజీ తప్ప మరెవ్వరూ ఈ ప్రకోపాన్ని మెచ్చరు. అయూబ్ ఖాన్‌కి గడబిడంతా ఆనందదాయకమే గదా!

' ' '

ఇక చైనా సమస్యపై మన సర్వోదయ నాయకుని సుభాషితం వినండి. రష్యా మనకు ఆయుధాలిచ్చి చైనాతోయుద్ధప్రక్రియను పెంచేబదులు, తన ఒత్తిడి వలన చైనాను మనతో సంధికి ఒప్పించ గూడదా అని ఈయన ప్రశ్నిస్తున్నాడు. అలస్యమైనకొలదీ చైనాకే అనుకూలంగా మనకు ప్రతికూలంగా పరిస్థితి సిద్ధమవుతుందని ఈయన మనలను హెచ్చరిస్తున్నాడు.

చైనామీద రష్యాకెంత పలుకుబడి వున్నదో ఎవరికి తెలియదు? చైనా మొండికివేసి సంధికి బొమ్మంచేస్తే, అదీ మన తప్పేనా?

చైనా మనమీద యుద్ధానికి దిగినపుడు మన కథానాయకుడైన సర్వోదయ మహాశయుడు ఒక ప్రకటనగావించెను. అది అక్షరాల నిజం. "మన రక్షణ విధానాన్ని కావలెనని పాడుజేయదలచుకున్న వ్యక్తికీ, ఇంతకంటే అధ్వాన్నంగా ఎవరూ చేయజాలరు." అన్నే, నాగవిద్రోహులు, పాక్ నాయకులు, ఎర్రచైనాపాలకులు తమ నమ్మినబంటుగ భారతదేశంలో కొలువుకు పెట్టుకున్నా, మన ఈ నాయకునివంటి పొందే సేవకంటే మిక్కిలిగా ఏమి పొందలేరంటే నమ్మండి.

అభినవ భావిభారత భాగ్యవిధాతలలో ప్రముఖుడు కాదగినవాడు, మన ప్రియతమ యువజన నాయకమణులలో ఎన్నదగినవాడు అయిన ఈ భారతపుత్రరత్నమే స్థితికివచ్చినాడయా అంటే, పిచ్చి కుదిరింది-రోకలితలకు చుట్టమంటున్నాడు!

మన భాగ్యమట్లున్నది!

ఇంకొక వృద్ధరత్నము అరవైఏండ్లు నాక అస్తాయిస్తం రాకవుంటుందా అన్నట్లున్నాడు! ఇది మన శాపఫలం!

మనము నమ్మి (Act of Faith: రాష్ట్రపతి భాషణ) విడిచిన 'గొప్పకైటీ' మనకుతీరని అశాంతం కలిగించినాడు. ఇదీ మన అదృష్టమే!

ఇంటా, బయటా మనమెన్ని శత్రులనెదుర్కొనవలసియున్నదో గమనించండి. ఈ సమయంలో నిశ్చలంగా, ఆత్మవిశ్వాసంతో వర్తించే శాస్త్రి ప్రభుత్వాన్ని సంపూర్ణంగా బలపరచడమే భారతీయులందరి కర్తవ్యం.

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

మూడు: ఇప్పుడు జేయా రైవున్న అణ్వస్త్రాలను ఏమిజేయవలెను? చైనా, ఫ్రాన్సువంటి దేశాలను ఎట్లా వంచుకరావలెను? ఇంకేరాజ్యం దీనిని అనుకరించకుండా చేయవలెనెట్లా? ఈ ప్రశ్నలమీద జరానలో తలా ఒక ద్రోవన పోతున్నారట. అభినరాజ్యాల ముఖ్యులుకలిసి అందరికీ ఆదరణయోగ్యమైన మార్గాన్ని సూచించడం అసాధ్యంకాదు.

' ' '

కొత్త బ్రిటిష్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంలో కొన్ని అంశాలు కొందరికిష్టంలేకుండాపోయినవి. అనేకమందినిలోకంలో మరికొన్ని అంశాలు బాధించినవి. ఐనా, తన ఆర్థికస్తోమతకోసం, రాజకీయ ప్రాముఖ్యంకోసంజరిగే ప్రథమచేష్టలుగా అవి మన్నింపబడినవి లేదా సహింపబడినవి.

కాని, తన ప్రభుత్వానికి శాశ్వతకీర్తి నార్జించే రెండు ఘనకార్యాలను విల్సన్ సాధించాడని చెప్పకతప్పదు. ఒకటిదక్షిణ రోడీసియాలోని పొగరుబోతు ఇయాన్ స్మిత్ కిచ్చిన నోటీసు. రెండవది: ప్రస్తుతం దక్షిణాఫ్రికాకు మిలిటరీ అవసరాలను సప్లయిచేయరాదనే జరాన ప్రత్యేక సంఘపు తీర్మానాన్ని అమలుపరచడం.

ద. రొడీసియా, ద. ఆఫ్రికా వీటాధ్యాదికి చిహ్నాములో, అవి బ్రిటిష్ సీమను అంతరంగికంగా యింకా బాధిస్తున్నవి. లేబర్ పార్టీపార్టీలవారు బ్రిటిష్‌సీమలో రేగిన వర్ణభేద వ్యవహారంపై ఒకర్నొకరు రెచ్చిపుకోవడం మానలేదు. ఈ అగ్గి చల్లారేదెన్నటికో? మళ్ళీ పార్లమెంటు సమావేశమయ్యేసరికి, సద్దుమణగవచ్చును.

ద. ఆఫ్రికాకు బ్రిటన్ ఆయుధాలివ్వకుంటే, సైమన్స్‌టౌన్ అనే తనరేవులోని బ్రిటిష్ నౌకాశ్రయాన్ని ఎత్తివేయమంటే బ్రిటిష్ ప్రాపంచిక రక్షణసన్నాహం కుంటుపడదా? అని మాజీ బ్రిటిష్ ప్రధాని ప్రశ్నించాడు. ఈప్రశ్న అర్థంలేనిది. ఈ ప్రపంచంలో ఒకర్నొకరు కాపాడేసమయందాటింది. అమెరికా, రష్యా అనే మహాభూతాల 'వ్యాప్తి'ని లోకంలో అడ్డగించి, వాటిరెంటిని కూడదీసి, ప్రపంచాన్ని అణ్వస్త్ర యుద్ధంనుంచి సంరక్షించుకోవడమే అన్నిరాజ్యాల కర్తవ్యం. సామ్రాజ్యాంతమందు ప్రాపంచిక రక్షణ ప్రహసనపు లక్ష్యం. ఈ ప్రహసనాన్ని అంతమొందించే విల్సన్ ధైర్యం ప్రశంసనీయం.

' ' '

ధన్యోస్మి! బ్రిటన్ (ఎర్రచైనాలో పెద్ద వాణిజ్య-పారిశ్రామిక ప్రదర్శనాన్ని చూపిన ఆంగ్లసీమయే సుమండీ) మనకు 40 లక్షల పౌనులు అనగా రమారమి అరుకోట్ల రూపాయల (పౌనుకు 15 రూపాయలు ఎక్ఛేంజ్ రేట్ అయితే) విలువగల ఆయుధసాయాన్ని యిస్తున్నది. కారణం? 'గార్డియన్'లో (సుప్రసిద్ధ రచయిత అల్‌బ్రిండాం ప్రభువు 'సామాన్యుడై' జేమ్సుగిర్‌గా రూపొంది) వ్రాసినట్లు, బ్రిటిష్ ఎల్లలు హిమాలయాలందున్నవని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించిందిగనక, ఈ సాయం వెంటనే మనకు లభ్యమైనది. రష్యా, అమెరికా, సర్వప్రపంచపు ఎల్లలు ఆ హిమాలయములందే వున్నవని లోకంలోగడనే తెలుసుకున్నది. ఎర్రచైనాకింక జ్ఞానోదయ మెన్నటికో?

— —

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

E. P 591 of 63. S. C. 117 of 63

బాలిరెడ్డి అనే మునెప్ప —డిక్రీదారుడు.

శివలింగమనాయుడు —జె. డి.

పై దావా డిక్రీబాకీకిగాను జె. డి. కి కాస్పపడిన చిత్తూరు తా॥ 184 గొల్లపల్లిలో వుండు భూములు:-

సంబ సర్వే 170/2 0–80 } విస్తీర్ణం
„ „ 170/3 0–09 }

గల నేలను 4–1–65 తేది 11 గంటలకు కోర్టులో వేలం వేయుదురు. వేలం యిస్తియారు కోర్టులో దొరకును.

—ఆర్. శ్రీనివాసరావు, అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

మహబూబ్ బాషా — కనిగిరి

ప్ర: 'నర్మ్కబాయి' చిత్రం తీయడంలేదని మీరువ్రాశారు. కాని, కొన్నిపత్రికలలో షూటింగ్ జరుగుతుందని వ్రాసినారు. ఇంతకూ ఏదినిజం?

జ: 'నర్మ్కబాయి'నిర్మాణం ఆగిపోయింది. నేనువ్రాసేది మీరు పూర్తిగా నమ్మవచ్చు.

ఏ. సుజాతమ్మ — గూడూరు

ప్ర: 'డాక్టరు చక్రవర్తి'లో పద్మనాభం వేసినపాత్ర అసలుకథలోలేదు. మరి, ఆ పాత్రను దేనికి సృష్టించారు?

జ: కొద్దిగా హాస్యరసాన్నికూడా అందించాలనుకున్నారుగాని, ఎవరు తిరిగింది!

నారాయణశర్మ — కలువాయ

ప్ర: 'దాగుడుమూతలు' చిత్రాన్ని బట్టి రేలంగిస్థానం పద్మనాభం ఆక్రమించాడు- అంతేనా?

జ: ఇంకెన్నేళ్ళు తల్క్రిందులుగా తపస్సు చేసినా రేలంగిస్థానాన్ని పద్మనాభం ఆక్రమించలేడు.

యం. ఏ. బషీర్. ఆత్మకూరు

ప్ర: 'శభాష్‌సూరి' చిత్రం విడుదలకాక ముందే దాన్నిగురించి మీరు యెందుకు వ్రాయలేదు?

జ: చిత్రం విడుదలకాకముందే వ్రాసేది యెట్లా! చూడకుండా రాయాలనా మీ వుద్దేశ్యం? నిజానికి ఆ చిత్రాన్ని ఇంతవరకూ మద్రాసులో పత్రికలవారికి చూపలేదు. వారు అరవ నిర్మాతలు!

బి. ప్రభాకరరావు — వెంకటగిరి

ప్ర: 'మురళీకృష్ణ'లో రమణారెడ్డి దగ్గర బాకీవసూలుచేసిన సాహెబుపాత్రధారి నాగయ్యేనా?

జ: నాగయ్యకాదు, ఒక చిన్ననటుడు.

యస్. రవీంద్ర — చినయిర్లపాడు

ప్ర: నాగేశ్వరరావు, దేవిక ఏచిత్రంలోనైనా నటించారా?

జ: 'శాంతినివాసం'లో ఇద్దరూ నటించారు. దేవిక ఇప్పుడు తెలుగునటిగా గుర్తించబడలేదే!

కె. వెంకయ్య — ఆత్మకూరు

ప్ర: జయంతి, శారద బంధువులా?

జ: ఇద్దరికీ బంధుత్వమేమీలేదు.

నాగరాజు — నాయుడుపేట

ప్ర: సినిమాల్లో నాయకులు భగ్నహృదయులైనపుడు మద్యాన్ని సేవిస్తారు. చిత్రరంగానికి మద్యపాననిషేధచట్టం వర్తించదా?

జ: చట్టం అందరికీ ఒకటే. కాని, భగ్నహృదయునికి మనశ్శాంతి నిచ్చేది, తెలుగుతెరమీద చకచకా చెడిపోయినట్లు చూపించేందుకు వీలైనది మద్యపానం మాత్రమేనని మన దర్శకుల అభిప్రాయం.

సరళ — నెల్లూరు

ప్ర: సెన్సారింగ్ విషయంలో 'ఆత్మబలం'పై మీరుచేసిన విమర్శలాంటిది 'శభాష్ సూరి'మీద చేయలేదు. అది దాని అదృష్టమా?

జ: 'శభాష్‌సూరి'చిత్రం యిక్కడ మాకు చూపించలేదు. అదే వారి అదృష్టం!

ఏ. కృష్ణయ్య — గూడూరు

ప్ర: 'ఆత్మబలం' చిత్రాన్నిచూసి, 'కలవారి కోడలు', 'అగ్గిపిడుగు'లాంటి చిత్రాలలో గాఢమైన ప్రేమపట్టాలను పెట్టినప్పటికీ అవి విజయవంతంకాలేదు. ఇలాంటిచిత్రాలవల్ల ప్రేక్షకులకు వున్న తెలివి పోదంటారా?

జ: కేవలం వక్షప్రదర్శనమాత్రాన జనం విరగబడిచూసేరనుకోడం పిచ్చితనం.

పి. యస్. పి. శర్మ — కనిగిరి

ప్ర: అన్నపూర్ణావారు క్రొత్తచిత్రంతీస్తారా? హీరో యెవరు?

జ: జనవరినెలలో ప్రారంభిస్తారు. హీరో నాగేశ్వరరావే!

పి. ఖర్నబాన్ — కనిగిరి

ప్ర: ప్రేక్షకులు రామారావును నందమూరి చందమామ అని సంబోధిస్తూంటారు. అలాగే నేను నాగేశ్వరరావును అక్కినేని చుక్క అంటాను. మీరేమంటారు?

జ: మీలాగా పోటీలుపడి అనుకునేవారు ఆంధ్రదేశంలో చాలామందివున్నారు. వారినిచూచి జాలిపడుతుంటాను నేను.

వెంకటేశ్వరరావు — ఆత్మకూరు

ప్ర: రామశర్మ ప్రస్తుతం యేచిత్రంలో నటిస్తున్నారు?

జ: 'రామదాసు'లో చూడండి.

టి.కళావతమ్మ — పోతిరెడ్డిపాళెం

ప్ర: 'తెనాలి రామకృష్ణ'లో రామకృష్ణుని గొంతువరకు పూడ్చిపెట్టినట్లుచూపారు. నిజంగా మట్టిలోనే పూడ్చారా?

జ: అదంతా జరుగుతై ఇంకేమైనావుందా?

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> "శారద"
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
> మద్రాసు—33.

కె. చంగయ్య — జువ్వలపాళెం

ప్ర: 'దాగుడుమూతలు'లో రామారావుకు పిచ్చిపట్టినదని ఆస్పత్రిలో చేర్చారు. అది నిజంగా ఆస్పత్రేనా?

జ: అది స్టుడియోలోవేసిన సెట్!

నాగ మోహనారెడ్డి — కోట

ప్ర: 'మర్మయోగి', 'సత్యనారాయణ మహాత్మ్యం', 'శభాష్‌సూరి' నిర్మాతలు యే వుద్దేశ్యంతో చిత్రాలుతీశారు?

జ: అప్పుపెట్టి అంతకుఅంత రాబట్టుకోవాలనే వారి తాపత్రయం. కాని యేం చేస్తారు పాపం!

ఖాదర్ బాషా — గూడూరు

ప్ర: 'సంగమ్' హిందీచిత్రంలో చదువురాని సుందర్ చివరిఘట్టంలో ప్రేమలేఖను చదువుతాడు. ఇది దర్శకత్వలోపం కాదా?

జ: కథ పూర్తిఅయేసరికి అతనికి చదువు వచ్చివుంటుంది.

ప్ర: 'వివాహబంధం'లో భారతి తన అన్న పుట్టినరోజుపండుగకు ఒంటరిగా పుట్టింటికివెళ్ళింది. ఇంటికి వచ్చిన చంద్రశేఖరం ఆలస్యంగాపోవడం యెందుకు లెమ్మని పడకగదిని పూలతో అలంకరిస్తాడు. ఇంటికివచ్చినభారతి ఆ గది చూచి, "నా అన్న పుట్టినరోజు పండుగకు రాలేదుగాని, నామీద అంత ప్రేమానురాగాలువున్నవా? అక్క డ అల్లుడురాలేదని అందరూ అడిగిరే" అని కోపంతో తను అలంకరించుకున్న పగలూ అది పీకిపారేస్తుంది. ఇదేనాస్త్రీలక్షణం? అది గర్వంకాదా?

జ: మీరు భారతి, చంద్రశేఖర్ల మనస్తత్వాలను సరిగా అర్థంచేసుకోలేదు. సరిగా అర్థంచేసుకొనివుంటే మీకీసందేహము వచ్చేదికాదు. అన్నగారి పుట్టినరోజుకు తనభర్త రానందున, తను అవమానం చెందవలసివచ్చిందేనని ఆమె బాధపడుతుంది. తనభార్య వచ్చేసరికి పడకగదిని అలంకరించి, అన్ని యేర్పాట్లుచేయాలని అతను భావిస్తాడు. చివరికి ఇద్దరూ డిజపాయింట్ అయి వెళ్ళిపోతారు. అది సహజమే!

ఒక అభిప్రాయం

వారసత్వం

ఏమనిచెప్పుదు వాశర్మతత్వాన్ని
అదే పరిచూచాక శుభోదయావారి
వారసత్వాన్ని.

పటుత్వంలేని కథను తీసుకొని అతుకులబొంతలుగూర్చి తప్పుల తడికగా తయారుచేసి జనంమీదకి వదిలిన, చెత్త చిత్రం శుభోదయావారి 'వారసత్వం'.

కథలో ప్రారంభంనుండి ఎన్నో సినీ మలుపు లున్నాయి. ప్రతిమలుపులో వొక చిక్కులాంటి తలుపు. ఆ తలుపును నాయకుడు తెరిచేందుకు పెద్దగాడవ. చిత్రం 'కమెన్సుమెంటు'నుండి "పుమెన్స్"ను హిట్‌చేసే విధంగా రొమాన్సు లేక పోయినా, నాయకుడు నాయకురాల్ని రక్షించేఘట్టంలో కాస్త మోతాదు మించనే మించింది. పతాక సన్నివేశంలో అందరి చేతుల్లోకి పిల్లవాడుమారే దృశ్యం అతిశయోక్తి గానేకాదు, హాస్యాస్పదంగానూ కూడావుంది. ఇన్ని చెణుకులు చూపించాలనుకున్న చాణక్యగారి దర్శకత్వం లోప భూయిష్టంగాగాక మరోలా యెట్లుంటుంది చెప్పండి?

గీతాల్లోగానీ సంగీతాల్లోగానీ చెప్పుకోదగిన ప్రాముఖ్యతలేనేలేదు. చిరంజీవిగారు వ్రాసిన "మనసుస్తే నిలువు" అనేపాట ఘంటసాల–సుశీల పాడినది కొంచెం హుషారుగా వుందనేచెప్పాలి. రామారావు అంజలిగారల నటనసుగూర్చి ప్రత్యేకంగా చెప్పోల్సిందేముంది? నిజం చెప్పాలంటే యేంబాగాలేదు. సుమ్మడికి ఆట్టే అవకాశం లేదు. రేలంగిభాయిగారి నటన సరేసరి, 'పాడిందేపాడరా' అన్నట్లుగా తప్ప మరోలా యెట్లుంటుంది? చిత్రం ప్రదర్శించబడేహాల్లో చల్లగావున్నా సినిమా పూర్తిగా చూచిన ప్రేక్షకులతలలుమాత్రం వేడెక్కకమానవు. చిరంజీవగావస్తున్న పరమచెత్త చిత్రాల జాబితాలో సరాసరి చేరిపోతగిన చిత్రరాజం వారసత్వం! సందేహంలేదు.

—చిల్లా హనుమంతరావు

కూనిరాగాలు

(5 వ పేజీ తరువాయి)

పర్యటిస్తున్నాడు. కండ్లేరు ఒడ్డునంతాతిరిగి జాల్లీ, రప్పలు యేరుకొనివచ్చాడు, ఆదిమ మానవుడు వుపయోగించిన కొన్ని రాతి పరికరాలు; స్తంభాలకోనదగ్గర దొరికిన కొన్ని రాతిశిలాఫలకాలు సేకరించుకొని వచ్చాడు. వీరి పరిశోధన మూలంగానైనా నెల్లూరుప్రాంతంలో చరిత్రపూర్వ దశలో మానవజీవనం యెలావుండేదీ అనే అంశం పై కొంతవెలుగు ప్రసారంకావచ్చు.

పాపం! ఈ అబ్బాయి తన పరిశోధన విషయమై ఎదుర్కొనవల్సివస్తున్న యిబ్బందులనుగూర్చి నాతో చెప్పుకున్నాడు. అతనితోపాటు నేనుకూడా కాస్త బాధపడవల్సివచ్చింది.

పూర్వం యీ విషయమై మన నెల్లూరు ప్రాంతాల్లో కొందరు కృషి చేయకపోలేదు. డాక్టరు బ్రూస్‌ఫుట్ అనే భూగర్భ శాస్త్రవేత్త మననెల్లూరు ప్రాంతాల్లో పర్యటించి కొన్నిరిపోర్టులు వ్రాసివున్నాడు. అట్లనే యిటీవల కాలంలో డాక్టర్‌మేస్త్రీ అనే(మిషనరీ) చరిత్రకారుడు నెల్లూరు రాతియుగం పైన చాలా రిపోర్టులు వ్రాసివున్నాడు. నట్టీశర్ అనే శాస్త్రజ్ఞుడు "పెన్నార్ లోయలో దొరికిన కొన్ని పురావస్తువిశేషాలు" అనికొన్నివ్యాసాలువ్రాసివున్నాడు. దాదాపు 60 యేళ్ల క్రితంలో నెల్లూరు కలెక్టరుగా పనిచేసిన బట్టర్‌వర్త్, జడ్జిగాపనిచేసిన వేణుగోపాలశెట్టి యిద్దరూ కల్సి నెల్లూరు శాసనాలు సేకరించిమూడు సంపుటాల్లో ముద్రించివున్నారు. స్టైరాల్ అనే వొక దొర "నెల్లూరుప్రాంతస్మృతులు" అనే గ్రంథం వ్రాసివున్నాడు; అతను నెల్లూర్లో ఈ శతాబ్దారంభంలో పోలీసు వుద్యోగిగావుంటూ వ్రాసినగ్రంథం. ఆ గ్రంథంలోని కొన్నిపేజీలు నాకామధ్య వొక మిత్రుడు తీసుకొనొచ్చిచూపించాడు. పంతొమ్మిదోశతాబ్దపుఆఖర్లో మన నెల్లూరు ప్రాంత జీవితస్థితిగతులను గురించియెంతో ఆసక్తి జనకంగా వ్రాసివున్నాడు. ఈ పుస్తకాలు, రిపోర్టులు కలెక్టరాఫీసులో భద్రపర్చి వుండివుండాలిమరి. ఎందువల్లనంటే అవి వీళ్లంతా నెల్లూరు కలెక్టర్లుగా, అధికారులుగా, వుద్యోగులుగావుండి తయారుచేసిన రిపోర్టులుగనుక. ఈ రిపోర్టులసంగతి మనకలెక్టరాఫీసువార్కు సెక్షనువారికి తెలియనే తెలియదనుకోండి. కనీసం ఇటీవల ముద్రించిన "నెల్లూరు డిస్ట్రిక్ట్ గెజిట్" కూడా మన కలెక్టరాఫీసులో లేనేలేదట. ఎప్పుడో 1900 ప్రాంతంలో బాస్వెల్ అనే దొర మనజిల్లా మాన్యుయల్ వొకటి తయారుచేసి ముద్రించివెళ్లాడు. ఆ కాపీ కూడా మనజిల్లా కలెక్టరాఫీసులో దొరకలేదంటే పాపం ఆ అబ్బాయి ఎంతగానో నొచ్చుకున్నాడు. ఇలాంటి కఠోరమైన వాతావరణంలో, యీ కటికమైన దేశంలో చారిత్రక, సాంస్కృతిక పరిశోధన ఎలా సాధ్యంచెప్పండి? సీతారామమూర్తిగారూ! నిరుత్సాహపడకండి; నెల్లూరుగ్రామాలన్నీ తిరిగి విషయసేకరణచేయండి, గ్రంథీకరించండి. మీకు పి. హెచ్‌డి. డిగ్రీ వచ్చినా, రాకపోయినా మీ విజ్ఞానతృష్ణను యింకి పోనీకండి.

ఈసందర్భంలోనే మరోచిన్న విషయం చెప్పాలనివుంది. ఆత్మకూరుతాలూకాకు సంబంధించిన శాసనాలన్నిటినీ సమకూర్చి, వాటిని వ్యాఖ్యానసహితంగా ముద్రించి, ఆ తాలూకా చరిత్రను స్థూలంగా గ్రంథీకరిస్తున్నాడు వొకమిత్రుడు. ఈపుస్తకంముద్రణ దాదాపుపూర్తి కావచ్చింది.త్వరలోనేవిడుదల వుతుంది. దీనిపేరు "చరిత్రగలసీమ–ఆత్మకూరు." దీన్నిరచించింది శ్రీ వావింటపర్తి కృష్ణమూర్తి అని మన జిల్లాపరిషత్‌లో సోషల్‌వెల్ఫేర్ శాఖలో గుమస్తాగా వుంటున్నాడు. శ్రీ అనంతంపిరెడ్డికి శిష్యప్రాయుడు. ఇవేవీ బృహత్తర ప్రయత్నాలు కాకపోయినా యిలా చిల్లరమల్లరగానైనా కొనసాగుతున్న యీ మనజిల్లా చరిత్ర రచనోద్యమాలకు నాజీజేలు. ఈ పుస్తకాలను పురికరీకిన ఆదరించండి.

యస్. ఏ. శేషయ్య — నెల్లూరు

ప్ర: 'శభాష్ సూరి'లో శృంగారం శృతిమించి రాగానపడిందేమంది?

జ: శృంగారం శృతిమించిందని అనేకమంది వ్రాస్తున్నారు. మద్రాసులో సెన్సార్‌ఆఫీసరు శాస్త్రి మారినతర్వాత పట్టపగ్గాలులేకుండా వున్నట్లుంది.

జె. జీవరత్నం — దొనకొండ

ప్ర: సావిత్రికి హిందీ వచ్చునా?

జ: నేర్చుకున్నది.

పంచాంగం

కాలమానము

డిసెంబరు 4 తేది మార్గశిర శుద్ధ ప్రతిపత్ శుక్రవారము వచ్చును, పరిస్థితుల న్నియు సంపత్కరముగాయుండును.

జ్యేష్ఠకార్తె

డిసెంబరు 2 తేది సాయంత్రం 4–56 గంటలకు జ్యేష్ఠకార్తె ప్రవేశం.

నవంబరు తిథులు

28 శని	దశమి	రా. 1-57 గం.వ
29 ఆది	ఏకాదశి	రా. 1-44 గం.వ
30 సోమ	ద్వాదశి	రా. 12-00 గం.వ

డిసెంబరు తిథులు

1 మంగళ	త్రయోదశి	రా. 2-44 గం.వ
2 బుధ	చతుర్దశి	రా. 3-54 గం.వ
3 గురు	అమావాస్య	తె. 5-25 గం.వ
4 శుక్ర	మార్గశిర శుద్ధ పాడ్యమి పూర్తి	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

A1 S. C. No. 372 of 64

Andhra Printers Ltd., Vijayawada, Represented by its Manager Sri V. V. Raghavaiah garu. —వాది.

C. Narasimha Rao garu —Defendent.

ఈ నెంబరులో పైకోర్టువారివల్ల ప్రతివాదికి దావా నోటీసులు సర్వు కానందున నోటీసు మరియు వద్దికేషణ నిమిత్తం 17-12-64 తేదికి వాయిదా వేసినందున సదరు తేదికి ప్రతివాది హాజరై జవాబు తెలుపుకోనియెడల పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—యస్. సత్యనారాయణ, వాది అడ్వకేటు.

విజయవాడ సబ్‌కోర్టులో

A2 S. C. No. 156 of 64

గార్లపాటి వెంకట్రామయ్య అండ్ సన్ —వాది.

నాగం వెంకటేశ్వర్లు, కొత్తపేట, గుంటూరు —3-వ ప్రతివాది.

వాది ప్రతివాదులవయిన భాకానుబట్టి రు. 662-08 లకు దావావేయగా 3-వప్రతివాదికి నోటీసు నిమిత్తం 14-12-64 తేదికి వాయిదా వేయబడినది. ఆ తేదీపలున్న యెదల పగలు 11 గంటలకు పైకోర్టు వారియెదుట తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

—డి.ఆర్.యస్. పూర్ణచంద్రరావు, వాది అడ్వకేటు.

చిత్తూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. E. P. No. 281 of 1964. S. C. No. 265 of 1959.

కె. సంజీవిరెడ్డి .... —డిక్రీదారుడు.

బోడిరెడ్డి .... —జెడ్జిమెంటు డెట్టరు.

జంమిమూలంగా తెలియజేయడం - క్రింద కనిన సొత్తులు 7-12-64 తేదిన పగలు 11 గంటలకు బహిరంగముగా యేలము జరుపబడును. యేలములో కోరువారు యేలము షరతులకు పై కోర్టులో తెలుసుకోవచ్చును.

—: ఆస్తివివరము :—

చిత్తూరు డి. సబ్ డి. చిత్తూరు తాలూకా నె. 108 రు ఐక్కపట్నం గ్రామంలో:-

(1) సై నె. 158/3 రు న. పుంజ సర్వే నె. 69/13 రు 0-24 శిస్తు 0-33 పూరా

(2) సై నె. 149/1 రు డిటో సర్వే నె. 72/11 రు 0-28 శిస్తు 0 21 పూరా

(3) సై నె. 165/2 రు డిటో సర్వే నె. 69/18 రు 0-18 శిస్తు 0-19 యిందులోని బావిలో 1/8 భాగము

(4) సై నె. 161/8 రు డిటో సర్వే నె. 79/1 రు 0-28 శిస్తు 0-28 పూరా

(5) సై నె. 168/3 రు డిటో సర్వే నె. 79/11 రు 0-26 శిస్తు 0-26 బావిలో 1/5 భాగం బావినిప్పు గర్త

(6) సై నె. 165/2 రు డిటో సర్వే నె. 70/17 రు 0-24 శిస్తు 0-24 పూరా

—టి. యస్. నరసింహాచారియార్ - డి. హో. అడ్వకేటు.

ప్రింటింగ్ మిషను అమ్మబడును

జపాను మేక్, సింగిల్ డెమ్మీ, డబుల్ లాక్, ప్రింటింగు మిషను, సెకండ్ హ్యాండ్, మంచి ఆర్డరులో నున్నది. అమ్మబడును.

— మేనేజర్, జమీన్ రైతు.

విజయవాడ సబు కోర్టులో

A-2: S. C. No. 421 of 1962.

E. P. No. 117 of 1964.

జవ్వా వెంకటేశ్వరరావుగారు—డి. హో.

(1) మాడుగుల చలమయ్య తండ్రి సుర వయ్య (2) మాడుగుల హనుమంతరావు తండ్రి చలమయ్య —జెడ్జిమెంటుడెట్టర్లు.

కృష్ణా డిస్ట్రిక్టు, విజయవాడ సబు రిజి స్ట్రారువారి యిలాకా, కొండపల్లి గ్రామం లోని జెడ్జిమెంటు డెట్టర్లకు సంపూర్ణ హక్కు భుక్తములు గల, జెడ్జిమెంటు డెట్టర్ల జాయింటు కుటుంబము తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని యీ నెంబరు డిక్రీ బాకీక్రింద పై కోర్టువారు 7-12-64 తేదీన వేలము వేయుదురు.

— షెడ్యూలు —

(1) డి. నెం. 31/2 రు, యి 3-56 సెంట్లులో పడమరవైపు యి 1-78 సెంట్లు మెరక భూమికి హద్దులు:- [తూ] ఈనెంబరులో మాడుగుల రామయ్య తా॥ భూమి [ద] పుటిబాదులు తాలూకు వేరొకభూమి [ప] కపిలవాయి శ్రీనివాసరావు వగైరాలు [ఉ] పసుపులేటి పిచ్చయ్య వగైరాలు. ఈ హద్దులమధ్య యి 1-78 ల్లు మెరకభూమి సర్కారుకిమ్మతు రూ. 300/- లు.

(2) డి. నెం. 28/1 రు, యి 14-54 సెంట్లులో ఉత్తరంవైపు యి 7-73 సెంట్లు మెరకభూమికి హద్దులు:- [తూ] రైల్వేలైను వగైరాలు [ద] మాడుగుల రామయ్య తా॥ ఈ నెంబరు భూమి [ప] వాగు పోరంబోకు వగైరాలు [ఉ] కపిలవాయి శ్రీనివాసరావు భూమి వగైరాలు. యీ హద్దులు మధ్య యి 7-78 సెంట్లు మెరకభూమి. సర్కారు కిమ్మతు రూ. 800/- లు.

—గొట్టిపాటి మురళీమోహన్, డిక్రీహోల్డరు అడ్వొకేటు.

పసిరికలు -

- కామెర్లు

భయపడవనిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట—నెల్లూరు



సాగరం నిట్టూర్చింది!

కథ

★

శ్రీ ఒ. సత్య నారాయణరావు

ఓ చిన్న సంఘటన. దాని ప్రభావం ఒక్కోసారి జీవితంమీద శాశ్వతంగా ప్రసరిస్తుంది. అయినా అలాటివి చాలాసార్లు జరుగుతూనేవుంటాయి. సత్యం విషయంలో అలాగే జరిగింది.

సత్యం వీపుల్లో వున్నా సిప్కొక్కడ వున్నాయా అని వెతుకుతాడు. మద్రాసులో వుంటే సముద్రం-వీదయినా ఊళ్ళోవుంటే ఏదయినా నదిగాని చివరికి ఏదయినా చెరువైనా వుందా అని చూస్తాడు. వెళ్ళి ఎవరూ వెళ్ళనిచోట దూరంగా ఏకాంతంగా కూర్చుని—ఆలోచన మొదలెడతాడు. సముద్రం దగ్గరికి వెళ్ళినప్పుడు అనిపిస్తుందట—ఎన్నో యుగాలుగా తనలో దాచుకున్న రహస్యాలన్నీ ఒకసత్యానికే సముద్రం చెప్పదలుచుకున్నట్టుగా – చెప్పలేక మూగవేదన అనుభవిస్తున్నట్టుగా—ఒక్కోసారి నూతిగానముద్రంలోకి వెళ్ళిపోదామని పిస్తుందట. అదో Suicidal tendency (ఆత్మహత్యాపూర్వక మనస్తత్వం) కాబోలు!

ఇలా సముద్రందగ్గర ఏకాంతంగా ఆనందిస్తూన్నప్పుడు జరిగిన సంఘటన అది. రాయపురం బీచిలోచేరిన గుంపులను దాటుకుని దూరానవెళ్ళి కూర్చున్నాడు అప్పటికింకా జాగా వెలుతురున్నా లైట్ హవుస్ తనపని మొదలెట్టింది. హార్బరులో వున్న ఓడ ఏదో భయంకరంగా అరిచి బయలుదేరింది. వీటన్నిటిమించి నిరంతరం వినబడుతూన్న సముద్రపుహోరు పాటూ కొంతసేపు కూర్చున్నాడు. ఇక పోదామని లేచి కొంతదూరంవెళ్లాడు. ఎవరో వెనకనుంచి 'ఏమండి' అని పిలిచారు. సత్యం వెనుదిరిగిచూచాడు. ఓ పన్నెండేళ్ల అమ్మాయి అతనిదగ్గరవచ్చి నిలబడింది. పట్టుపరికిణీ, వోణీ వేసుకునివుంది. 'ఇది క్రిందపడేసుకున్నారు' అని యేదో అందించింది. కాని సత్యం ఆమెవైపు అలానే చూస్తూవుండిపోయాడు. కేవలం బాలికే అయినా, ఆమెసౌందర్యం అతన్ని ముగ్ధుణ్ణిచేసింది. అంత చిన్నవయస్సులోనే స్త్రీకాకముందే ఏదో దివ్యత్వం కనుపించింది ఆమెఅందంలో సత్యానికి.

యాంత్రికంగా ఆమె యిచ్చింది తీసుకున్నాడు తను, ఆలోచిస్తున్నందుకు తన అసభ్యతకు సిగ్గుపడుతూ. ఆఅమ్మాయి ఒక్కక్షణం అతని కళ్లలోకి చూచింది. వెళ్ళిపోసాగింది. అతను గమనించలేదు కానీ, అతను కూర్చున్నచోటికి కొద్దిదూరం లోనే ఆ అమ్మాయి తాలూకు గుంపు కూర్చొని ఉన్నారు.

ఎందుకడిగాడో ఎలా అడిగాడో మరి అల్లంతదూరాన వెడుతూన్న ఆమెను "ఏమండీ రేపిక్కడికివస్తారా" అని. ఆమె నిలబడి తిరిగిచూచింది. ఒక్కక్షణం పూరుకుని వస్తాను అన్నట్టుగా తలూపి వెళ్ళిపోయింది. వెళ్ళిపోవటానికి వుద్యుక్తుడైన సత్యం మళ్లీ కూర్చున్నాడు. ఆ అమ్మాయిగుంపు దూరంగా వెళుతూంది. అప్పటికే మెల్లిగా చీకటి పడసాగింది. వాళ్ళు కనుమరుగయ్యారు. ఒకటి రెండుసార్లు ఆ అమ్మాయి తనవైపు తిరిగిచూడ్డం గమనించాడు.

తన చేతులో వున్నది అపుడు చూసుకున్నాడు. పర్సు—అందులో ఒకటికాదు–రెండుకాదు. దాదాపు వెయ్యిరూపాయలు దాకవున్నాయి. ఆరోజే ఊరినుంచి తెప్పించుకున్న డబ్బు.

లేచి బయలుదేరాడు. అనుకోకుండా ఆ అమ్మాయివాళ్లు వెళ్ళినవైపే నడకసాగించాడు. రైల్వేగేటు దాటివెళ్లాడు. కానీ వాళ్లెవ్వరూ కానరాలేదు.

ఆరాత్రి 'మినర్వా'లో ఏదో ఇంగ్లీషు సినిమా చూచాడు. కానీ సినిమా అంతగా రుచించలేదు. మనసంతా గందరగోళంగా వుంది. ఎందుకోమరి అతని మనస్సంతా, ఆలోచనలే. బీచిలో కనపడ్డ అమ్మాయి వైపే పరిగెత్తసాగాయి. రూముకు వెళ్ళి పడుకున్నాడు. మళ్ళీ రేపు సాయంత్రం ఆమెను చూడొచ్చుకదా అనుకునేసరికి త్వరగా తెల్లారిపోయి మళ్ళీ రాత్రి సాయంకాలంవస్తే ఎంతబాగుండును అనిపించింది.

ఎలాగయితేనేం తెల్లారింది. మధ్యాహ్నం అయింది...మెల్లగా నాలుగుగంటలయింది. ఈదినం ఎందుకో గడియారం ఇంతమెల్లగా పోతూందా అనుకున్నాడు. నాలుగుగంటలకే డ్రస్ చేసుకొని బయలుదేరి వెళ్లాడు బీచికి. వెయ్యి ఆలోచనలతో బీచి చేరుకున్నాడు.

తను అంతకుముందురోజున కూర్చున్న స్థలంలో వెళ్లికూర్చున్నాడు...ఆయిదయింది, ఆ అమ్మాయి కనబడలేదు. చుట్టూ వెతికాడు. అప్పుడప్పుడే ఒకరిద్దరు రాసాగారు. నిరీక్షణతో అతనికళ్ళు కాయలు కాచాయి. ఇక కూర్చోలేక అప్పటికివచ్చి కూర్చున్నగుంపులమీదుగా వెతుకుతూ నడవసాగాడు. ఎక్కడా ఆ అమ్మాయి కనబడలేదు. తను మొదట కూర్చున్న చోటికి వెళ్లివుంటుందేమోనని మళ్లీవెనుదిరిగి వెళ్ళాడు. కాని అక్కడెవరూలేరు. సత్యం గుండె ఎందుకో వేగంగాకొట్టుకొంటున్నది. అసలు రాదేమోనని సందేహం. భరించడానికి సాధ్యంకానంత కష్టంగావుంది. ఆరయింది- ఆ అమ్మాయి రాలేదు-ఏడయింది- ఎనిమిదయింది. ఒకప్రక్కభక ఆ అమ్మాయి రాదని తనహృదయం చెప్తున్నా ఆశతో కొంతసేపు ఎదురుచూడసాగాడు. కాని ఆ అమ్మాయి వస్తుందనే ఆశపోయింది.

లేచిపోవడానికిమనసురాలేదు.కూర్చుని ఆలోచించడం మొదలెట్టాడు.ఏమిటిలే ఇదో చిన్నవిషయంకదా అనుకుని త్రోసిపుచ్చ ప్రయత్నించాడు.కాని తనుగడిచిన 24గం. చిన్న విషయంగా త్రోసిపుచ్చటానికి సాధ్యంకాదని రుజువుచేశాయి. తనకళ్ళాను మారు పన్నెండేళ్ళ చిన్నదయిన, కొన్నిక్షణాలు కనిపించి మాయమయిన, కేవలం బాలికఅయిన అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. ఇదెలా సంభవం అనేప్రశ్న అతనికిరానేలేదు. ఒకవేళ అమె మళ్లీ కనబడి బాగావరిచయమైనా – తన మనోభావం ఆ బాలికకు ఏలా చెప్పగలడు – చెప్పినా అర్థం అవుతుందా? అని ఆలోచించ సాగాడు.

మరురోజు సాయంత్రం వెళ్లాడు – ఆ అమ్మాయి కనబడలేదు...రోజులు గడచిపోసాగాయి. కాని ఆ అమ్మాయిమటుకు కనబడలేదు మళ్ళీ.

, , ,

సుజాత – ఆ అమ్మాయిపేరు. సత్యం పడేసుకున్న పర్సు యిచ్చి వెళ్ళిపోతూ రెండుసార్లు తిరిగిచూచింది. 'అతనెంత బాగున్నాడు' అనుకుంది. వయసుకు మించిన తెలివి, ఆలోచనవున్న సుజాతకు స్త్రీత్వంకూడా రాకముందే, తనకతనిమీద యేర్పడ్డ అభిమానానికి మళ్ళీ చూడాలని పించడానికికారణం ప్రేమ అని బాగా తెలిసిపోయింది. అప్పటికే నాలుగవఫారం చదువుతూంది ఆ అమ్మాయి.

ఐదుసంవత్సరాలు గడిచాయి. నిండు యవ్వనంలో, సంపూర్ణత పొందిన అవయవాలసౌందికతో చూచినవారికి పిచ్చెత్తించేలా తయారైంది సుజాత. బి. ఏ. లో చేరింది.

ఇంట్లో పెళ్లిగొడవవచ్చింది. ఎవరో వచ్చారు. తన్ను అలంకరించి వాళ్ళ ముందు నిలబెట్టారు. ఈ పిచ్చివేషాలన్నీ యేమిటనిఅడిగి యెదిరించే ధైర్యంవున్నా సుజాత యెదురుచెప్పలేదు. పెళ్లికొడుకు వచ్చి కూర్చున్నాడు. మూటిగా అతనికళ్ళల్లోకి కొద్దిక్షణాలుచూచింది. అతనూ కళ్ల దాచేసుకోలేదు. ఆమెచూపులోని తీక్షత నుంచి తప్పుకునేప్రయత్నం చేయలేదు. అంతేగాదు, తను అతన్ని ఎలా అందనా కట్టడానికి ప్రయత్నిస్తుందో, అదేవిధంగా అతనూ తన్ను కొలవటానికి ప్రయత్నిస్తున్నాడని; తెలివిలోకాని, ఆలోచనలోకాని తీసిపోడని తెలుసుకుంది సుజాత.

వాళ్ళు వెళ్ళిపోయారు. వాళ్ళింకా ఏ సమాధానంచెప్పలేదు. వాళ్ళుకూడా ఏవిధమైన సమాధానంచెప్పలేదు. మరురోజున కాలేజి గేటుదగ్గర కనపడ్డాడాయువకుడు. పలకరించాడు. విజిటర్స్‌రూమ్‌లోకి తీసుకుపోయి కూర్చోపెట్టింది.

"మీతో ముందు వొకసంగతి చెప్దామనివచ్చాను. నన్ను పెళ్ళిచేసుకోమని ప్రతిమలాడ్డానికిమటుకురాలేదు. అంతే మీరు నాకు నచ్చలేదనికాదు, కాని నిన్న మీలో యేదో సంచలనం, యేదో సందేహం నాకు కనబడింది. అందుకే మీ నిర్ణయం వినేవరకు నానిర్ణయం తెలపకూడదని మీతో మాట్లాడడానికివచ్చాను" అన్నాడు.

ఆమాటలు ఎంతో మర్యాదగా చెప్పాడతను. మంచి సంస్కారంగల యువకుడని తెలుసుకుంది సుజాత.

"అయితే వినండి. మీకు అందంవుంది, చదువు, ధనం వున్నాయి. ఏస్త్రీ అయినా కోరుకోదగినవన్నీ మీలో వున్నాయి. కానీ మిమ్మల్ని భర్తగా నేను ఊహించుకోలేను. అందుకు కారణంచెప్తే మీరు నవ్వుతారేమో కూడాను. ఆయిదు సంవత్సరాల్క్రితం, ఎక్కడో ఎవరినోచూచాను. నాకన్నా ఓ పదిపన్నెండేళ్ళు పెద్దవారు. ఆరోజునుంచి మళ్లీ ఎవరినిగురించి ఆలోచించలేకుండా వున్నాను-అని తనకథ చెప్పింది. మేము మద్రాసువదిలి వచ్చేశాం బహుశ ఆరోజే అతను నన్ను గురించి మరచిపోయివుంటాడు. ఒకవేళ జ్ఞాపకం వున్నాయిన్నాళ్ళు నన్ను మనసులో వుంచుకుని అన్వేషించ పూనుకొనవలసినంత గాఢమయిన భావమేది అతనిలో వుంటుందనుకోను.

"అయితే మీ నిరీక్షణ, వ్యర్థంకదా?"

"అవునేమో కాని నాకు అందులోనే ఆనందంవుంది."

ఎందుకో సుజాతకు ఏడవాలనిపించింది. మళ్ళీ అతనెపుడూ ఆమెకు కనపడలేదు.

, , ,

సుజాత కనపడి వెళ్ళిపోయినతర్వాత ఎన్నోరోజులు సత్యం ఆమెను అన్వేషిస్తూనే వున్నాడు-కాని ఆమె కనబడ్లేదు. ఆమె ఆలోచనను తొలగించటంకూడా అతనికి సాధ్యంకాలేదు. రోజులుగడిచిపోసాగాయి. సంవత్సరాలు గడిచిపోసాగాయి. అయిదు సంవత్సరాలు దాటింది అమెసుజాత.

బొంబాయిలో బర్మాషెల్‌లో పని చేస్తూన్న సత్యానికి మద్రాసుకు బదిలీ అయింది అతనికోరికమీదే. మద్రాసు వచ్చిన క్షణంనుంచి, కొంతవరకు మరుగుపడ్డ ఆమె స్మృతి మళ్ళీ అతనిముందు సాక్షాత్కరించింది.

ఆ దినం ఆదివారం. సాయంత్రం బీచికి వెళ్లాడు. అదే రాయపురంబీచి. తను అదివరకు ప్రతిరోజూ కూర్చుంటూన్న చోటే కూర్చున్నాడు. చుట్టూ ఈ అయిదు సంవత్సరాల్లో అతనికి ఏవిధమైనమార్పు కనిపించలేదు. అదే సముద్రం, అదే హోరు, అదే లైట్‌హవుస్, అదేజనం.

వెనకనుండి ఏదోశబ్దం వినిపించింది. తిరిగిచూచి కొయ్యబారిపోయాడు. సుమారు ఒక 20 సంవత్సరాల యువతి తనున్నచోటికి వస్తూంది. ఆమెతో వేరే ఎవరూలేరు. అల్లంతదూరాన ఉండగానే పోల్చుకోగలిగాడు. ఆమే-అందుకు ఏం సందేహంలేదు- ఎంత మార్పొచ్చినా నిస్సందేహంగా ఆ అమ్మాయే-

కాంతికిరణాలకన్నా వేగంగా పరిగెడుతూన్న ఆలోచనలని Emotions ని అదుపులోపెట్టుకొనటానికి ప్రయత్నిస్తూ లేచినిలబడ్డాడు. ఆమె అతని దగ్గరికివచ్చి నిలబడింది. కొన్నినిముషాలు తనకు కనబడి, తన సర్వస్వాన్నీ దోచుకుని తన మనసు కలతపెట్టిన బాలిక ఇన్నాళ్ళకు మళ్ళీ నైజికంగా తన ముందు ప్రత్యక్షమయింది. ఆమెలో ఎంతోమార్పు-అయినా అదేరూపు అదేచిరునవ్వు.

తనసందేహాలకుసమాధానంకోసంఆమె కళ్ళల్లో వెతికాడు సత్యం. అతనికి కావలసింది దొరికింది అకళ్ళల్లో.

"నేను జ్ఞాపకం ఉన్నానా?" అన్నాడు.

"శేషంపేరుకున్నాడుగాలెక్క ఊరెలాపస్తాను"

ఒక్కనిముసం ఇద్దరూ భావోద్వేగాల వల్ల మాట్లాడలేకపోయారు.

'మరురోజున వస్తానని చెప్పి వెళ్ళారు. జ్ఞాపకంవుందా?"

"బాగా జ్ఞాపకంవుంది. రావటానికి ఎంతో ప్రయత్నించాముకాని వీలుపడ్లేదు"

మళ్ళీ కొంతసేపు నిశ్శబ్దం.

"నేను ఆరోజునుంచి మీరు వస్తారని చూస్తూనేవున్నాను"

"అలా ఎదురుచూచినవాళ్ళు మీరొకరే కాకపోవచ్చు." అనింది ఆమె నేలను చూస్తూ.

"ఓ పిచ్చివాడు ఎపుడో కొద్దిక్షణాలు మెరుపులామెరిసి మాయమైన ఓఅమ్మాయి కోసం మనశ్శాంతిని పోగొట్టుకొని యుగాలుగా అన్వేషిస్తూన్న కథ ఎప్పుడైనా విన్నారా"

"మిమ్మల్నికూడా ఓకథ విన్నారా అని అడుగుదామనేవుంది. కానీ యిక అడగలేనేమో. ... ఇన్నాళ్లు ఎక్కడికి వెళ్లారు?" అని అడిగింది. సుజాత అతని కళ్లలోకిచూస్తూ. ఆమె కళ్లు చెమ్మగిల్లటం చూచాడు సత్యం. చలించిపోయాడు. ఆమెకు తనమీద అభిమానంకూడా వుండటం భగవంతునిదయ అనుకున్నాడు. మళ్ళీ ఆమె చెప్పసాగింది.

"స్త్రీకి మగవారికున్న స్వేచ్ఛలేదు- ఎన్నిసంవత్సరాలు పెద్దలకు ఎన్నివిధాల సమాధానం చెప్పుకోవలసివుంటుదో మీకు తెలీదు."

"ఎలాగయితేనేం ఈదినం భగవంతుడు మనమీద దయచూపించాడు" అన్నాడు. కాని ఆమె కప్పుకున్న కొంగు జారి మెడలో మెరసిన వస్తువుచూచాడు. కొయ్యబారిపోయాడు – మంగళసూత్రం. "ఓ" అన్నాడు అప్రయత్నంగా.

"మావారు నాగపూరులో ప్రొఫెసరుగా పనిచేస్తూన్నారు' అన్నది. ఆమె మాటల్లో ఉద్వేగంలేదు, సంతోషంలేదు, విరక్తిలేదు-

ఏదో అగాధంలోకి పడిపోతూవున్నట్లనిపించింది సత్యానికి.

"వస్తానండి. మళ్లీ మనం కలవడం బహుశ జరగదు. మీరేమో మీకథ చెప్పారు. నాకథ అలాగేవుండిపోయింది ..." అన్నది. ఒక్కక్షణం ఆగి అతన్ని ఆపాదమస్తకంచూచి తిరిగి చరచరా వెళ్ళిపోయింది.

మళ్లీ ఎన్నడూ యిద్దరూ కలవలేదు.

......సాగరం నిట్టూర్చింది.

———

పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

చౌకడిపోను నెలకొల్పాలని శేసుంటపాడు అధ్యక్షుడు శ్రీ గుమ్మడి రామచంద్రయ్య ప్రవేశ పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడిందట. తాలూకాలోని అన్నిగ్రామాలలో వ్యవసాయకూలీలు తదితర పేదజనం బియ్యం దొరకక అవస్థపడుతున్నారని; తాము డిస్ట్రిక్ట కలెక్టరుగారికి విన్నవించు కుంటే, బాగా ధాన్యం పండే కోవూరు తాలూకాలో యెక్కువధర పెట్టినా దొరుకు తది కాబట్టి యిక్కడ డిపోలు అవసరం లేదనిచెప్పినట్లు శ్రీ రామచంద్రయ్య వ్రాస్తున్నారు.

బాగాపండినా కొన్ని గ్రామాలలో బియ్యం దొరకదు. దొరికినా ధర అందు బాటుకాదు. అన్నిగ్రామాలలో చౌకడిపోలు పెట్టాలన్నా ప్రభుత్వానికి సాధ్యంకాదు. అందువల్ల పెదపవని పంచాయతీఅధ్యక్షుడు చేసినట్లు; రామచంద్రయ్యలాటి రైతు, అభ్యుదయవాది, పేదపక్షాభిమాని ముందడుగు వేసి, తాను ధాన్యం సేకరించి, లాభనష్టములులేకుండా తన పంచాయతీలోని పేదలకు బియ్యం న్యాయమైనధరకు సరఫరా చేయగలిగితే; ఏగ్రామానికాగ్రామంలో ఆహారసమస్య పరిష్కారమైపోతుంది, పేదలకు సహాయం జరుగుతుంది, ప్రభుత్వాన్ని డిపోలకొరకు దేబిరించవలసిన అవసరం లేకుండా పోతుంది. రామచంద్రయ్య యీ నిర్మాణాత్మకమైనపనికి పూనుకొని, కోవూరుతాలూకాలోని అధ్యక్షులకు దారిచూపుతారని ఆశిస్తాము.

తలుపూరు దస్కొర

మీకు పండుగకొత్తా యివ్వలేకపోవచ్చు; నెలసరి కోటాలేకపోవచ్చు; వ్యక్తికి 1½ కిలోచొప్పున యివ్వవచ్చు; బ్లాక్ బజారులో కిలో రూ 3-లు అమ్మవచ్చు; గ్రామస్తులు కలకండ, బెల్లంకాఫీ త్రాగు తుండవచ్చు; మీరు చెప్పేదంతా నిజం కావచ్చు; కాని మీ రెవరో మాకు తెలియకుండా, మీసంతకం లేకుండా మీరుచెప్పేది నిజమని ఎట్లానమ్మడం? ఎట్లా ప్రకటించడం?

సౌమ్యుడు, మంచివాడైన మీ యువ పంచాయతీ అధ్యక్షుడికి చెప్పండి, ఫలితముంటుందేమో చూద్దాం.

కొరిమెర్ల హైస్కూలు

హైస్కూలు పిల్లల త్రాగునీటి యిబ్బందిని గమనించిన హెడ్మాష్టరు శ్రీ వి.యల్. నారాయణరావు, తాను శ్రద్ధతీసుకొని, గ్రామస్తుల సహాయాన్ని స్వీకరించి, శాశ్వతమైన ఒక తొట్టినికట్టించి, దానిపైన ఒక పందిరివేయించి, గ్రామస్తుడైన శ్రీ నరసనాయుడుగారిచే 5 తేదీ ప్రారంభోత్సవం జరిపించారు.

అదేరోజు తపాలుపెట్టి, ఆదర్శపాల కాఫ్యాలయ ప్రారంభోత్సవాలుకూడా జరిగాయి. వర్కికొద్దికాలమైనా,ఉత్సాహంతో, శ్రద్ధాసక్తులతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హెడ్మాష్టరును అందరూ అభినందించారు. —ఒ. వి.

మహమ్మదాపురం యువకులు

నెహ్రూజీ జన్మదినంనాడు, గ్రామసేవకుడు శ్రీ షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన యువకులందరు సమావేశమై, యువజనసంఘాన్ని స్థాపించుకొని; దానికి దర్శా బాలకృష్ణారెడ్డిని అధ్యక్షుడుగా, వేదం వెంకటకృష్ణారెడ్డిని ఉపాధ్యక్షుడుగా, గొట్టిగుండాల దశరథరామరెడ్డిని కార్యదర్శిగ, ఓబిలి కృష్ణారెడ్డిని కోశాధికారిగా యెన్నుకున్నారు. గ్రామంలో ముఖ్యంగా త్రాగుడు నిరోధానికి యీసంఘం పూనిక వహించాలని నిర్ణయించబడింది. —ఒ. వి.

చినయిర్లపాడు కామేడ్

'లెఫ్టిస్టులు' ఆరోపిస్తున్నట్లు 'రైటిస్టులు' కాంగ్రెసుకు తోకలుగాదని, లెఫ్టిస్టులే కాంగ్రెసుకు తోకలని ఒక స్థానిక సామ్యవాది తో ఒక పేరులేనికామేడ్ వ్రాస్తున్నాడు.

మీ గొడవలు మాకెందుకులెండి!

కొత్తపల్లె వీడ్కోలు

స్టూడెంట్సుయూనియన్ స్థాపించి, దానిద్వారా బాలక్రీడోత్సవాలు జరిపిస్తూ, గ్రంథాలయంద్వారా విజ్ఞానాన్ని వెదజల్లుతూ, గ్రామంలోని బావిపౌరుల అభివృద్ధికి ఎంతగానో పాటుపడిన శ్రీ భూపాలుని, వుద్యోగానికిపోయిన సందర్భంలో గ్రామస్తులు అతనికి చెప్పనిహృదయంతో వీడ్కోలిచ్చారు. —ఒ. వి.

సూళ్లూరుపేట వార్తలు

ఐ మూలో 6 చౌకదుకాణాలు నెల కొల్పినతర్వాత, బియ్యానికి అలజడి తగ్గిపోయింది. గ్రామాలలోకూడా రిలీఫ్‌షాపులు ఏర్పాటు చేయబడినట్లు తెలుస్తున్నది.

11 తేదీ తాసిల్దారు శ్రీ లాజరస్ తన సిబ్బందితో రైల్వేస్టేషనుకు పోయి, సూళ్లూరుపేటలో కొనుగోలుచేసి, స్పాంసిజరులో మద్రాసుకు తీసుకపోబడుతుండిన షుమారు 30 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 15 తేదీ టి. ఎస్. ఓ. ఆఫీసు హెడ్‌గుమాస్తా శ్రీ వి. సుబ్బరామరెడ్డిగారుకూడా షుమారు 20 బస్తాల బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ విధంగా రోజూ సూళ్లూరుపేటనుండి మద్రాసు ప్రాంతానికి 40, 50 బస్తాల బియ్యం దొంగతనంగా పోతున్నట్లు తెలుస్తున్నది. బస్తా రూ 70, 80 లు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది. 11 తేదీ మన్నారుపోలూరు చెక్‌పోస్టువద్ద శ్రీ సి. కృపానందం పట్టుకున్న 105 బస్తాలబియ్యం 20 తేదీ వేలం వేయబడినవి.

' ' '

టవున్‌లో కావుడుసారాయి హడావిడి తగ్గి, జింజర్‌త్రాగుడు యెక్కువైనట్లుంది. జింజర్‌వాడకం స్త్రీలలో యెక్కువగా వున్నట్లు చెప్తున్నారు.

' ' '

18 నుండి 21 తేదీ వరకు సూళ్లూరుపేటలో షుమారు 10½ పదున్ల వర్షం కురిసింది. —ఒ. వి.

కోవూరు కంప్లెయింట్

పంచాయతీయూనియన్ కార్యాలయ సమీపంలో ఒక వ్యభిచారగృహం నడుపబడుతున్నట్లు ఒక పిర్యాదు. పోలీసుకు చెప్పండి.

రామాయపట్నం పఠనాలయం

జాతీయ పఠనాలయంవారు నెహ్రూజీ జన్మదినంతోబాటు తమ పఠనాలయం పుట్టినపండుగనుకూడా జరుపుకున్నారు. శ్రీ ఎం. నరసింహులునాయుడు అధ్యక్షత వహించిన సభలో, శ్రీ ఎ. వీరరాఘవులు గారి కార్యదర్శినివేదిక ఆమోదించబడింది. రాత్రి "ఎవరు దొంగ", "స్వేఛకెంత" నాటికలు ప్రదర్శింపబడినవి. పఠనాలయానికి ఈ కార్యవర్గం యెన్నుకోబడింది. అధ్యక్షుడు- ఎ. వీరరాఘవులు, ఉపాధ్యక్షుడు- టి. శ్రీరాములు, కార్యదర్శి- డి. రామరెడ్డి, సహాయకార్యదర్శి- టి. హనుమంతరావు. —ఒ. వి.

చుండి దస్కొర

మా వ్యాపారికి పిచ్చే దస్కొరలో కొంత గ్రామస్తులకు ముడుతూ, ఎక్కువ భాగం పామూరుకు రవాణా అవుతున్నది. అధికార్లు విచారించి అరికట్టగలిగితే సంతోషం. —గ్రామస్తుడు.

కనిగిరి వార్తలు

నీతిగా, నిజాయితీగా, నిష్పాక్షికంగా, నిరాడంబరంగా, ఆదర్శంగా 1½ సంవత్సరాలపాటు తాసిల్దారుగా పనిచేసి తాలూకాలో అజాతగోపాలానికి అభిమానపాత్రుడైన శ్రీ వై. వెంకటేశ్వర్లు

బియ్యం కబురు

పంచాయతీ అధ్యక్షుని ఆదర్శం!

పెదపవని పంచాయతీ అధ్యక్షుడు డాక్టరు పనుమాలేటి శ్రీరాములుగారు 200 క్వింటాళ్లు ధాన్యంకొని, మిల్లువేయించి, తన పంచాయతీ ఏరియాలోని బీదప్రజలకు కిలో 0-75 చొప్పున దగ్గర వుండి స్వయంగా పంపకంచేయిస్తున్నారు. ఈ క్లిష్టసమయంలో వారు మాకు ప్రాణదానం చేస్తున్నారన్న మాట.

ప్రతి పంచాయతీఅధ్యక్షుడు ఈ విధంగాచేస్తే ఆహారసమస్య అనేది ఒకటుండదుగదా! ఆదర్శ అధ్యక్షుడైన మా డాక్టరు శ్రీరాములుకు మా కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నాము. —వెంకయ్య

వి. ంజనేయులు సమితి బి. డి. ఓ. గా బదిలీకాబడిన సందర్భంలో; పర్సా వెంకయ్యనాయుడు, వి. వి. కొండయ్య, బి. రామసుబ్బారెడ్డి, మౌలాసాహెబ్ ప్రభృతులు, గ్రామాధికార్లు, దస్కొరడీలర్లు వీడ్కోలు అల్పాహారవిందులు జరిపి గౌరవించారు. ఈ వీడ్కోలు సన్మానాలు పరంపరగా సాగుతూనేవున్నవి.

క్రొత్తతాసిల్దారు శ్రీ జయరామరెడ్డిగారు కూడా మంచి పేరు ప్రతిష్ఠలున్నవారని తెలుస్తున్నది.

' ' '

నేరేడుమల్లినుండి పీరుజా రివర్స్ లైనుకు తీసుకపోబడుతుండిన 8 బస్తాల బియ్యాన్ని పోలీస్ స్వాధీనం చేసుకున్నదట. కాని అవి ఏమైందీ యిప్పటికి అంతులేదు. కనిగిరి ఎస్. ఐ. గారుకూడా విచారణ జరిపారట. పర్యవసానం తెలిస్తే బాగుంటుంది. —మా. వి.

ఒంగోలు

(5 వ పేజీ తరువాయి)

శ్రీ సి. సీతారామయ్య కొత్త కదలికను కల్గించినట్లేవున్నారు. వీరిరాకవల్ల ఆఫీసు వుద్యోగులలో సంచలనం కన్పిస్తున్నది. ఆయన ప్రతిరోజూ టవున్‌లోని పాఠశాలలు, తదితర మునిసిపల్ సంస్థలను రోజూ పర్యవేక్షిస్తూ, రోడ్లు వగైరాలను చూస్తూ, ఉద్యోగులు తమ విధులను దక్కగా నిర్వహించునట్లు ప్రోత్సహిస్తూ చురుగ్గా పనిచేస్తున్నారు. సీళ్లపంపులు వేయుటకు పదినెలలనాడు గోతులుపెట్టబడినరోడ్లు వుధ్ధృతం యిప్పుడే ప్రారంభమైంది. ముఖ్యమైన కూడళ్ళలో ట్యూబ్ లైట్లువేస్తారట. తగిన నిధులువుంటే శ్రీ సీతారామయ్యగారికాలంలో టవున్ బాగ అభివృద్ధికావచ్చు.

' ' '

బియ్యంసరఫరా బాగున్నా, డిపోలు తక్కువైనందువల్ల ఒత్తిడి చాలయెక్కువగా వుంటున్నది. 5 కిలోల బియ్యానికి సాయంకాలంవరకు క్యూలలో పడిగావులు కాయవలసివస్తున్నది. కస్తూమరర్ స్టోర్సు వారు 22 తేదీనుండి టివ్వనుల్లాజాతోటలో ఒక బ్రాంచి ప్రారంభించారుకాని, కనీసం 10 డిపోలయినాలేనిదే అలజడి తగ్గదు.

జపాన్లో శ్రీ ఏ. సి.

(4వ పేజీ తరువాయి)

నెలకొల్పుకోవచ్చునని, మన ముఖ్యమంత్రికి తాను యీ సూచనచేశానని శ్రీ ఏ. సి. అన్నారు.

జపానులో సరాసరి భూకమతం బదారెకరాలు వుండవచ్చునని; ఇప్పుడు జపానులో కమతాలు పెద్దవి చేయుటకు ప్రయత్నం జరుగుతున్నదని శ్రీ ఏ. సి. వెల్లడించారు. సహకార వ్యవసాయం అచ్చట విజయవంతంకానట్లు తాను విన్నానని వారన్నారు.

జపాను ప్రజల ఋజువర్తనాన్నిగూర్చి చెప్తూ, పెద్దపెద్ద అంగళ్లలో ప్రజలనిత్యావసరవస్తువులమొదలు,వజ్రాలవంటివిలువైన వస్తువులవరకు పెట్టియుంటాయని, ఎవరికి కావలసినవస్తువు వారుతీసుకొని, దూరాన వున్న కౌంటరువద్దకుపోతే బిల్లుయిచ్చిడబ్బు తీసుకుంటారని, ఇంత విలువైన వస్తువులు అంత బహిరంగంగా అందరికి అందుబాటులో వుంచినా, ఒక్కవస్తువుకూడా దొంగతనం పోదని, వారి నిజాయితీ అలాంటిదని శ్రీ ఏ. సి. వెలిబుచ్చారు. జపానులో బిచ్చగాడు మచ్చుకైనా కనపడడట. జపాను, జపాన్‌ప్రజలనుచూచి;మనదేశంతో; మన ప్రజలతోపోల్చుకుంటే మనదేశానికి యేనాటికైనా మోక్షంవున్నదా అనిపిస్తుందని వారన్నారు. పారిశ్రామికంగా జపాన్ అభివృద్ధి అద్వితీయమనిచెప్పారు. —మా. వి.

జనవాణి

(4 వ పేజీ తరువాయి)

జాప్యం పేరుకొన్న టెలిఫోన్ ఎక్స్చేంజి

మొన్నవుదయం నేను నెం. 1 కావాలని ఫోనుచేశాను. ఎక్స్చేంజివారు యింగేజ్ అన్నారు. ఒకనిముషంఆగిమరలా నెం 1. అని అడిగాను మళ్లీ ఎంగేజ్ అన్నారు. మళ్లీ 2 నిముషాలు ఆగి నెం 1. అని అడిగాను. మళ్లీయింగేజ్ అని చెప్పి 5 నిముషాలు ఆగి తిరిగి అడగవలెగాని ఇలాగా అడగకూడదని చెప్పారు. ఆ విధంగా 5 నిముషాలు ఆగాలని ఎక్కడా లేదే అనిచెప్పి యీ విషయం నెం. 9 కి తెలియపర్చాను. వారు 5 నిముషాలు ఆగనక్కరలేదుకానీ, ఒకటి రెండు నిముషాలు ఆగితేచాలునని చెప్పి, నెం 1 యింగేజైవుందని చెప్పారు. తరువాత రెండు నిముషాలుఆగి తిరిగి నెం 1 కు ప్రయత్నం చేశాను. వారు ఎంగేజి అని సమాధానం చెప్తూవచ్చారు. నాకు అనుమానంవేసి ప్రక్కన దగ్గరలోవున్న ఫోనువద్దకు మనిషినిపంపి ప్రయత్నం చేశాను. వెంటనే కనక్షను ఇచ్చారు, నెం. 1 నుండి జవాబు వచ్చింది, జనతా 30 నిముషాలు లేటుఅని. తర్వాత ఈ విషయమంతా నెం 9 కి వివరపర్చాను. వారుదీంట్లో నేనేమి చేయలేనన్నారు. అయితేఇటువంటి టెలిఫోనుఆపరేటర్లను సరిచేసే నాథుడెవరా?

—సి చెంచురెడ్డి నెల్లూరు.

ఎరువుల బ్లాక్‌మార్కెట్

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీకి యీ సంవత్సరం 50 లక్షల రూపాయల రసాయనిక యెరువులు వచ్చాయి. జిల్లా రైతాంగానికి సక్రమంగా పంపిణీ జరిగివుంటే యిది సరిపోయి వుండేది.

సమితులద్వారా రైతులకు యిరవాలు 50 లు దొరుకున యెరువులు కొనడానికి 30 లక్షలకుపైగా అప్పులు యిచ్చారు. ఈ అప్పులలో వచ్చిన యెరువులను మొదలు అవసరంలేనివాటిని వర్తకులకు తగ్గించి అమ్ముకున్నారు. ఇలా 15 లక్షల రూపాయలదాక జరిగివుంటుందని అంటున్నా. ఇందులో చాలభాగం గుంటూరు, కడప, కర్నూలు, చిత్తూరు ప్రాంతాలకు పోయింది. దీనికితోడు వ్యవసాయమంత్రి కొన్నిలక్షల రూపాయల ఎరువులను చిత్తూరుకు పంపించే యేర్పాట్లు చేశారని వినికిడి. ఇక డెల్టాభూములకు ఎరువులు నష్టంచేసే కేంద్రాలైన నెల్లూరు, కొడవలూరు, వెంకటాచలంలలో వుంటున్న యెరువులు ముందుగానే అయిపోయాయి.

అందువల్ల కొనివేసుకొనే రైతులకు ఎరువులు దొరక్క చాల అవస్థపడుతున్నారు. సల్ఫేటుబస్తా 37 రూపాయలుండినది 55 రూపాయలకు పెరిగిపోయింది. అట్లనే యూరియా, నైట్రేటు బస్తాధరలు యిబ్బడికి యిబ్బడిగా పెరిగిపోయాయి, బ్లాక్ మార్కెట్లో అమ్మబడుతున్నాయి. ఇన్ని జరుగుచున్నా అగ్రికల్చరల్ డిపార్టుమెంటు చూచీ చూడనట్లుంది.

ఈ పరిస్థితుల్లో జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు కొంచెం శ్రద్ధతీసుకొని నాన్‌డెల్టా కేంద్రాలైన సింగరాయకొండ, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి కేంద్రాలనుండి రవాణా చార్జీలు రైతులు భరించుకొనే యేర్పాటుతో నెల్లూరు, కోవూరు, డెల్టా భూములకు కొంతవరకు సప్లయిచేయించారు. కాని అదెక్కడికి సరిపోతుంది?

మొత్తానికి ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో ఎరువులు విపరీతంగా బ్లాకు మార్కెట్ జరిగింది. ఇకమీదట ఇలా జరగకుండా ప్రభుత్వంవారు, జిల్లాసొసైటీ వారు తగు జాగ్రత్త తీసుకొని రైతులకు తగినన్ని ఎరువులు కంట్రోలురేట్లకు సప్లయిచేసి అధికపంటలు పండించడానికి తోడ్పడాలి.

—ఏలూరు దశరథరామయ్య
ద. నెల్లూరు రైతుసంఘ సహాయకార్యదర్శి
ఇందుపూరు.

సంజీవరెడ్డి కంచువిగ్రహం

తెలియక అడుగుతానుగానీ, కేంద్ర ఉక్కుమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ముప్పైవేల ఖర్చుతో కంచువిగ్రహం చేయించుకొని, ప్రజలువ్యతిరేకించినాకూడా పోలీసు కావలా పెట్టించుకొనడం సబబుగా వున్నదంటారా? మొదట శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి డాక్టరేట్ యిచ్చారని, తనూ డాక్టరేట్ సంపాదించుకున్నప్పుడు ప్రజలు వ్యతిరేకించారే. (గోపాలరెడ్డిగారంటే కాస్త దొక్కశుద్ధిగలిగిన సమర్థుడని సంతోషించారు- డాక్టరేట్‌పట్టం యిచ్చినపుడు.) ఇప్పుడుగాకపోయినా, కొద్దిరోజుల తర్వాతైనా విజయవాడప్రజలు వీరివిగ్రహం ఏ ముక్కో, చెయ్యో విరగ్గొడతారని అందరికి తెల్సిన బహిరంగరహస్యమేగదా! కామరాజుగారి అనరాతో పైకివెళ్ళగానే అఖిల భారతనాయకుడైనట్లేనా? ఈ పదవులు యెంతకాలంవుంటాయని యీ కీర్తిప్రకటల మోజు?

నాగపూరు —ఎస్. ఎం. రావు.

బడిపంతుళ్లకు జీపులతో బియ్యం!

సూళ్లూరుపేట-సత్యవేడు-తడ- మొదలైన పెద్దపెద్ద గ్రామాదుల్లో చౌకడిపోలు పెట్టి అరకొరగానైనా బియ్యం అందిస్తున్నారు. కాని మారుమూలపల్లెల్లో మంచిరోజుల్లోనేఅన్నిరకాలఆగచాట్లుఅనుభవించే అభాగ్యపు బడిపంతుళ్లు, ఈ గడ్డురోజుల్లో తిండిగింజలుదొరక్క కటకటపడుతున్నారే అడుగడుగునా విజిట్లు, ఇన్‌స్పెక్షన్లు చేసి అర్థంలేనిలోపాలు వెదకడమేగాకుండా అస్థిరమైన తమ అధికారబలంతో అడుగడుగునా బదిలీలుచేసి బడిపంతుళ్లను గత్తరపెడుతున్న సమితిపాలకులకు యీఅవస్థలు కనపడపోవడం ఆశ్చర్యంకాదా? అనారు పడుగు లెత్తించిన ఆ జీపుకార్లలో యిన్ని బియ్యం తీసుకెళ్లి వస్తుంటున్న పంతుళ్లకు పంచిపెట్టకూడదా?

సూళ్లూరుపేట —కటారి మునుస్వామి

—

శివారెడ్డి పద్యాలు

విజయవాడ కాంస్యవిగ్రహం

కందుదీవకొద్ది కరిగింది కుంచట్లా,
పాగగొట్టి మంత్రి వంశీరెడ్డి
ప్రతిమ విజయవాడపట్నంలో నెలకొల్పి
నారు, వారెవరన్న వాడుమొదలు!

పూలు వత్తిపెట్టి పూజించగాబల్ల,
మోకరించిచెయ్యి మ్రొక్కబల్ల
నదృశుంచెసికు, నైవేద్యమీబల్ల
ఎందుకీగలాట యేగులాట?

స్టేటుబ్యాంకు

దుట్టు కటకటాలు దూశాను నాశక్తి
కొలది, అన్ని పుట్టుబ్రోత్తనోట్లు!
అందరానిఫలము కానిందిలాభంల
పుట్టగతులులేవు పట్టుబడితె!

తారుమారుజేసి తప్పించుకోవద్దు
ప్రజలసొమ్ముదించె వరవాలేదు,
ముట్టుకుంచెదాలు మోగిపోతదివీపు
గవర్నమెంటుసొత్త వరుజాస్తి.

శ్రీ సాయిబాబ

ఇండియాలో నస్తె యిలవేల్పులౌతారు
ప్రజలు పమ్ముతారు, ప్రాణాల్తో
బ్రదికుండగానె భగవంతుడయ్యాడు
సాయిబాబ గావుసంగశేర!

బ్రదికి సెడినవాణ్ణి, బడిచెప్పె అయ్యాన్ని,
చిల్లపాప మిగుల వీడవాణ్ణి
సత్యసాయిబాబ! సాష్టాంగములుసికు
రండినిండబాడు కాస్తవన్ను.

సంతాన నిరోధం

బిడ్డలెక్కువంచు పితాహవడవేల,
ముళ్ళుమనలనేల తల్లులార!
సంప్రతించుపొయ్యి పాపిత్తి డాక్టర్ని
పకక్షణంలొ పీడ వదలిపోద్ది.

ఎంతమంది కాము అంతఃపుర స్త్రీలు
లక్షలున్నవాళ్ళు లాకియర్లు
ముందుకొస్తువుంచె, సంచేమపడతాడు
పేదసాద, యింక బోధపళ్ళ.

విషాదవార్త

ప్రసవవేదనముతొ ప్రాణాలు గోల్పోయె!
తరలిపోయె స్వర్గధామమునకు!
చెలమచెర్లరాజి లలనాశిరోభూష
ణమ్మ పుష్పవేణి నయగుణాఢ్య!

అయ్య రాఘవరెడ్డి! అయిపోయె బత్తెమ్మ
గంగబుణముదీరె, గానివడ బ
డంట సిరునిడకు, కష్టాల్ని ధైర్యంతొ
యెదురుకొన్న నరుడు యింతొనుడు.

నెహ్రూసంస్మృత్యంజలి

(ని వ పేజీ కొరవ)

రత్నరామయ్య, ఎ. వెంకటేశ్వర్లు, వి. గోపాలరెడ్డి మాట్లాడారు. —ఆ. వి

సాల్మాన్నగుంపల్లి: ప్రాథమిక పాఠశాలలో బాలలదినోత్సవం జరిగింది. పి. రామకృష్ణరావు, సి. శేషయ్య, కె. లక్ష్మారెడ్డి ప్రభృతులంతా పాల్గొన్నారు.
—పా. సీతారామయ్య

తురిమెర్ల: అప్పర్ ప్రయిమరీ పాఠశాలలో పిల్లలపండుగ జరిగింది. ఉదయాన్నే సర్వెంట్ శ్రీ కాకు శంకరయ్య పతాకావిష్కరణం జరిపారు. పిల్లలు, పంతుళ్ళు వండిన్ది పటంతో భుక్తి వంగావించారు. హెల్త్ అసిస్టెంటు శ్రీ వై. రామారెడ్డి పర్యవేక్షణలో ఆటలపోటీలు నిర్వహింపబడినవి. సాయంకాలం అల్పాహారదిందు అనంతరం, డాక్టరు బి. వి. కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ఎం. ఎం. ఎల్. నరసింహారావు నెహ్రూపై తాను వ్రాసిన వద్యాలను శ్రావ్యంగా పఠించారు; శ్రీ కోటంరెడ్డి రామారెడ్డి, హెడ్మాస్టరు శ్రీ చీమలమర్రి రామకృష్ణయ్య నుదీర్ఘోపన్యాసాలు చేశారు.

నరసింహారావుగారి పద్యాలనుండి మచ్చుకు ఒకటి—

శ్రీవిభవంబు, సద్గుణ వి
శిష్టత సర్వసమత్వభావ మా
భావి ప్రజాళి ధ్యేయముగ
భారతముఁ బవరించి నేతయై
యే వరణీయమూర్తి గడి
యించె మహోయశమబ్బి జవ్వరుఁ
బావుకగన్న షష్యాదిన
మా! వదువాల్గు నమస్సుమాంజలుఁ

—దిన్ని అదిశేషయ్య.

దామరమడుగు: అప్పర్ ప్రయిమరీ పాఠశాలలో, వి. ఎల్. డబ్ల్యు. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు పండా నెగురవేశారు. ఉపాధ్యాయులు పసన్నం చేశారు. సాయంత్రం హెల్త్ సెంటర్‌లో మిఠాయి పంచారం జరిగింది.
—బి. నాగేశ్వరమ్మ.

మనుబోలు: మిడిల్ స్కూలు అధ్వర్యాన ప్రభాతభేరితో పండిట్జీ జన్మదినం ప్రారంభమైంది. స్కూలుకమిటీ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటనుబ్బారెడ్డి పతాకావిష్కరణ జరిపారు. విద్యార్థినులు శతకంఠల—విజయ నెహ్రూ కీర్తిని వెలిగించి, వారివజ్రానికి పూలమాలలువేశారు. శ్రీ వి. రామనుబ్బారెడ్డి మాట్లాడారు. సాయంకాలం శ్రీ సి. కోదండరామారెడ్డి అధ్యక్షింది సభలో హెడ్మాస్టరు శ్రీ కె. కోటీశ్వరరావు స్వాగతవచనాలు పలుకగా. శ్రీ కె. రామరావువరెడ్డి, శ్రీ డి. వి. రమణారెడ్డి పవన్యసించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంగన్నశెట్టి బహుమతులు పంచగా, శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణం గావించారు. పి.ఇ.టి. శ్రీ పి. కాలకృష్ణారెడ్డి వర్యవేక్షణలో ఆటలపోటీలు జరిగాయి.
—కె. నాగేశ్వరరావు

అన్నారెడ్డిపాళెం: ప్రాథమిక పాఠశాల, సాంఘిక సేవాసమాజం అధ్వర్యాన జరిగింది. వివిధ కార్యక్రమాల అనంతరం సాయంకాలం జరిగిన సభలో శ్రీ వి. రమణారెడ్డి పవన్యసించారు. యువజనుల విజ్ఞానాభివృద్ధికి అంధ్రపత్రిక, అంధ్రప్రభ, జమీన్‌రైతు పత్రికలను తానివ్వగలనని వాగ్దానం జేసారు. శ్రీ వి. మస్తాన్‌రెడ్డి యువజనులకు దివ్య గ్రంథాలయం అవసరమనిచెప్పి, తాను కొన్ని పుస్తకాలను బహూకరించగలనని ప్రకటించారు. శ్రీ యం. రామానుజాల ధన్యవాదములు చెప్పారు. —ఆ. వి.

తూర్పుకంభంపాడు: శ్రీ తలపనేని వరనయ్యగారి అధ్యక్షతన బాలలదినోత్సవం జరిగింది. హెడ్మాస్టరు శ్రీ యం. మొహబూబ్, పి. సిద్ధారెడ్డి, బి. పోమిరెడ్డి, ఎం. మునెలయ్య, కె. సుబ్రహ్మణ్యంగారలు పవన్యసించారు. శ్రీ దెప్పిడి నరసయ్య నాయుడు బహుమతిప్రదానం జరుపగా, శ్రీ ఎఁ. పెండలయ్య కృతజ్ఞత చెప్పారు.
—పి. సుందరరామరెడ్డి

ఉలవపాడు: నమితి అధ్వర్యాన లింగసముద్రం, సింగరాయకొండ, ఉలవపాడు గ్రామాలలో బాలలదినోత్సవం జరిగింది. లింగసముద్రంలో వి. డి. ఓ. శ్రీ పి. అభిషేకం జండానెగురవేసారు. ఎస్.బి.ఓ. శ్రీ వై. వి. రత్నం పవన్యసించారు. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎ. రామమూర్తి వందనసమర్పణం గావించారు, గ్రామసేవకుడు శ్రీ పి. ఎ. రామశర్మ జనపద చర్మని ఏర్పాట్లు చేశాడు. సింగరాయకొండ సభకు అలిషేకంగారు అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మట్టా వీరయ్య ప్రభృతులు పవన్యసించారు. విస్తరణాధికారు ఐ. పెరుమాళ్లు, పి. ఆదిశేషారెడ్డి, ఎం. అప్పయ్యగారలు కార్యక్రమాన్ని విజయవంతంజేసారు. శ్రీ కె. వి. కృష్ణయ్య ధన్యవాదములు చెప్పారు. ఉలవపాడుసభ సమితి మేనేజరు శ్రీ కె. వెంకటనుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. గ్రామసేవకుడు శ్రీ పి. వీరరాఘవులు కృతజ్ఞత చెల్లించారు. —ఆ. వి.

ఉలవపాడులోని మూడు పాఠశాలల వారు కలసి శ్రీ నెహ్రూ జన్మదినాన్ని చక్కగా జరిపారు. శ్రీయుతులు కె. నాగయ్య, అల్లాడి బాలసుబ్రహ్మణ్యం, పి. ఎల్. నరసింహం, ఎఁ. ఎల్. గోపాలకృష్ణయ్య ప్రభృతులు పవన్యసించారు.

వెలిగండ్ల: హైస్కూలు అధ్వర్యంలో విశిష్టమైన కార్యక్రమం నిర్వహింపబడింది. అటలలోనేగాక, వ్యాసరచన లలో కూడా పోటీలు జరిగాయి. వివిధ దృక్కోణాలలో నెహ్రూనుగూర్చి తరగతులవారీగా జరిగిన వ్యాసరచన పోటీలలో—విద్యార్థులు యేడెం వెంకటనుబ్బారెడ్డి, ఉరిమి వెంకటేశ్వర్లు, బి. వి. ఎస్. దండ్రశేఖర్, ఎం. కాశిరెడ్డి, ఎఁ. సూర్యనారాయణ, పన్నం చెన్నకేశవులు బహుమతులు పొందారు. కుమారి కె. ప్రవల్లాదేవి పవన్యసించింది. హెడ్మాస్టరు శ్రీ బి. వి. సుబ్బారావు కూడా మాట్లాడారు. సారస్వతసంపు కార్యదర్శి డి. గోపాలరెడ్డి బహుమతివ్యాసంచదివారు. స్కూలులోకంతా పిన్నవయస్కురాలైన విద్యార్థిని బి. విజయలక్ష్మిచే పూలమొక్క నాటబడడంతో నెహ్రూ జన్మదినోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. —ఆ. వి.

వెంకనపాళెం: మాధ్యమిక పాఠశాలలో వైభవోపేతంగా జరిగిన ఈ వుత్సవంలో పార్టీకక్షలను మరచి గ్రామస్థులందరూ—పిల్లలు, పెద్దలు—పాల్గొన్నారు. శ్రీ దిట్టమూరు రాధాకృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన సభలో శ్రీ కానంవూడి పిచ్చిరెడ్డి పవన్యసించారు. శ్రీ చెమ్మారు వెంగారెడ్డిగారు బహుమతులు పంచారు. శ్రీ పి. కోటయ్య వందనసమర్పణం గావించారు.
—బి. వెంకటయ్య

గడ్డంవారిపల్లె: పాఠశాలలో ఉపవర్‌వచ్ శ్రీ దారవనేని చినపోతయ్యగారి అధ్యక్షతన జరిగిన జయంతిసభలో హెడ్మాస్టరు శ్రీ బి. విజ్ఞాననుంచరం మాట్లాడారు.
—బి. వి. దేవమ్మ

కనిగిరి: ఉదయం పాఠశాలల పిల్లలందరూ సమితి కార్యాలయంలోచేరి జండా వందనంగావించి, స్వీట్లు స్వీకరించారు. సాయంకాలం పాఠ్యవర్ధక శ్రీ వర్నా వెంకయ్యనాయుడుగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు డి. ఇ. ఓ వై. వెంకటనుబ్బయ్య, జిల్లా మున్సిఫ్ డి. విశ్వేశ్వరయ్య, స్టేట్‌బ్యాంకు వీజంటు పి. సూర్యనారాయణ, బి. డి. ఓ. ఎస్.బి. రమణారావుగారలు పవన్యసించారు. వినోద ప్రదర్శనాల్లో అందరిని మెప్పించిన గ్రామసేవకుడు శ్రీ వెంకటేశ్వర్లుకు శ్రీ పి. సూర్యనారాయణ ప్రత్యేకంగా రజత పతకాన్ని బహూకరించారు. వక్తృత్వ, వుత్తర, పలకా-బలప, తదితర బహుమతి ప్రదానాలు యద్దావిధిగా జరిగాయి. కనిగిరి సమితి పుట్టినతర్వాత ఇంత భారీఎత్తున ఏ కార్యక్రమమూ జరగలేదంటే నమ్మండి. వి. డి. ఓ. ప్రభృతులు ప్రత్యేకకృషినల్పి, ప్రజలలో వుత్సాహాన్ని, వుత్తేజాన్ని కల్గించారు.

పెనుకొండ డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 175 of 1963. E. P. No. 386 of 1964.

వి. అంజనరెడ్డి S/o వి. వెంకటప్ప - కాపు - బూదిపల్లి - H/o కలిసి - పెనుకొండ తాలూకు ... —వాది.

అంజనమ్మ (పురుష) సన్నక్క W/o వెంకప్ప కాపు - కాపు - ఆదవాకులపల్లి - పెనుకొండ తాలూకు —ప్రతివాది.

వ్యతివాది బాపతు యీ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తులను బహిరంగముగా పై కోర్టువారిచే, కోర్టు యిచ్చిన తుట 19-1-65 శేదిన పగలు 10 గంటలకు యాలము చేయబడును. కొనువారువచ్చి నవాలుచేయవచ్చును.

: షెడ్యూలు :—

అనంతపురం రి. డి. పెనుకొండ న. రి. డి. కు చేరిన ఆడదాకులపల్లి గ్రామము పొలములో గల ఆస్తులు:-

	పాటు.	న. నె. శె.	య. ట్టు.	శిస్తు.
(1)	సర్కారు ఖుష్కి	27	10—95	రూ. 2—75 పైసలు.
(2)	డిటో	30	7—95	రూ. 2—00 పైసలు.
(3)	డిటో	31	10—46	రూ. 2—62 పైసలు.
(4)	డిటో	34-2	22—96	రూ. 2—87 పైసలు.
(5)	డిటో	35	5—87	రూ. 1—50 పైసలు.
(6)	డిటో	37	4—41	రూ. 1—12 పైసలు.
(7)	డిటో	38	3—64	రూ. 0—94 పైసలు.
(8)	డిటో	105	0—09	రూ. 0—06 పైసలు.
(9)	డిటో	127-2	0—96	రూ. 0—37 పైసలు.
(10)	డిటో	153-3	10—11	రూ. 2—60 పైసలు.
(11)	డిటో	163-1	6—70	రూ. 2—94 పైసలు.
(12)	డిటో	185-2	0—08	రూ. 0—06 పైసలు.
(13)	డిటో	187-3	0—89	రూ. 0—31 పైసలు.
(14)	యినాం ఖుష్కి	75-1	1—56	రూ. 0—37 పైసలు.
(15)	డిటో	75-3	2—81	రూ. 0—69 పైసలు.
(16)	డిటో	178	2—76	రూ. 0—69 పైసలు.

పై జమీనులలోను యావత్తు ఫలవృక్షములలోను, ఖుంటలోను 1/9 భాగం సంపృక్తం.

	పాటు.	న. నె. శె.	య. ట్టు.	శిస్తు.
(17)	సర్కారు తరి	124-2	5—47	రూ. 30—44 పైసలు.
(18)	యినాం తరి	120-2	2—01	రూ. 10—19 పైసలు.

యిందులో ½ భాగము సంపృక్తం. యీ జమీనులలోను యావత్తు ఫలవృక్షములలోను, ఖుంటలోను, మిగత జలాధారములలోనవహా సంపృక్తము.

9-9-1953 శేదిన రూ. 1500/- లకు వడ్డి నెల 1-కి రూ. 100-కి రూ. 0-12-0 ల ప్రకారం వడ్డితో ఆయకానికి లోబడి 9-7-1962 శేదిన రూ. 2500/- లకు వడ్డి నెల 1-కి రూ. 100-కి రూ. 0-75 పైసలు ప్రకారం ఆయకానికి లోబడి యాలము చేయబడును.

—డి. పక్కీరరెడ్డి - వాది అడ్వకేటు.

In the Court of the District Munsiff of CHITTOOR.

E. P. No. 78 of 1964. O. S. No. 167 of 1962.

Nanga Muni Reddy Petitioner - D. H.

V. Sreenivasulu Naidu & others—Respondents.

NOTICE:- Take notice that the Schedule mentioned properties of the Judgment Debtors will be sold in public auction on 14—12—1964 at 11-00 A. M. in the above Court premises.

SCHEDULE:- Lands situated in Pakala Village in Chandragiri Taluk - Chittoor District

Sl. No.	Circar or Inam	Patta No	Wet or Dry	Survey No.	Extent A.	C.
(1)	Circar	73	Dry	1058/B5	2—04	0—12
(2)	,,	73	,,	1159	2—40	0—20
(3)	,,	73	,,	1160/4A	0—73	0—06
(4)	,,	73	,,	1160/4B	0—06	0—0½
(5)	,,	73	Wet	1160/3A	0—24	0—02
(6)	,,	73	,,	1160/3B	0—39	0—3¼
(7)	,,	308	Dry	1160/A1	0—25	0—4½
(8)	,,	308	,,	2	0—68	0—11½
(9)	,,	522	,,	1059/B2	2—80	0—17¾
(10)	,,	1302	,,	1057	1—50	0—50
(11)	,,	645	,,	848/1	0—44	0—22
(12)	,,	64	Wet	1449/2	2—14	0—53½
	కాపిగెడ్డ ఫలవృక్షములలో సమిష్టిన ¼ భాగం.					
(13)	,,	1809	Dry	856	2—55	0-10-0

—P. S. RAMACHANDRAN,
Advocate for Petitioner.

Edited. printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nelore. (A P)